అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 24-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 54 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

ఐదేండ్లు నిండితే ఒకటో తరగతిలో చేర్చుకోవాలి


- ఆరేండ్లు పూర్తి కావాలన్న నిబంధన అవసరం లేదు
- మంత్రి సబితకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐదేండ్లు నిండిన వారినే ఒకటో తరగతిలో చేర్చుకోవాలనే నిబంధనను కొనసాగించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి గురువారం ఆయన లేఖ రాశారు. ఒకటో తరగతిలో చేరేందుకు ఆరేండ్లు నిండాలంటూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు లేఖ రాసిందని తెలిపారు. రాష్ట్రంలో మాత్రం 50 ఏండ్లకుపైగా ఐదేండ్లు నిండిన విద్యార్థులను ఒకటో ...5లో

విదేశాల్లో డొల్ల కంపెనీలు



అదానీ గ్రూపుతో రహస్య లావాదేవీలు



- అదానీ సోదరుడు వినోద్ కీలక పాత్ర
- బ్రిటన్, మారిషస్, దుబాయ్‌ల్లో ఏడు సంస్థలు
- కంపెనీల ఫైలింగ్‌ల్లో వినోద్, అతని భార్యపేరు
- యూఏఈ, సింగపూర్, సైప్రస్, కరేబియన్ దీవుల్లోనూ పలు కంపెనీలు

న్యూఢిల్లీ : దేశంలోని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఇబ్బడిముబ్బడిగా రుణాలను తీసుకొని అప్పుల కుప్పపై విస్తరించిన అదానీ గ్రూపునకు సంబంధించి 'హిండెన్‌బర్గ్' నివేదికతో పలు విషయాలు బయటకు వస్తున్నాయి. అదానీ గ్రూపు వ్యాపార వ్యవహారంలో అతని సోదరుడు వినోద్ అదానీకి సంబంధించిన పాత్ర కీలకంగా మారింది. దీనిపై ఒక ప్రముఖ వార్త సంస్థ కథనాన్ని ...5లో

అంతర్గత సామర్థ్యం డొల్లే!

డిస్కంలకు ఏటా ఈఆర్సీ చెప్పేమాటే...ఆచరణే శూన్యం

- ఏదో ఒక పేరుతో వినియోగదారులపైనే ఆర్థికభారాలు
- 2023-24 ఏఆర్ఆర్‌లపై నేడు బహిరంగ విచారణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) అంతర్గత సామర్థ్యం పెంచుకోవాలి. విద్యుత్ వినియోగదారులపై ఆర్థిక భారాలు తగ్గించాలి" ఎప్పుడు బహిరంగ విచారణలు జరిగినా తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) డిస్కంలకు చెప్పేమాటే! దీనికి 'ఓకే..ఓకే' అంటూ సీఎమ్‌డీలు తల ఊపడం ప్రతి బహిరంగ విచారణలో షరామామూలుగా జరిగేదే! ప్రజలపైన భారం పడకుండా ఆ ఏడాదిలో అంతర్గత సామర్థ్యం పెంపు వల్ల డిస్కంలు చేకూర్చిన ఆర్థిక ప్రయోజనం ఎంత? అనే దానికి ఎలాంటి కొలమానం లేదు. దీనితో ప్రజలపై భారాలు వేసే ప్రతిసారీ...అంతర్గత సామర్థ్యం పెంచుకుంటాం అని డిస్కంలు చెప్పడం ఆనవాయితీగా మారింది. డిస్కంలు టీఎస్ఈఆర్సీకి సమర్పించిన 2023-24 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలపై (ఏఆర్ఆర్) శుక్రవారం హైదరాబాద్‌లో బహిరంగ విచారణ జరగనుంది. ఇప్పటికే సిరిసిల్ల (సెస్), హన్మకొండ ...3లో

అసమర్థ నిర్వహణ : సారంపల్లి



విద్యుత్ పంపిణీ సంస్థలు పూర్తిగా గాడి తప్పాయి. ఆర్థిక నిర్వహణ సరిగా లేదు. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలపై భారాలు మోపుతున్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్‌రంగం మొత్తానికి ఒకే సీఎమ్‌డీ ఉండేవారు. ఇప్పుడు 8 మంది ఉన్నారు. వాళ్లకు లక్షల్లో జీతాలు ఇస్తున్నారు. అంతర్గత సామర్థ్యం పెంపు పేరుతో క్షేత్రస్థాయిలో అనేక విభాగాల్లోని కార్మికులకు పీస్ రేటు, గంటల రేటు పేరుతో కేవలం రూ.4వేల నుంచి రూ.5వేల మధ్యే జీతాలు ఇస్తున్నారు. ఇదేనా అంతర్గత సామర్థ్యం పెంచుకోవడం అంటే? నిర్వహణ నష్టాలన్నింటినీ వ్యవసాయ ఉచిత విద్యుత్‌లో కలిపేసి అధికారులుచేతులు దులుపుకుంటున్నారు. ఈ విషయం చాలాసార్లు ...3లో

దేశంలో అసమర్థ పాలన

తెలంగాణపై బీజేపీ సర్కార్ పక్షపాత ధోరణి

- సింగరేణిని ప్రయివేటు పరం చేస్తే ఊరుకునేది లేదు
- 75 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేసింది?
- మూడోసారి అధికారం ఇవ్వండి.. 4 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం : మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నదని, కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, మళ్ళీ అధికారంలోకి రావడం జరగదని, కాబట్టి మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి అభివృద్ధిని మరింతగా చేపడతామని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో మంత్రులు జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ అధికారంలో ఉన్న పక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర ప్రజలు తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి తమను ...2లో

హైదరాబాద్ ఐటీకి...బయో టెక్నాలజీ గమ్యస్థానం

రాష్ట్ర ప్రభుత్వంతో బీఎంఎస్ అవగాహనా ఒప్పందం


- వంద మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్న కంపెనీ
- మూడేండ్లలో 1,500 మందికి ఉద్యోగాలు : మంత్రి కేటీఆర్

వివరాలు 2లో..

అడవుల్లో అగ్గి



అడవులు బాగుంటేనే పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ కార్పొరేట్లకు కావాల్సిన సంపద కోసం పచ్చటి అడవులు కాస్త కరిగిపోతున్నాయి. పాలకులు కార్పొరేట్లతో కుమ్మక్కవ్వటం వల్లే అటవీ సంపద బడా పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి వెళ్లి పోతోంది. అడవుల్లో ఉండాల్సిన ఆదివాసీలు, జంతువులేమో కాంక్రీట్ జంగిల్ వైపు చూస్తున్నాయి. ఇంతకీ నాసా రిపోర్టులో ఏమున్నది..?



ఉష్ణోగ్రతలా.. లేక కార్పొరేట్లే తగలబెడుతున్నారా..?

- వెయ్యి ప్రాంతాలకు పైగా మంటల్లో అడవులు
- నాసా తీసిన చిత్రాల ద్వారా వెల్లడి...



న్యూఢిల్లీ : ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగడంతో, భారతదేశంలోని 12 రాష్ట్రాల్లో.. కేవలం వారం రోజుల్లోనే 1,156 అడవి మంటలు సంభవించాయి,. అయితే గాలి నాణ్యత సూచిక గణనీయంగా తగ్గిందని చెబుతున్నా..దీనివెనుక గద్దల్లాంటి కార్పొరేట్లు ఉన్నారన్నది నిర్వివాదాంశం.

గుజరాత్,మహారాష్ట్ర, జార్ఖండ్,పశ్చిమ రాజస్థాన్, గోవా,కోస్తా కర్నాటకతో పాటు మరి కొన్ని రాష్ట్రాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి.అడవుల్లోకి వెళ్లాలంటే..కొన్ని మార్గదర్శకాలు,నిబంధనలు ఉన్నాయి. అయితే మోడీ ప్రభుత్వం వచ్చాక అడవులను విచ్చలవిడిగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోంది. అందుకు వీలుగా జీవోలను మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఉన్న మైనింగ్ సంపదను ఇష్టానుసా రంగా తవ్వుకోవటానికి అనుమతులివ్వటమే ఇప్పుడీ అడవుల దహనానికి కారణమన్న చర్చ నడుస్తోంది.

అడవుల్లో ఉండాల్సిన జంతువులు జనవాసాల్లోకి...

అడవుల్లో ఉండాల్సిన ఏనుగులు,పులులు, సింహాలు మైనింగ్ మాఫియా దెబ్బకు జనవాసాల్లోకి వచ్చేస్తున్నాయి. జార్ఖండ్ లో 12 ఏండ్లలో సుమారు 900 మంది ఏనుగుల దాడిలో చనిపోయారంటే నమ్ముతారా..కానీ ఇది నిజం.ఏనుగు కారిడార్‌ల భాగాలు మూడు పొరుగు రాష్ట్రాలైన జార్ఖండ్, ఒడిషా , ఛత్తీస్‌గఢ్ గుండా వెళుతున్నాయి. వైల్డ్‌లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యొక్క 2017 నివేదిక 'రైట్ టు పాసేజ్' ఏనుగు కారిడార్ల చుట్టూ పెరుగుతున్న సంఘర్షణ సమస్యను హైలైట్ చేస్తోంది.నివేదిక ప్రకారం, దక్షిణ పశ్చిమ బెంగాల్‌తో పాటు ప్రక్కనే ఉన్న ఈ మూడు రాష్ట్రాలను కవర్ చేసే మొత్తం 21,000 చదరపు కిలోమీటర్ల భూభాగంలో ఏనుగులు ప్రధానంగా తిరుగుతాయి. 2017 ఏనుగుల గణన ప్రకారం ఈ ప్రాంతంలో 3,128 ఏనుగులు నమోదయ్యాయి. ఇది దేశంలోని ఏనుగుల జనాభాలో కేవలం 10% మాత్రమే. అయినా ఏనుగులతో జరిగిన ఘర్షణలో 45% మానవ మరణాలు ఈ ప్రాంతం నుంచే నమోదు కావటం విశేషం.

ఉత్తర భారతదేశంలో ఏనుగులకు జార్ఖండ్ హాట్‌స్పాట్. కానీ, గత దశాబ్దంలో, క్రమబద్ధీకరించని బొగ్గు అక్రమ మైనింగ్ , మౌలిక సదుపాయాల అభివద్ధి ఏనుగుల స్వేచ్ఛా సంచారానికి కొత్త సవాళ్లను విసురుతోంది.

రాంచీ యూనివర్సిటీలో పర్యావరణవేత్త , జియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ నితీశ్ ప్రియదర్శి మాట్లాడుతూ... "హజారీబాగ్, ధన్‌బాద్ , ...5లో

ఎన్‌ఈపీ పై ప్రజాభిప్రాయ సేకరణ

జాతీయ ప్రత్యామ్నాయ విద్యావిధానం ముసాయిదా విడుదల

- మార్చి 31 వరకు ఎవరైనా సవరణను సూచించవచ్చు : ఎస్ఎఫ్ఐ



వివరాలు 5లో..



విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

డాక్టర్ ప్రీతిని పరామర్శించిన గవర్నర్ తమిళిసై

- పూర్తి స్థాయిలో విచారణ :మంత్రి హరీశ్ రావు
- దోషులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

వివరాలు 3లో..

దేశానికి వామపక్షాల ఐక్యత అవసరం


సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించాలి



- ఫాసిస్టు బీజేపీని నిలువరించడమే లక్ష్యం : ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ మహాసభలో వామపక్ష పార్టీల నేతల పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో దేశం క్లిష్ట పరిస్థితుల్లో కూరుకుపోయిందనీ, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వామపక్ష పార్టీల జాతీయ నేతలు విమర్శించారు. ధరలు, అసమానతలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికం పెరగడంతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో రాజ్యాంగంపై దాడి జరుగుతున్నదనీ, ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు వామపక్షాల ఐక్యత ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. దేశంలో ...2లో



కదిలిస్తే కన్నీళ్లే...

దుర్భరంగా పంచాయతీ కార్మికుల జీవితాలు



- 40 ఏండ్ల నుంచి పని చేసినా పర్మినెంట్ కాలేదు
- ఒక్కో గ్రామంలో మూడు నుంచి నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లోనే
- ప్రశ్నించినా..వినకున్నా కొలువు పోయినట్టే
- మల్టీపర్పస్ పనితో కార్మికులు చనిపోతున్నారు:గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర బృంద సభ్యుల ఆవేదన

పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ అనేవారు. కానీ ఇపుడు ఆ పల్లెల్లో దయనీయ పరిస్థితులే కనిపిస్తున్నాయి. పంచాయతీల్లో పనిచేసే కార్మికుల గోస ఎవరికీ పట్టడంలేదు. నాలుగు దశాబ్దాలనుంచి పనిచేస్తున్నా సర్కారుకు కనిపించటంలేదు. వినిపించటంలేదు. నెలల తరబడి జీతాల్లేకపోయినా బాధ్యతగా పనిచేస్తున్నారు. పాదయాత్ర తలపెట్టిన పంచాయతీ కార్మికులను నవతెలంగాణ ప్రతినిధి పలకరిస్తే... వారి కండ్ల నిండా కన్నీళ్లు ఉబికివచ్చాయి.

అచ్చిన ప్రశాంత్

'పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి నుంచి పాదయాత్ర మొదలుపెట్టాం. ఇప్పటిదాకా నాలుగు జిల్లాలు తిరిగాం. వేలాది మంది పంచాయతీ కార్మికులను కలిశాం. ఎవర్ని కదిలించినా కన్నీటి గాథలే వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడలో 60 ఏండ్లకు పైబడిన ఓ పారిశుధ్య కార్మికురాలు బాధతో 'అయ్యా 40 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ కాలేదయ్యా. బతికుండంగ అయితదో లేదో బిడ్డా' అంటుంటే కండ్లు చెమర్చాయి. రాష్ట్ర సర్కారేమో ...2లో

పంచాయతీ కార్మికుల్లో 80 శాతం దళితులే..

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

వివరాలు 5లో..

- గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) పాదయాత్రలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు

కదిలిస్తే కన్నీళ్లే...

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి పంచాయతీ కార్మికునికీ రూ.8,500 ఇస్తున్నామని గొప్పలు చెబుతుంటే..భువనగిరి మండలంలో ఓ కార్మికు రాలు "జీతం రూ.2,500 వస్తుందయ్యా జర పెంచేలా చూడండయ్యా.." అంటూ వేడుకున్నది. ఏ ఊరుకెళ్లినా మూడు నెలలు, నాలుగు నెలలు....ఏడు నెలల నుంచి జీతాలొస్తలేవు బిడ్డా అంటున్న పరిస్థితి. అన్ని నెలల నుంచి జీతాల్లేకుండా ఎలా బతకాలో రాష్ట్ర సర్కారే చెప్పాలి. జీతాల గురించి కార్మికులు ప్రశ్నించినా..చెప్పిన పని చేయకున్నా ఉన్న ఆసరాను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తేయాలి. అందర్నీ పర్మినెంట్ చేయాలి. క్యాడర్‌వారీగా వేతనాలు చెల్లించాలి. కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అని గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర బృంద సభ్యులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ గౌరవా ధ్యక్షులు పాలడుగు భాస్కర్ నేతృత్వంలో కొనసాగుతున్న పాదయాత్రలోని బృంద సభ్యులు తమ అనుభవాలను నవతెలంగాణతో పంచుకున్నారు. ఆ విశేషాలివి.



పెన్నుపట్టి రాసిన కారోబార్లతో మోరీలు తీయిస్తున్నారు..

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు పి.గణపతిరెడ్డి

కారోబార్లలో నూటికి 90 శాతం వరకు డిగ్రీ, ఆపై చదివినవారే. పెన్నుబట్టి రాశారే తప్ప ఏనాడూ పారబట్టి మోరీల్లో మన్ను తీయలేదు. కరెంటు పనిచేయలేదు. ట్రాక్టర్ నడపలేదు. ఇప్పుడంతా తలకిందలైంది. మల్టీపర్పస్ విధానంతో అన్నీ చేయాల్సి వస్తున్నది. కారోబార్లకు పంచాయతీ నిధులపై అవగాహన ఉంటుంది. వాటి నుంచి వేతనాలు ఇవ్వొచ్చుగా అని అడిగితే సర్పంచ్‌లు, ఉప సర్పంచులకు టార్గెట్ అవుతున్నారు. పల్లెప్రగతి పనులు, ఉపాధి హామీ పనుల(ఫీల్డు అసిస్టెంట్లను తీసేసిన నుంచి) నిర్వహణ బాధ్యతనూ కారోబార్లకే అప్పగించారు. చెట్లు పెట్టించడం, వాటికి నీళ్ల పోయించడం, ఎన్నిబతుకు తున్నయి? ఎన్ని చనిపోయాయి? అనేది కారోబార్లే చూసుకోవాలి. ఏక్కడైనా పైపులైన్లు పగిలిపోతే సర్పంచ్, కార్యదర్శిలకు చెప్పరు. అంతా కారోబార్‌పైనే వచ్చి పడుతున్నారు. కార్యదర్శుల కంటే ఎక్కువ పనిని భుజాన వేసుకుని చేసేది కారోబార్లే. ఎప్పుడైనా పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి రాకపోతుందా? అనే ఒకే కారణంతో ఎవరెన్ని మాటలన్నా, వేధింపులకు గురిచేస్తున్నా కారో బార్లంతా మనస్సును చంపుకుని పనిచేస్తున్నారు.



మోరీలు తీసేటోళ్ల మీద రాజకీయ కక్షలేంటి?

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మహేశ్

ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలో డంపింగ్‌యార్డు, ప్రకృతి వనాలకు భూములు ఇచ్చిన వారిని పంచాయతీ కార్మికులుగా తీసుకుని పాతోళ్ల ను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. ఇది చాలా అన్యా యం. 20, 30 ఏండ్ల నుంచి ఊరు కోసం గొడ్డు చాకిరీ చేసినోళ్లను ఎట్టా తీసేస్తారు? బాధిత కుటుంబాలకు న్యాయం దక్కేదాకా పోరాడుతాం. పాలకుర్తి నియోజకవర్గంలోని కొన్ని పంచాయతీల్లో సర్పంచ్‌లు కొందరిని పనిలో పెట్టుకుని వారి నుంచి ప్రతినెలా రూ.1,500 నుంచి 2 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది.ఆ శాఖ మంత్రి నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలా ఉం దంటే రాష్ట్రంలో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేవరుప్పల మండలంలోని ఓ పంచాయతీకి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలు మొదటి నుంచి కాంగ్రె స్‌కు ఓటేస్తూ వస్తున్నాయి. తనకు ఓటేయలేదనే కక్షతో అధికార పార్టీ సర్పంచ్ వారిద్దరినీ పంచాయతీ లో పనిచేయాల్సిన అవసరం లేదని తీసేశాడు. ఊర్ల మోరీలు తీసేటోళ్ల మీద కూడా రాజకీయ కక్షలేంటి? ఇలాంటి పరిస్థితిని ఖండిస్తూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు లేఖ కూడా రాశాం.



కుక్క చస్తే కాలనీవాళ్లకే ఇబ్బందా? పంచాయతీ కార్మికులకు రోగాలు రావా?

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.పాండు

మా పాదయాత్ర ఇప్పటిదాకా నాలుగు జిల్లాల్లో కొనసాగింది. పంచాయతీ కార్మికుల్లో ఎక్కువగా దళితులు గిరిజనులే కనిపిస్తున్నారు. మోరీలు తీసే పారిశుధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలేదు. వారితో వెట్టిచాకిరీ చేయించుకుం టున్నారు. బంధువులు చనిపోయినా, ఇంట్లో పని ఉన్నా..అన్నీ పక్కనపడేసి ఉరకాల్సిందే. మేం పాదయాత్ర చేస్తున్న సమయంలో ఓ కార్మికురాలికి ఫోన్‌చేసి "కాలనీలో కుక్కచనిపోయింది తీసేద్దువు గానిరా" అంటూ హుకుం జారీచేశాడు. "సార్ నేను బయట ఉన్నా" అని కార్మికురాలు చెప్పినా "అదంతా నడ వదు ఫస్టు ఆ కుక్కను తీసేయిపో. కాలనీవాళ్లకు వాసన కొడుతుందంట" అంటూ బెదిరింపులకు దిగాడు. ఇదీ క్షేత్రస్థాయిలోని పరిస్థితి. కంపుకొట్టే మోరీల నుంచి మట్టిని, రోతను తీసే క్రమంలో వారు తరుచూ రోగాలపాల వుతున్నారు. ఈ పనిచేసేటం దుకు ఎవ్వరూ ముందుకు రారు. ముందుకొచ్చినోళ్లకు కనీస సౌకర్యాలు, వైద్య సేవలు అందించా లనే సోయి రాష్ట్ర సర్కారుకు ఉండాలి కదా!. కొందరు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు తమ సొంత పనులకు కూడా వాడుకుంటున్నట్టు మా దృష్టి కి వచ్చింది. వాటన్నింటినీ నోట్ చేసుకుంటున్నాం.



చస్తే ఐదు, పదివేల రూపాయలిచ్చి ముఖం చాటేస్తున్నరు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వినోద్

పంచాయతీ కార్మికులు పనిచేసే క్రమంలో గాయాల పాలైనా, మరణించినా అందుతున్న సాయం అంతంతే. భువనగిరి జిల్లా వీరవెల్లి పంచాయతీ పరిధిలో భిక్షపతి అనే కార్మికుడు చనిపోతే గవర్నమెంట్ నుంచి అందిన సహాయం ఐదు వేల రూపాయలు మాత్రమే. గతంలో ఉన్న పాత జీవో ఆధారంగా అంత్యక్రియల కోసం ఇచ్చా రంట. ఎంత ఘోరం.. ఆ కుటుంబం పరిస్థితేంటి? ఊరి కోసం గొడ్డుచాకిరీ చేస్తున్న కార్మికులకు సర్కారు చేసే మేలు ఇదేనా? ఇదే కాదు ట్రాక్టర్ ప్రమాదాలు, స్తంభాల మీద బుగ్గలు వేసే క్రమంలో కార్మికులు చనిపోతున్నా సర్కారు పట్టించుకోకపోవడం దారుణం. వారికి బీమా సౌకర్యం కూడా లేదు. వారికి ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వంటి సౌకర్యాలను అందించాలనే డిమాండ్‌తో రానున్న రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తాం.



ఏడెనిమిది నెలలు జీతాలివ్వకుంటే ఎట్ల బతుకుతరు?

: చాగంటి వెంకటయ్య

తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పాదయాత్రలో ఏ ఊరికెళ్లినా మూడు నుంచి ఏడు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయంటూ పంచాయతీ కార్మికులు మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్ర సర్కారేమో రూ.8,500 ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న పుటికీ మెజార్టీ గ్రామాల్లో వచ్చిన జీతాన్నే కార్మికులు పంచుకుంటున్నారని మా దృష్టికి వచ్చింది. అదీ ఇష్టానుసారంగా ఉంది. భువనగిరి జిల్లా కేసారం గ్రామంలో పంచాయతీ కార్మికులకు రూ.2,500 వేతనమే దక్కుతున్నది. ఇల్లు ఎట్టా గడుస్తున్నదని మేం ప్రశ్నిస్తే...సర్పంచులు దయతలచి ఎంతో కొంత ఇస్తే తీసుకుంటున్నామంటున్నారు. కొందరేమో అప్పులు చేసి బతుకుతున్నరంట. మూడు నాలుగు నెలలకోసారి జీతం పడగానే సర్పంచులు, ఊరోళ్లదగ్గర చేసిన అప్పులు తీరుస్తున్నరంట. వాళ్ల జీవితమంతా జీతాల కోసం ఆశగా ఎదురు చూడటం.. రాగానే అప్పులు కట్టడం, మళ్లీ ఒకటో తేదీ రాగానే అప్పులు చేయడం ఒక చక్రంలా తిరుగుతున్నది.

ఎందుకింత కష్టపడుతున్నరు? కూలి పనికిపోయినా రూ.500-600 పడుతయి కదా? అని అడిగితే..30,40 ఏండ్ల నుంచి, పది, ఇరవై రూపాయల జీతం కాడి నుంచి చేస్తున్నం బిడ్డా.. పర్మినెంట్ కాకపోతదా? అనే చిన్న ఆశతోనే చేస్తున్న మంటున్నారు.

హైదరాబాద్ ఐటీకి... బయోటెక్నాలజీ గమ్యస్థానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బయోటెక్నాలజీ, ఐటీకి గమ్యస్థానంగా హైదరాబాద్ మారిందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. రాష్ట్రం లో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చి నందుకు బీఎంఎస్ కంపెనీని ఆయన అభినందించారు. ప్రపంచంలోనే అగ్రగామి 10 ఫార్మాస్యూటికల్ కంపెనీల్లో ఒకటైన బ్రిస్టల్ మైర్స్ స్క్విబ్ రాష్ట్రంలో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు గురువారం హైదరా బాద్‌లో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కె.తారకరామా రావు సమక్షంలో ఆ సంస్థ ప్రతినిధులు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఆ సంస్థ నగరంలో నెలకొల్ప నున్న కేంద్రం ఔషధాల అభివృద్ధి, ఐటీ, ఇన్నోవేషన్ రంగాల్లో కార్యకలాపాల ను నిర్వహించనున్నది. ఈ కేంద్రం రాకతో రాబోయే మూడేండ్ల కాలంలో 1,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఒప్పం దం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు బీఎంఎస్ ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బయో టెక్నాలజీ, ఐటీకి గొప్ప ఆకర్షనీయ గమ్య స్థానంగా ఉన్నదని తెలిపారు. బీఎంఎస్ కూడా ఈ రెండు రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని వెల్ల డించారు. నగరంలో ఉన్న మానవ వనరుల నైపుణ్యం ఆ సంస్థ కార్యకలాపాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని యువత ఐటీ, టెక్నాలజీలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తోందని తెలిపారు. తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ఈ సందర్భంగా బీఎంఎస్ సంస్థ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగంలో శరవేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా 2028 నాటికి లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం విలువను రెట్టింపు చేసే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఆయన వివరించారు. బీఎంఎస్ త్వరలోనే 1,500 మంది ఉద్యోగవకాశాలిచ్చే లక్ష్యాన్ని చేరుకుని మరింత మందికి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఫార్మాసిటీకి పర్యావరణ, ఇతర అనుమతులు ఉన్న నేపథ్యంలో అక్కడ తయారీ ప్లాంటును ఏర్పాటు చేయొచ్చనీ బీఎంఎస్ ప్రతి నిధులకు వివరించారు. బీఎంఎస్ కంపెనీ గ్లోబల్ డ్రగ్ డెవలప్‌మెంట్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ సమ్మిత్ హిరావత్ మాట్లాడుతూ తమ కంపెనీ ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ, వైద్య రంగంలో అనేక సేవలనంది స్తున్నదని తెలిపారు. హైదరాబాద్ గత ఐదు సంవత్సరాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని కొనియాడారు. మౌలిక వసతుల విషయంలో నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందని వివరించారు.

దేశానికి వామపక్షాల ఐక్యత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ఫాసిస్టు, మతోన్మాద బీజేపీని నిలువరించడమే లక్ష్యంగా ముందుకు సాగాల ని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై పోరాటాలతోపాటు ఎన్నికల్లోనూ కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. వామపక్షాలు ఐక్యంగా ఉంటే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందనీ, అప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రజలు పూనుకుంటారని అన్నారు. ఫార్వర్డ్‌బ్లాక్ మహాసభలు అందుకు దోహదపడాలని ఆకాంక్షించారు. ఈనెల 26 వరకు జరిగే అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) 19వ జాతీయ మహాసభలు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు సౌహార్ద సందేశమిచ్చారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లో స్వాతంత్ర్య సమరయోధుల్లేరు : సుభాషిణీఅలీ

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లో స్వాతంత్ర్య సమరయోధుల్లేరని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ విమర్శించారు. అందుకే నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను సొంతం చేసుకునేందుకు ఆయా శక్తులు ప్రయతి స్తున్నాయని చెప్పారు. ఆయన లాల్‌సలాం, జైహింద్ నినాదమిచ్చారని అన్నారు. భారతీయు లంతా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. జైలు నుంచి విడిచి పెట్టాలంటూ సావర్కర్ లేఖ రాయడమే అందుకు నిదర్శనమని అన్నారు. హిందూరాజ్య స్థాపన కోసం ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఫాసిస్టు శక్తులు హిందూత్వ ఎజెండాను వేగంగా అమలుచేసేందుకు కుట్రలు పన్నుతు న్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, సామాన్యులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుం టున్నారని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని, ప్రజాపంపిణీ వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం నిరీర్వం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. రైతుల భూములను స్వాధీనం చేసుకునేందుకే వ్యవసాయ చట్టాలను తెచ్చిందని విమర్శించారు. అన్నదాతలు వీరోచితంగా ఏడాదిపాటు పోరాడి ఆ నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాలు ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఒకే కమ్యూనిస్టు పార్టీ ఉండాలి : నారాయణ

వివిధ పార్టీల కలయికతో పాక్షికంగానే విజయం సాధిస్తామనీ, అదే 'ఒకే కమ్యూనిస్టు పార్టీ, ఒకే డోర్, ఒకే ఫోర్స్' తోముందుకొస్తే ఏదైనా సాధించొచ్చనీ సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ చెప్పారు. ఫాసిజం, సామ్రాజ్యవాదం మళ్లీ పుంజుకున్నాయని విమర్శించారు. లౌకిక, ప్రజాస్వామిక ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులతో కూడిన విస్తృత కూటమిని నిర్మించడం తక్షణావసరమంటూ విజయవాడలో నిర్వహించిన తమ పార్టీ జాతీయ మహాసభలో నిర్ణయించామని గుర్తు చేశారు. ఆరెస్పీ నేత, ఎంపీ ప్రేమచంద్రన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలన్నారు. ప్రతిపక్షాలు చీలిపోతే 2024లో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందనీ, అప్పుడు ప్రజాస్వామ్యం మరింత ప్రమాదంలో పడుతుందనీ హెచ్చరించారు. సీపీఐ(ఎంఎల్) నేత ఎస్ మూర్తి మట్లాడుతూ ప్రజా స్వామ్య హక్కులకు భంగం కలిగిస్తున్న బీజేపీని అడ్డుకునేందుకు వామపక్ష పార్టీలన్నీ ఏకమై పోరాటం సాగించాలన్నారు. ఏఐఎఫ్‌బీ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్షాల ఐక్యత ఎంతో అవసరమన్నారు. మహాసభల ప్రారంభ సూచకంగా బాగ్‌లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సుందరయ్య పార్క్ చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐఎఫ్‌బీ పతాకాన్ని దేబబ్రత బిశ్వాస్ ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నాయకులు, ప్రతినిధులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ డిప్యూటీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పివి కతిరావన్, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు జి దేవరాజన్, జీఆర్ శివశంకర్, నరేన్ ఛటర్జీ, గోబింద రాయ్, జ్యోతి రాజన్, అమరేష్ కుమార్‌తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌వి ప్రసాద్, ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, కార్యదర్శి కె తేజదీప్ రెడ్డి, నాయకులు బి రాములు యాదవ్, జి వంశీధర్ రెడ్డి, కొమ్మూరి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అసమర్థ పాలన

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో కలపండని డిమాండ్ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల, ఐఐఎం, ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా ఇక్కడి ప్రజలను ఎలా ఓట్లడుగుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆస్తి ఐన ప్రగతిభవన్, సెక్రటేరియట్ కూల్చాలని రేవంత్ రెడ్డి, బండి సంజయ్ అనడం అవివేకం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పదిసార్లు అధికారం అప్పగిస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రైతుల ను, ప్రజలను, యువతను మరిచిపోయి దిక్కు మాలిన పాలన కొనసాగించారని విమర్శించారు. తెలంగాణలో బరాబర్ కుటుంబ పాలనే సాగుతుందని, రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజలు కేసీఆర్ కుటుంబమేనని, అందుకే తమది కుటుంబ పాలనని తేల్చి చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుకు ఉచిత కరెంటు రైతు బంధు, రైతు బీమా ఇచ్చి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. ప్రపంచంలో అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంను నిర్మించి దేశంలో ఏ ప్రధాని, ముఖ్యమంత్రి చేయని పని చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాలకు సమాన ప్రాధాన్యతనిస్తున్నాడని ఆసరా, గీత, నేత కార్మికుల కొందరికి పింఛన్లు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. భూపాలపల్లికి బైపాస్ రోడ్డు, ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరిక మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి వెంటనే రూ.50 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అలాగే రూ.25 కోట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు కేటాయిస్తున్నామన్నారు. చలివాగు ప్రాజెక్టు కోసం రూ.10 కోట్లు, భీం గణపురం ప్రాజెక్టు కోసం రూ.30 కోట్లు మంజూరు కోసం సీఎంతో చర్చించి ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు రూ.261 కోట్ల చెక్కును మంత్రి అందించారు. ముదిరాజ్‌లు.. చేపల వల, బుట్టను కేటీఆర్‌కు బహూకరించారు. సభలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, బసవరాజు సారయ్య, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు జ్యోతి, జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లపు శోభరఘుపతిరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కో పోస్టుకు 390 మంది పోటీ

- గ్రూప్-3కి 5.36 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -3 పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ గురువారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. 1,375 గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గతనెల 24 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-3 పోస్టులకు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. రాతపరీక్షల తేదీలను త్వరలో ఖరారు చేసి ప్రకటిస్తామని తెలిపారు.

Piramal Capital & Housing Finance

రిజిష్టర్డు ఆఫీసు: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్కు, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్ల (వెస్ట్) ముంబయి - 400070
CIN:L65910MH1984PLC032639, Web Side:- www.piramalfinance.com
బ్రాంచి చిరునామా: థీంక్ జాగ్, బిల్డింగ్ "ఎ" గ్రౌండ్ & 1వ అంతస్తు, యూనివర్స్‌బ్యాంక్ ప్రక్కన, మొనారిస బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరి నివాస్ సర్కిల్, నౌపాడ, థాణె (వెస్టు)-400 602.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షను 13(2) క్రింద. దిగువ సంతకందారు పిరమల్ క్యాపిటల్& హౌసింగు ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ఎల్) (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడు (డిహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ రుణగ్రహీతలు (సదరు "రుణగ్రహీతలు")ను సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. పై దానితో అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు దిగువ పేర్కొన్న మొత్తాలను, సదరు రుణగ్రహీతులచే నిర్వహించిన ఏవేని, ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొన్న తేదీ నుండి చెల్లించు/ రియలైజేషన్ తేదీ వరకు వర్తించు తదుపరి వడ్డీతోపాటు, తిరిగి చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మరోసారి సదరు రుణగ్రహీతలను కోరబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటలో హామీగా, దిగువ ఆస్తులు వరుసగా సదరు రుణగ్రహీతలచేత పిసిహెచ్ఎఫ్ఎల్‌కు తాకట్టుపెట్టబడినవి.

రుణగ్రహీతల/ హామీదారుల పేరు	ఎన్‌పిఏ తేదీతో డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)
ఎల్‌సి నం.13700006390 ఆఫ్ యుబిఐ కోల్‌కత సింద్ (బ్రాంచి) బాపట్ చటర్జీ (రుణగ్రహీత) సోమ చటర్జీ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.10,67,140/- (పది లక్షల అరవై ఏడు వేల నూటా నలభై మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.జి-2, గ్రౌండ్ ఫ్లోర్, నార్త్ సైడ్, హెచ్ఎల్‌డి 612/299/261+300/262+301/263+303/265+600/402, జగన్నాథ్ ఘాట్ రోడ్డు, చింసుర్హా ప్రతాపూర్ హుగ్లీ, వెస్ట్ బెంగాల్: 712103.
(ఎల్‌సి నం.08500000066 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) తిమ్మాపురం శ్రీనివాసులు రెడ్డి (రుణగ్రహీత)	30.01.2023/ రూ.16,58,017/- (పదహారు లక్షల యాభై ఎనిమిది వేల పదిహేడు మాత్రమే) ఎన్‌పిఏ (30.10.2022)	102, 1వ అంతస్తు, "లారెల్ వన్", ఫ్లాట్ నం.ఇ18, ఇ19, ఇ25& ఇ26 సర్వే నం.57/ఎ, 102/ఎఎ, 103/ఎఎ, మణికొండ జాగీర్, హైదరాబాద్, తెలంగాణ-500032.
(ఎల్‌సి నం.00700006408 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) సంజయ్ నింబాల్కర్ (రుణగ్రహీత) శిల్ప నింబాల్కర్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.3,69,901/- (మూడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	నం.202, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.11, భాగ్యలక్ష్మి నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ కాలనీ, మణికొండ, రాజేంద్రనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501523.
(ఎల్‌సి నం.08500000442 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) సంపూర్ణ వాణి రావూరి (రుణగ్రహీత) వినయ్ కుమార్ రావూరి (సహ-రుణగ్రహీత-1) శ్రీనివాస రావు చిడిపోతు (సహ-రుణగ్రహీత-2)	30.01.2023/ రూ.20,84,943/- (ఇరువై లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల నలభై మూడు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	డూప్లెక్స్ ఫ్లాట్ నం.బి4& బి5, 3వ& 4వ అంతస్తు, బ్లాక్ నం.11, రోస్‌వుడ్ విల్లా, ఫ్లాట్ నం.బి44 నుండి 47, రామరాజు లేఔట్, బాచుపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501401.
(ఎల్‌సి నం.00700008267 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) వరలక్ష్మి దుర్గం (రుణగ్రహీత) సురేష్ కుమార్ దుర్గం (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.18,34,200/- (పద్దెనిమిది లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందలు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఇ.నం.10-6-41, సర్వే నం.28, ఐండస్ ప్రైవేట్ స్ట్రీట్, ఫతేనగర్ మెయిన్ రోడ్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018.
(ఎల్‌సి నం.00700008427 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) శారద బాయి (రుణగ్రహీత) శివరాజ్ పృధ్విరాజ్ ఎం. (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.2,63,498/- (రెండు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల తొంభై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.33(ఎస్‌పి), సర్వే నం.1,2, పర్వతాపూర్ గ్రామం గ్రా.పం. ఘట్‌కేసర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్.
(ఎల్‌సి నం.08500003024 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) యాదయ్య చాకలి (రుణగ్రహీత) అనురాధ చాకలి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.4,88,572/- (నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై రెండు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఇ.నం.2-74, శంకర్‌పల్లి గ్రామం, మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501203.
(ఎల్‌సి నం.00700009057 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) మహ్మద్ అబ్రార్ అహ్మద్ ఖురేషి (రుణగ్రహీత) ఖమర్ సుల్తాన (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.33,21,382/- (ముప్పై మూడు లక్షల ఇరువై ఒక వేల మూడు వందల ఎనభై రెండు మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.301, బ్లాక్-బి, మూడవ అంతస్తు, ఎండెకో అల్లాదిన్ కంట్, ఫతేనగర్ వి సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500018.
(ఎల్‌సి నం.12600002825 ఆఫ్ హైదరాబాద్ సేల్స్ వెర్టికల్ (బ్రాంచి) సరిత పలకుల (రుణగ్రహీత) శివశంకర్ పలకుల (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.17,40,886/- (పదిహేడు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఎనభై ఆరు మాత్రమే) ఎన్‌పిఏ (08.11.2022)	ఫ్లాట్ నం.22, (దక్షిణ& పడమర కార్నర్), సర్వే నం.424& 427, సినెర్జి-9, రాగన్నగూడెం గ్రామం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501510.
(ఎల్‌సి నం.08500004006 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) రోహిణి హ్యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) విద్యాసాగర్ రెడ్డి ముద్దసాని (సహ-రుణగ్రహీత-1) రమాదేవి ముద్దసాని (సహ-రుణగ్రహీత-2) అపూర్వ రెడ్డి అనంతుల (హామీదారు-1) మకరంద్ ముద్దసాని (హామీదారు-2)	30.01.2023/ రూ.1,41,58,995/- (ఒక కోటి నలభై ఒక లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఇ.నం.11-13-184/9/1, ఫ్లాట్ నం.42/ఎ, సర్వే నం.07/డి, గ్రీన్ హిల్స్ కాలనీ, అల్కాపూర్ దగ్గర, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035.
(ఎల్‌సి నం.08500004342 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) సోను సామ్యూల్ (రుణగ్రహీత) లీలమ్మ సామ్యూల్ (హామీదారు-2)	30.01.2023/ రూ.17,54,445/- (పదిహేడు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల నలభై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఇ.నం.5-172/2ఎ, ఫ్లాట్ నం.78, సర్వే నం.168, ఖుత్బుల్లాపూర్ గ్రామం, మున్సిపాలిటీ& మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500055.
(ఎల్‌సి నం.12600003222 ఆఫ్ హైదరాబాద్ సేల్స్ వెర్టికల్ (బ్రాంచి) మనోహర్ రావు సెవ్వన (రుణగ్రహీత) వందన కెతవపట్నం (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.22,51,417/- (ఇరువై రెండు లక్షల యాభై ఒక వేల నాలుగు వందల పదిహేడు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	302, 3వ అంతస్తు, బాలాజీస్ శ్రీ కృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నం.45, రమాదేవి కాలనీ, బండ్లగూడ జాగీర్ గ్రా& గ్రా.పం. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500030.
(ఎల్‌సి నం.08500004939 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) వెంకట రమణ దుత్త (రుణగ్రహీత) సోమ రాజు దుత్త (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.23,09,447/- (ఇరువై మూడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల నలభై ఏడు మాత్రమే) ఎన్‌పిఏ (08.11.2022)	నం.202, 2వ అంతస్తు, బ్లాక్-సి, సర్వే నం.151, వసంత సవ్య, మారుతి నగర్, ఖుత్బుల్లాపూర్ గ్రా& మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500055.
(ఎల్‌సి నం.16800000580 ఆఫ్ వరంగల్ (బ్రాంచి) అనుషా ఇంటీరియర్ & ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) అమిత్ బజాజ్ (సహ-రుణగ్రహీత-1) సునీతా బజాజ్ (సహ-రుణగ్రహీత-2)	30.01.2023/ రూ.1,49,34,987/- (ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై ఏడు మాత్రమే) ఎన్‌పిఏ (08.11.2022)	విల్లా నం.72&87, ఇంద్రప్రస్థ ఇండో ఖతార్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైరా రోడ్డు, లింగగూడెం (గ్రా), కొనిజెర్ల (మం), ఖమ్మం, కరీంనగర్, తెలంగాణ-505001.
(ఎల్‌సి నం.17500000718 ఆఫ్ హైదరాబాద్ నాగోల్ (బ్రాంచి) సాయికుమార్ బోనగిరి (రుణగ్రహీత) జయమ్మ భోనగిరి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.21,19,030/- (ఇరువై ఒక లక్షల పంతొమ్మిది వేల ముప్పై మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.52 ఎస్/ఇ పార్ట్, సర్వే నం.90/ఎఎ పార్ట్, తుర్కయంజాల్ గ్రామం గ్రా.పం. అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501510.
(ఎల్‌సి నం.08500005971 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) సునీల్ డేవిడ్ రాజ్ కె. (రుణగ్రహీత) మేరి రోజ్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.27,76,611/- (ఇరువై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల పదకొండు మాత్రమే) ఎన్‌పిఏ (30.10.2022)	నం.301, 3వ అంతస్తు, "గాయత్రి నివాస్" సర్వే నం.105/ఎ, శర్మ స్ట్రీట్, కొంపల్లి (గ్రా)& గ్రా.పం. ఖుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501401.
(ఎల్‌సి నం.17500001167 ఆఫ్ హైదరాబాద్ నాగోల్ (బ్రాంచి) గిరిధర్ వర్మ సంగు (రుణగ్రహీత) శిరీష సంగు (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.27,47,028/- (ఇరువై ఏడు లక్షల నలభై ఏడు వేల ఇరువై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.31, సర్వే నం.127, 128, 149&150, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, ఎం.ఎం.జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500039.
(ఎల్‌సి నం.10600001310 ఆఫ్ గుంటూరు (బ్రాంచి) రఘు అతుకూరి (రుణగ్రహీత) రేణుశ్రీ అతుకూరి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.30,26,607/- (ముప్పై లక్షల ఇరువై ఆరు వేల ఆరు వందల ఏడు మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	కొత్త ఇల్లు, డోర్ నం.501, పోస్టల్ కాలనీ, సాయి తిరుమల అపార్టుమెంట్ దగ్గర, రావిపాడు గ్రామం, నర్సారావుపేట్ దగ్గర, నర్సారావుపేట్ మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522603.
(ఎల్‌సి నం.08500003024 ఆఫ్ వరంగల్ (బ్రాంచి) రాజమహేంద్ర భూమ (రుణగ్రహీత) స్వాతి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.17,40,383/- (పదిహేడు లక్షల నలభై వేల మూడు వందల ఎనభై మూడు మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఇ.నం.13-5-61, మట్వాడ, గోపాల్‌స్వామి టెంపుల్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506002.
(ఎల్‌సి నం.18600001419 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) శ్రీనివాస మాసనం (రుణగ్రహీత) రజిత మాసనం (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.16,35,331/- (పదహారు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల ముప్పై ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.202, 2వ అంతస్తు, వి.ఆర్.లక్ష్మి పారడైజ్, బాలాజీ హిల్స్ కాలనీ కమాన్ దగ్గర, సర్వే నం.200, బోడుప్పల్ మున్సిపాలిటీ, ఎంఎం జిల్లా, రంగారెడ్డి, తెలంగాణ.500092.
(ఎల్‌సి నం.08500007834 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) నవీన్ మున్నూర్ (రుణగ్రహీత) శిరీష పట్లోళ్ల (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.17,01,685/- (పదిహేడు లక్షల ఒకవెయ్యి ఆరు వందల ఎనభై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ప్లాట్ నం.214, బృందావన్ కాలనీ, రాజంపేట్, రాయల్ కాలేజ్ దగ్గర, సంగారెడ్డి మున్సిపాలిటీ,సంగారెడ్డి జిల్లా, మెదక్, తెలంగాణ-502001.
(ఎల్‌సి నం.08500008012 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) క్రాంతి హగ్గెలిమత్ (రుణగ్రహీత) రాజ్‌కుమార్ హగ్గెలిమత్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.27,98,380/- (ఇరువై ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ఎనభై మాత్రమే) ఎన్‌పిఏ (30.10.2022)	ఫ్లాట్ నం.103, 1వ అంతస్తు, వేద క్లాసిక్, పద్మశ్రీ హిల్స్, బండ్లగూడ, జాగీర్ గ్రామం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500081.
(ఎల్‌సి నం.16900000515 ఆఫ్ గచ్చిబౌలి (బ్రాంచి) ధన్‌రాజ్ భానవత్ (రుణగ్రహీత) తౌరియ భానవత్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.2,27,229/- (రెండు లక్షల ఇరువై ఏడు వేల రెండు వందల ఇరువై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.102 పై ఇల్లు, సర్వే నం.47, ఆదర్శ్‌నగర్, బండ్లగూడ జాగీర్ గ్రామం& గ్రా.పం. రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500030.
(ఎల్‌సి నం.00700011226 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) నాగార్జున డయాగ్నస్టిక్స్& రిసర్చ్ సెంటర్ (రుణగ్రహీత) దేవేందర్ చలువాడి (సహ-రుణగ్రహీత-1) గరిజ చలువాడి (సహ-రుణగ్రహీత-2)	30.01.2023/ రూ.45,87,719/- (నలభై ఐదు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల పంతొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (08.11.2022)	ఫ్లాట్ నం.6&7, గ్రౌండ్ ఫ్లోర్, ప్రతిభా-అపార్టుమెంట్స్, ఇంటి నం.55,55-ఎ(పాత)& కొత్త నం.9-1-150&151, సెబాస్టియన్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003.
(ఎల్‌సి నం.08500002700 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) సునంద పల్లె (రుణగ్రహీత) వంశీ కృష్ణ గుండనారి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.13,80,459/- (పదమూడు లక్షల ఎనభై వేల నాలుగు వందల యాభై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.114 పై ఇల్లు, సర్వే నం.51, 53&55, అమ్మసాని వెంకట రెడ్డి కాలనీ, బోడుప్పల్, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణ-500039.
(ఎల్‌సి నం.12600002712 ఆఫ్ హైదరాబాద్ సేల్స్ వెర్టికల్ (బ్రాంచి) వేణుగోపాల్ రావు మాసనం (రుణగ్రహీత) భరత్ మాసనం (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.8,64,605/- (ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల ఐదు మాత్రమే) ఎన్‌పిఏ (08.09.2022)	ఫ్లాట్ నం.111, మొదటి అంతస్తు, శ్రీనివాసం, సర్వే నం.162, 163, 164 & 175, బోడుప్పల్ గ్రామం, ఘట్‌కేసర్ మండలం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501301.
(ఎల్‌సి నం.11500000985 ఆఫ్ సంగారెడ్డి (బ్రాంచి) చంద్రయ్య తలారి (రుణగ్రహీత) వర లక్ష్మి తలారి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.4,24,091/- (నాలుగు లక్షల ఇరువై నాలుగు వేల తొంభై ఒకటి మాత్రమే) ఎన్‌పిఏ (08.11.2022)	ఎల్ఐజి-20, ఇ.నం.7-26, ఏపిహెచ్‌బి కాలనీ, విద్యానగర్ రోడ్డు దగ్గర, నం.7, పెప్సి కం ఎదురుగా, పోతిరెడ్డిపల్లి గ్రామం& గ్రా.పం., సంగారెడ్డి మండలం, మెదక్, తెలంగాణ-502001
(ఎల్‌సి నం.18600000540 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) రమణ కోరుకొండ (రుణగ్రహీత) రాజ్యలక్ష్మి కోరుకొండ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.10,37,879/- (పది లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.302, 3వ అంతస్తు, మన్‌విహార్ రెసిడెన్సీ, దమ్మాయిగూడ గ్రామం, కీసర మండలం, హైదరాబాద్, తెలంగాణ-500083.
(ఎల్‌సి నం.18600000513 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) మహేందర్ నాయక్ బదావత్ (రుణగ్రహీత) కమల బదావత్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.10,64,417/- (పది లక్షల అరవై నాలుగు వేల నాలుగు వందల పదిహేడు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ఫ్లాట్ నం.04, శ్రీ లక్ష్మి కాలనీ, అహ్మద్‌గూడ గ్రామం, గ్రా.పం. కీసర మండలం, సికింద్రాబాద్, తెలంగాణ-500083.
(ఎల్‌సి నం.18600001165 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) అరుణ్ కుమార్ బి (రుణగ్రహీత) పద్మారావు భిక్షిరాయి (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.2,69,126/- (రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఒక వంద ఇరువై ఆరు మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	ప్లాట్ నం.బి30/పి& 11/పి పై ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నం.బి108, 110, 121& 122, నాగారం గ్రామం, కీసర మండలం, ఎంఎం జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500083.
(ఎల్‌సి నం.18600001126 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) ప్రేమ్‌దీప్ చింతకుంట (రుణగ్రహీత) అలివేలు మద్దెల బంద (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.12,15,378/- (పన్నెండు లక్షల పదిహేను వేల మూడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఇ.నం.34-34, ఫ్లాట్ నం.34ఎస్/పి& 35ఎస్/పి పై, ఎస్‌బిఆర్ ఎంక్లేవ్ ఆఫ్ జిడంగ్‌పేట్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500058.
(ఎల్‌సి నం.08500006408 ఆఫ్ హైదరాబాద్ మెట్రో (బ్రాంచి) సూరజ్ పాండే (రుణగ్రహీత)	30.01.2023/ రూ.12,96,910/- (పన్నెండు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల పది మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్-311, 3వ అంతస్తు, శ్రీ గురు రాఘవేంద్ర రెసిడెన్సీ, ప్లాట్ నం.9,10,11, బీరంగూడ, అమీన్‌పూర్ గ్రామం& మండలం, గ్రా.పం., సంగారెడ్డి జిల్లా, మెదక్, తెలంగాణ-502032.
(ఎల్‌సి నం.18600001350 ఆఫ్ ఏ.ఎస్.రావునగర్ (బ్రాంచి) ప్రదీప్ కుమార్ అల్లమూర్ (రుణగ్రహీత) తూము మంజుల (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.7,34,559/- (ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఐదు వందల యాభై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.టి-1, మూడవ అంతస్తు, (ఇ.నం.24-3/3టి-1) అంజనాద్రి అపార్టు మెంట్స్, సర్వే నం.494, 495/1, 519, విమలాదేవినగర్, మల్కాజిగిరి జిహెచ్ఎంసి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ- 500047.
(ఎల్‌సి నం.211హెచ్‌ఎల్01972 ఆఫ్ హైదరాబాద్ -అమీర్‌పేట్ (బ్రాంచి) తంగెడ వేంకటేశ్వర రావు (రుణగ్రహీత)	30.01.2023/ రూ.3,10,590/- (మూడు లక్షల పది వేల ఐదు వందల తొంభై మాత్రమే) ఎన్‌పిఏ (09.12.2022)	హెచ్/ఫ్లాట్ నం.యూనిట్ నం.డిఎ7-ఇ/06/03, 6వ అంతస్తు, రేయిన్‌ట్రీ పార్క్, సెక్టార్, బ్లాక్ విస్త దామస్-7, గ్రామం, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500027.
(ఎల్‌సి నం.12600000490 ఆఫ్ హైదరాబాద్ సేల్స్ వెర్టికల్ (బ్రాంచి) పింకీ సింగ్ (రుణగ్రహీత) అమర్ కాంత్ సింగ్ (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.3,36,822/- (మూడు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ఇరువై రెండు మాత్రమే) ఎన్‌పిఏ (30.10.2022)	ఫ్లాట్ నం.172 దక్షిణ భాగం, రైల్వే కాలనీ, తుర్కపల్లి గ్రామం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్, మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500010.
(ఎల్‌సి నం.211హెచ్‌ఎల్30710 ఆఫ్ హైదరాబాద్ -అమీర్‌పేట్ (బ్రాంచి) సునీల్ బోస్ కంటె (రుణగ్రహీత) వనిత కంటె (సహ-రుణగ్రహీత-1)	30.01.2023/ రూ.20,14,234/- (ఇరువై లక్షల పద్నాలుగు వేల రెండు వందల ముప్పై నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ (09.10.2022)	ఫ్లాట్ నం.1, 2వ అంతస్తు, బ్లాక్-సి, మంజీరా హైట్స్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500963.
(ఎల్‌సి నం.ఎం0077260 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) మహ్మద్ ఇస్మాయిల్ (రుణగ్రహీత) రెహానా భాను (సహ-రుణగ్రహీత-1)	10.01.2023/ రూ.40,73,643/- (నలభై లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల నలభై మూడు మాత్రమే) ఎన్‌పిఏ (03.11.2022)	ఫ్లాట్ నం.112, మొదటి అంతస్తు, ఏరియా విస్తీర్ణం 1525చ.అ./కార్పెట్/ బిల్టప్, గుల్‌మోహర్ గార్డెన్, ఉప్పల్ బ్లాక్ జి. ఇ.నం.3-14-80/సి-112, హైదరాబాద్, ల్యాండ్ మార్క్ గుల్‌మోహర్ గార్డెన్స్, 500 051.
(ఎల్‌సి నం.ఎం0080282 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) మేకల మోహన్ (రుణగ్రహీత) మేకల భారతమ్మ (సహ-రుణగ్రహీత-1)	10.01.2023/ రూ.35,65,133/- (ముప్పై ఐదు లక్షల అరవై ఐదు వేల నూటా ముప్పై మూడు మాత్రమే) ఎన్‌పిఏ (01.11.2022)	ఫ్లాట్ నం./ఫ్లాట్ నం.102, 1వ అంతస్తు, విస్తీర్ణం 1010చ.అ./కార్పెట్/ బిల్టప్ బిల్డింగ్ పేరున, డోర్ నం.05-083 నుండి 084 102, ఖుత్బుల్లాపూర్, హైదరాబాద్, టి.ఎస్. ల్యాండ్ మార్క్ జీడిమెట్ల గ్రామం, పిన్: 500015, తెలంగాణ రాష్ట్రం, ఇండియా.
(ఎల్‌సి నం.ఎం0098378 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) యెర్రోల్ల లక్ష్మి నారాయణ (రుణగ్రహీత) శివలక్ష్మి యెర్రోల్ల (సహ-రుణగ్రహీత-1)	10.01.2023/ రూ.37,43,450/- (ముప్పై ఏడు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల యాభై మాత్రమే) ఎన్‌పిఏ (04.10.2022)	సుభాష్ చంద్ర బోస్ నగర్, ఫాదర్ మాద్యూల్ హై స్కూల్, హైదరాబాద్ హిస్సా నం.27-149, ల్యాండ్ మార్క్ సూపర్ గ్యాస్ డీలర్, రోషన్ సిటీ, హైదరాబాద్ పిన్: 50055, తెలంగాణ, ఇండియా.
(ఎల్‌సి నం.ఎం0070014 ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) కె. సుధాకర్ రెడ్డి (రుణగ్రహీత) జి. ప్రవళిక కీంట (సహ-రుణగ్రహీత-1)	10.01.2023/ రూ.54,57,780/- (యాభై నాలుగు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల ఎనభై మాత్రమే) ఎన్‌పిఏ (03.11.2022)	ఫ్లాట్ నం.719, సర్వే నం.93, 94, 96,99, 102, 107& 109, పద్మ నగర్ కాలనీ, ఫేజ్-2, ఖుత్బుల్లాపూర్ గ్రామం, ఫుత్‌బుల్
(ఎల్‌సి నం.ఎం0043188టియు ఆఫ్ హైదరాబాద్ (బ్రాంచి) మెట్ల శ్రీదేవి (రుణగ్రహీత) మెసర్స్ హెల్త్‌కేర్ మెడికల్ నీడ్స్ (సహ-రుణగ్రహీత-1)	23.01.2023/ రూ.39,74,120/- (ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల ఒక వంద ఇరువై మాత్రమే) ఎన్‌పిఏ (01.09.2022)	ఫ్లాట్ నం.138, వీనస్ ఎంక్లేవ్, గాజులరామారం ఖుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, గజులరామారం, హైదరాబాద్, ల్యాండ్ మార్క్ హెల్త్ కేర్ మెడికల్ నీడ్స్, సిటీ హైదరాబాద్, పిన్-500055, తెలంగాణ, ఇండియా.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైనసే, అన్ని ఖర్చులు& వ్యయాలతో చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై పిసిహెచ్ఎఫ్ఎల్ చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగుతుంది.

పిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలద్వారా, పై చెప్పిన ఆస్తులను బదలాయింపుచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధింపబడినారు. సదరు చట్టం యొక్క నియమాలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించిన ఎవరైనా చట్టం క్రింద నిషేధింపబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 24.02.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- (అధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బీజేపీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

దేశ సంపదను ఆదానీకి కట్టబెట్టేందుకు కుట్ర

- బీజేపీని ప్రతిఘటించండి.. గద్దె దించండి: రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ మహబూబాబాద్

'దేశంలోని బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైందని, జాతీయ సంపదను ఆదానీకి కట్టబెట్టేందుకు మోడీ కుట్ర పన్నుతున్నాడని, దీన్ని హిడెన్ బర్గ్ గుట్టురట్టు చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గురువారం మహబూబా బాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అతని మిత్రుడైన గౌతమ్ అదానీకి దేశ సంపదను కట్టబెట్టడంతో పాటు ప్రపంచ కాంట్రాక్టులు ఇప్పించడంతో అదానీ ఆస్తులు మూడవ స్థానానికి పెరిగాయని అన్నారు. ఎస్బీఐ బ్యాంకు లక్షల కోట్ల రూపాయలు, ఎల్ఐసీ వేల కోట్ల రూపాయల సంపదను ఆదానీకి కట్టబెట్టేందుకు మోడీ చేసిన కుట్రలను హిడెన్‌బర్గ్ బహిర్గతం చేయడంతో దేశంలో ఆదానీ ఆస్తులు రూ.1,20,000 బిలియన్ కోట్లు తగ్గి 49వ స్థానానికి పడిపోయాయని తెలిపారు. ఫలితంగా సామాన్య ప్రజల సంపద రూ.20లక్షల కోట్లు ఆవిరయ్యాయన్నారు. మోడీ, ఆదానీల అక్రమాలు బయటపెడుతున్న జర్నలిస్టులను చంపుతామని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని అక్రమాలపై సుప్రీంకోర్టు స్పందించడంతో పార్లమెంట్ జాయింట్ కమిటీ వేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ బలపడటానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ సచివాలయ గుమ్మటాలు కాలుస్తామని, మసీదులు నేలమట్టం చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ రాకుండా అడ్డుకుంటామని అన్నారు. బీజేపీని ఎదుర్కొనేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారని, అందుకే బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రతిపక్ష ఐక్యవేదిక ప్రయత్నం చేసేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. బీజేపీ పాలనలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజల జీవన విధానం అస్తవ్యస్తమైందన్నారు. ఎరువుల రాయితీ తగ్గించారని, గ్యాస్ ధరలు పెంచారని, ఉపాధి హామీ నిధులు తగ్గించారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లాల్లో లక్షకు పైగా వేసిన గుడిసెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల పట్టాలివ్వాలని కోరారు. పేదల గృహాలకు ప్రభుత్వం ఇస్తానన్న రూ.3 లక్షలను రూ.5లక్షలకు పెంచాలన్నారు. గిరిజనులు, గిరిజనేతలు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టలివ్వాలని కోరుతామన్నారు. గుత్తి కోయలకు కూడా హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు రైతుబంధు, ధరణి లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యం చేస్తూ ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తామని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్జపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, పాల్గొన్నారు.

సమస్యలపై నోరు విప్పాలి

- దళిత, గిరిజన ఎమ్మెల్యేలకు పంచాయతీ కార్మికుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దళిత, గిరిజన ఎమ్మెల్యేలు నోరు విప్పాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్, అధ్యక్షులు గ్యార పాండు, ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య గురువారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రంలో సుమారు 40వేల మంది గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. వారిలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులు. వీరికి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు కావడం లేదు. గత ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చింది. అది ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు. పాలకులు మారినా పంచాయతీ కార్మికుల బతుకులు మాత్రం మారడం లేద'ని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాల వల్ల అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో వీరు నేటికీ వివక్షకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దళిత, గిరిజన ఎమ్మెల్యేలు నోరు విప్పాలనీ, ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

అంతర్గత సామర్థ్యం డొల్లే!

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల్లో ఈఆర్సీ బహిరంగ విచారణలు పూర్తి చేసింది. శుక్రవారం జరిగే దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) బహిరంగ విచారణ తర్వాత, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా టీఎస్ఈఆర్సీ ఉత్తర్వులు జారీ చేస్తుంది. ఈ సందర్భంగా వచ్చిన పలు అభ్యంతరాలపై డిస్కంలు చిత్ర విచిత్రమైన సమాధానాలు చెప్పాయి. అఖిల భారత కిసాన్ సభ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి 2018-19 నుంచి 2021-22 వరకు ఏఆర్ఆర్‌లు సమర్పించలేదనీ, ఆ కాలంలో డిస్కంలకు వచ్చిన రూ.36,841.63 కోట్ల లోటును ఎలా భర్తీ చేస్తారని అడిగితే...విద్యుత్ పంపిణీ సంస్థలు ఇచ్చిన సమాధానాలు చిత్రంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఇతర పనుల్లో దేనికీ అడ్డంకిగా లేని ఎన్నికల నియమావళులే కారణమంటూ తమ అసమర్థతను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేశారు. ఆ ఆదాయలోటు భర్తీ కాకుండా 2023-24లో 10,535 కోట్లు ఆదాయలోటు ఎలా చూపుతారని అడిగిన ప్రశ్నకూ డిస్కంలు సంబంధంలేని సమాధానాలే చెప్పాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో విద్యుత్ సబ్సిడీలకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లు కేటాయించినా ఇంకా లోటు ఏంటని అడిగితే...డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశామని సమాధానం చెప్పారు. డిస్కంల అంతర్గత సామర్థ్యం పెంపు అంటే... విద్యుత్ నియంత్రణ మండలి అనుమతులు లేకుండానే డెవలప్‌మెంట్ చార్జీలు, అదనపు వినియోగ డిపాజిట్ (ఏసీడీ), ప్యానల్ బోర్డుల ఏర్పాటు వంటి పలు పేర్లతో అనధికారికంగా వినియోగదారులపై భారాలు వేయడమే లక్ష్యంగా కనిపిస్తున్నది. ఈ మధ్య మరీ విచిత్రంగా గ్రామాల్లో 30 ఏండ్ల క్రితం వ్యవసాయ భూముల్లో ఉన్న కరెంటు మీటర్లకు కూడా డబ్బులు చెల్లించమని నోటీసులు ఇస్తున్న ఘన చరిత్ర కూడా డిస్కంలకే దక్కింది. డిస్కంలు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్న పేర్లలో 90 శాతం మంది చనిపోయిన వారు, భూములు అమ్ముకుని వెళ్లిపోయిన వాళ్లే ఉన్నారు. అయినా ఆ భూమి మీద ఇప్పుడు ఎవరుంటే వాళ్లనే బిల్లులు చెల్లించమంటూ నోటీసులు జారీ చేస్తున్నారు. లేకుంటే ఇప్పుడున్న మీటర్లకు కరెంటు నిలిపేస్తామనీ హెచ్చరిస్తున్నారు. అలాగే ప్రీ పెయిడ్ మీటర్ల వ్యవహారంలోనూ డిస్కంలది అనుమానపుపాత్రగానే కనిపిస్తుంది. ప్రస్తుతానికి వినియోగదారులకు వీటిని అమర్చినా, ఆ తర్వాత ముక్కుపిండి వసూలు చేయడం ఖాయంగా కనిపిస్తుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఇది ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిధిలో ఉంది. దానిలో క్రాస్ సబ్సిడీని ఎత్తేసే ప్రయత్నమూ జరుగుతుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర పరిధిలో ఉన్న విద్యుత్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం హైజాక్ చేస్తున్న విషయం తెలిసిందే. దీన్ని నిలువరించేలా రాజకీయ పోరాటం జరుగుతున్నా, డిస్కంల స్థాయిలో 'ఇచ్చిన ఆదేశాలు అమలు చేస్తాం' అన్నట్టే అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి. ప్రజాకోణంలో వారికి లబ్ది చేకూర్చే స్వీయ నిర్ణయాలను స్వయం ప్రతిపత్తి కలిగిన డిస్కంల ఉన్నతస్థాయి అధికారులు చేయలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది కరెంటు చార్జీలు పెంచేది లేదనీ, డిస్కంలు అలాంటి ప్రతిపాదనలు ఏమీ చేయలేదని టీఎస్ఈఆర్సీ చైర్మెన్ శ్రీరంగారావు ఇప్పటికే ప్రకటించారు. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఇప్పుడు పెంచకున్నా, ఆ తర్వాతైనా ఏదో రూపంలో ప్రజలపై ఆర్థిక భారాలు ఖాయంగా కనిపిస్తున్నాయి. దానిలో భాగంగానే ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టీఎస్ఈఆర్సీ అనుమతి లేకుండానే యూనిట్‌కు 30 పైసలు వరకు ట్రూ అప్ పేరుతో అదనంగా వసూలు చేసుకొనే సౌకర్యాన్ని ఈఆర్సీ కల్పించింది. అంటే మే నెల బిల్లుల్లో కరెంటు చార్జీలు మరింత పెరిగి వస్తాయి. అసమర్ధ నిర్వహణ కారణంగా డిస్కంలు అప్పులపాలై, అవస్థలు పడుతుంటే, కేంద్ర ప్రభుత్వం దాన్ని ఆసరా చేసుకొని, పంపిణీ వ్యవస్థల్ని కార్పొరేట్లకు కట్టబెట్టేలా విధాన నిర్ణయాలు తీసుకుంటున్నది. దీన్ని తాత్కాలికంగా రాష్ట్రం తిరస్కరించినా, సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కడో దగ్గర ఆ నిర్ణయాలను అమలు చేయక తప్పని పరిస్థితుల్ని కేంద్రం కల్పిస్తుండటం గమనార్హం.

అసమర్థ నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)

ఈఆర్సీ దృష్టికి తీసుకెళ్లాం. తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్టు చేస్తున్నారే తప్ప, అవి అమలయ్యాయో లేదో తిరిగి సమీక్షలు కూడా చేయట్లేదు.

విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

- డాక్టర్ ప్రీతిని పరామర్శించిన గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెరవకుండా విద్యార్థులు ధైర్యంగా ఉండాలంటూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ సూచించారు. హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రీతిని ఆమె గురువారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'ప్రీతి విషయంలో ఏం జరిగిందో ఇప్పుడే చెప్పలేం. ఆ సంఘటనలో పూర్తి స్థాయి విచారణ జరపాలి. ఆమె పరిస్థితి క్లిష్టంగా ఉంది. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటూ డాక్టర్లకు చెప్పాను. చాలా దురదృష్టకరమైన సంఘటన. ప్రీతి తెలివైన విద్యార్థి అని తెలిసింది. ఆమె యూపీఎస్సీ కూడా క్లియర్ చేసిందని తల్లిదండ్రులు చెప్పారు. ఇది చాలా బాధాకరమైన, సున్నితమైన పరిస్థితి. మెడికల్ హెల్ప్ ప్రొసీజర్‌ను పూర్తి చేయాలని డాక్టర్లను కోరాను....' అని గవర్నర్ తెలిపారు.

ప్రీతి ఘటనపై....పూర్తి స్థాయిలో విచారణ:మంత్రి హరీశ్ రావు

డాక్టర్ ప్రీతి విషయంలో జరిగిన సంఘటనలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ధైర్యంగా ఉండాలంటూ కుటుంబ సభ్యులను కోరారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. వైద్యులతో గంట గంటకు మంత్రి స్వయంగా మాట్లాడుతూ ప్రీతి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రీతికి మెరుగైన వైద్యమందించాలని డాక్టర్లను మంత్రి ఆదేశించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని ప్రత్యేక వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తున్నదనీ, ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హరీశ్ రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

దోషులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల (కేఎంసీ)లో పీజీ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థిపై ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనస్తీషియా విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిపై సీనియర్ విద్యార్థి వేధింపులతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు నిమ్స్ వైద్యులు ప్రకటించారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా ఆ కాలేజీ ప్రిన్సిపాల్ హెచ్చరించేందుకు ప్రయత్నించలేదని విమర్శించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వరుసగా ఇది రాష్ట్రంలో మూడో ఘటన అని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని విద్యాసంస్థల్లో దీనిపై అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్థులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఆ విద్యార్థినికి అన్ని రకాలుగా మెరుగైన వైద్యాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పండితుల సస్పెన్షన్‌ను కొనసాగించడంలో మతలబేంటీ?

- వెంటనే ఎత్తేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముగ్గురు భాషాపండితులపై సస్పెన్షన్‌ను ఎత్తేయకుండా కొనసాగించడంలో మతలబేంటని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తేయాలని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడైన పండిట్, పీఈటీ పోస్టుల్లో పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించే ప్రక్రియ ఆరేండ్లుగా ఒక తంతుగా కొనసాగుతున్నదని తెలిపారు. ఈ క్రమంలో వారు విసుగు చెంది జాబ్ చార్ట్ ప్రకారం వారికి నిర్దేశించిన ఆరు, ఏడు, ఎనిమిదో తరగతి బోధనకే పరిమితమౌతామంటూ తొమ్మిది, పదో తరగతి బోధనను బహిష్కరించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రెండు జిల్లాల డీఈవోలు ముగ్గురు పండితులను సస్పెండ్ చేశారని వివరించారు. ఈ విషయం విద్యామంత్రి దృష్టికి రాగానే తమను సంప్రదించకుండా ఎలా సస్పెండ్ చేస్తారనీ, వెంటనే ఆ సస్పెన్షన్‌ను ఎత్తేయాలంటూ అధికారులను ఆదేశించినట్టు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. కానీ నాలుగు రోజులైనా సస్పెన్షన్‌ను ఎత్తేయలేదని విమర్శించారు. ఇందులోని మర్మమేంటో, మతలబేంటో తెలపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘ బాధ్యులు డీఈవోలను సంప్రదిస్తే పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదంటున్నారని పేర్కొన్నారు. ఎలాంటి సందర్భాల్లో సస్పెన్షన్ చేయాలనేది సీసీఏ నిబంధనల్లో స్పష్టంగా ఉందని వివరించారు. ఈ సంఘటనలో సస్పెండ్ చేయాల్సిన అవసరం లేదనీ, దీనివల్ల ప్రయోజనం లేదని తెలిపారు. గత మూడేండ్లుగా పాఠశాల విద్యాశాఖ పనితీరు విధ్వంసకరంగా ఉందంటూ సీఎం, విద్యామంత్రి, కార్యదర్శికి గతంలో తెలియజేశానని వివరించారు. అయినా ఎలాంటి మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సరిచేసుకోవాలని సూచించారు.

సంపాదకీయం

వ్యధ ఒకటే! కథా ఒకటే!

చార్లెస్ డికెన్స్ రాసిన అద్భుత నవలా రాజం "టేల్ ఆఫ్ టు సిటీస్" (రెండు నగరాల కథ). ఫ్రెంచ్ విప్లవం నేపథ్యంలో సాగుతుంది ఇది. లండన్, ప్యారిస్ నగరాల్లో ఘటనలను తన కాల్పనిక శక్తితో సృజనాత్మకంగా మేళవించాడు డికెన్స్. బలిపీఠంపై నిలబడ్డ రెండు స్టీల్ ప్లాంట్ల వ్యధ నేటి సందర్భం. రెండు పక్క పక్క రాష్ట్రాల్లో వధ్య శిలపై

విశాఖ స్టీల్ ప్లాంటు (వి.ఎస్.పి.) సొంత గనుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నది. అయినా అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు బీజేపీ మొండి చేయే చూపుతున్నాయి. ఇనుప ఖనిజం ప్రాధాన్యత ఎంతంటే వి.ఎస్.పి. మొత్తం ఖర్చులో 47శాతం ఇనుపఖనిజానిదే. ఇతర ప్రభుత్వ, ప్రయివేటు కంపెనీలకు టన్ను రూ.600కి దొరికితే, దీనికి మాత్రం రూ.2400కి అందుబాటులో ఉంది. టన్నుకు నాలుగింతల భారం ఏ కంపెనీ అయినా భరించగలదా?!

నిలబడ్డ వీటి కథ కేవలం కాకతాళీయం కాదు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్నదే!

మొన్న పార్లమెంటులో కర్నాటకలోని భద్రావతి స్టీల్ ప్లాంట్‌ను (దాని పూర్తిపేరు విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ (వి.ఐ.ఎస్.పి.) వయస్సు వందేండ్లు) మరణించుట తథ్యం అన్నాడు 'ఉక్కు' మంత్రి. "ప్రభుత్వ రంగం పుట్టిందే చావడానికి!" అని మోడీ 2013లోనే చెప్పిన విషయం మన గమనంలో ఉండాలి. ఆ హామీ ఇచ్చే ఆయన 2014లో పరమపద సోపానపటంలో అధికార పీఠం అధిష్టించాడు. ఆ రాజ్యంలో, అదీ పదేండ్ల పాలన దగ్గర పడుతున్న వేళ వందేండ్ల ప్రభుత్వరంగ పరిశ్రమ కాష్టంలో కదా ఉండాల్సింది!? ఇక్కడ 'వీర' కాకతాళీయమైన రెండు పేర్లున్నాయి. ఒకటి వి.ఐ.ఎస్.పి, రెండోది వి.ఎస్.పి. కాని రెంటి సమస్యా ఒక్కటే! అది కావాలనే జరుగుతున్నది!

బామ్మ వారసత్వం వేలు పట్టుకుని బీజేపీలోకి వలసొచ్చిన 'యువరాజు' ప్రస్తుతం స్టీల్‌శాఖ మంత్రి. భద్రావతి స్టీల్ ప్లాంట్‌ని ఎందుకు మూతేస్తున్నారని పార్లమెంటులో నిలదీస్తే... "దాన్ని కొనడానికి ఎవరూ రాలేదు కాబట్టి" అని ఏడు చేపల కథ ప్రారంభించాడు సదరు మంత్రి. ఆ ఒక్క చేపకీ గడ్డివాము అడ్డంమొచ్చినట్లే ఖరీద్దార్లు రాకపోవడానికి కారణం సొంత ఇనుప గనులు లేకపోవడమేనట!



"ఇవ్వాల్సింది మీరే కదా" అంటే చప్పుడు చేయడు. విశాఖ స్టీల్ ప్లాంటు (వి.ఎస్.పి.) సొంత గనుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నది. అయినా అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు బీజేపీ మొండి చేయే చూపుతున్నాయి. ఇనుప ఖనిజం ప్రాధాన్యత ఎంతంటే వి.ఎస్.పి. మొత్తం ఖర్చులో 47శాతం ఇనుపఖనిజానిదే. ఇతర ప్రభుత్వ, ప్రయివేటు కంపెనీలకు టన్ను రూ.600కి దొరికితే, దీనికి మాత్రం రూ.2400కి అందుబాటులో ఉంది. టన్నుకు నాలుగింతల భారం ఏ కంపెనీ అయినా భరించగలదా?!

అయినవారికి ఆకుల్లో, కానివారికి కంచాల్లో వడ్డనంటే ఏమిటో తెలియాలంటే విశాఖ పక్కనే ఉన్న ఒరిస్సా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గనుల కోసం రూ.361కోట్లు కట్టించుకుని, గనులివ్వరు, డబ్బు వాపస్ ఇవ్వరు, అనుమతులివ్వరు. పైగా లక్ష్మీమిట్టల్ ప్లాంట్‌కి, దక్షిణ కొరియాకి చెందిన పోస్కోకి గనుల 'దక్షిణ' ఇచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి మాత్రం శఠగోపం పెట్టారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఊరువాడ ఏకం చేసి పోరాడుతున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులను అభినందించకుండా ఉండలేం!

ఇలాంటి విషయాల్లో కాంగ్రెస్, బీజేపీల దోబూచులాటకు పెద్ద నిదర్శనం విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ. 2011లో బళ్ళారిలోని 140 హెక్టార్ల గనులను కేటాయిస్తే, దానిలో 14 హెక్టార్ల మీద లీగల్ సమస్యలొచ్చాయి. మిగతా 126 హెక్టార్లైనా ఇచ్చి ఉండవచ్చు కదా అని భద్రావతి స్టీల్ ప్లాంట్ యూనియన్ ప్రశ్నిస్తోంది. పైగా రమణదుర్గ అటవీ ప్రాంతంలో ఇనుప ఖనిజం గనులు కేటాయించి ఉన్నారు గతంలోనే. అది ఉండగానే గనుల్లేవనే సాకు చెప్పి మూసేయడాన్ని కూడా యూనియన్ ప్రశ్నిస్తోంది. చంపదల్చుకున్న కుక్కకు పిచ్చి ఉందనే సాకు కాక మరేమి చేపుతారు?! తమ ప్రభుత్వం గనులు కేటాయించిందని బీజేపీ ఎందుకివ్వలేదని ప్రశ్నించే కాంగ్రెస్ వారిని 2011 - 2014 మధ్య తమరేమి చేశారని కార్మికులడుగుతున్నారు. దానికేమి సమాధానం చెపుతారు? విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులే కాక ఉత్తరాంధ్ర ప్రజలంతా గనులివ్వండని మొత్తుకున్న దశాబ్దాల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంది కదా! మరి దానికెందుకివ్వలేదంటే ఏం సమాధానం చెపుతారు?

'టేల్ ఆఫ్ టు సిటీస్'లో దేశ ద్రోహం మోపబడ్డ కేసులున్నాయి. కోర్టు విచారణలున్నాయి. పేదల్ని కచ్చడం కింద నలిపేసే సంఘటనలున్నాయి. తిరుగుబాట్లున్నాయి. గెలిటన్లతో శిరచ్ఛేదాలున్నాయి. ప్రేమ త్యాగాలున్నాయి. ఈ రెండు స్టీల్ ప్లాంట్ల మధ్య కూడా పాలక పార్టీల దేశద్రోహాలున్నాయి. ప్రజలను కలుపుకుని పోరాడుతున్న ఘటనలున్నాయి. నిరంతరం కార్మికల రక్తం తాగుతున్న పెట్టుబడిదార్లున్నారు. దేశంలో సైద్ధాంతిక ప్రచార యుద్ధంలో మునిగితేలుతున్న కార్మిక సంఘాలు ఉన్నాయి. ఆబగా ఆశ్రిత పెట్టుబడిదార్లకు దారులు పరుస్తున్న పార్టీలున్నాయి. ఒకర్నొకరు తోసుకుంటూ దూసుకుపోయే ప్రయత్నం చేస్తున్న రాజకీయ 'క్లోన్'లున్నాయి. నలిగిపోతున్న ప్రజలున్నారు.

"కోర్టులు, పత్రికలు, మేధావులు పట్టించుకోకుండా మిగిలిపోయిన వాస్తవాలు" అని సి.వి. సుబ్బారావు చెప్పిన సత్యాలివి. ఆయనే చెప్పినట్లు "జనం భూమిలో సంఘాలు నాటడం నేర్చుకుంటే"నే పరిష్కారాలు దొరికే ప్రశ్నలివి.

కాసేపు సరదాగా ఫేక్‌న్యూస్ చెప్పుకుందాం!

డాక్టర్ దేవరాజు మహారాజు

'చాతుర్వర్ణం మాయా సృష్టం' అని ఓ కల్పిత పాత్రతో చెప్పించి మనువాదులు చేతులు దులుపుకున్నారు. 'సంభవామి యుగే యుగే' అని తనను తాను సృజించుకుంటానని చెప్పుకున్న ఓ కల్పిత పాత్ర - సమాజంలో నాలుగు వర్ణాలు నేనే సృష్టించాను అని కూడా చెప్పుకుంది. ఇకనేం బ్రాహ్మణార్యులు శతాబ్దాలుగా శ్రమ లేకుండా సుఖాలు, భోగాలు అన్నీ ఉచితంగా అనుభవిస్తున్నారు. అబద్ధాలు ప్రచారం చేసుకోవడం మన దేశంలో ఎప్పటి నుండో ఉంది - అనడానికి ఇది ఒక ఉదాహరణ! సమకాలీనంలో ఏలినవారి అబద్ధాలు పౌరుల జీవితాల్లో ఇంకిపోతున్నాయి. చదువుకున్న వారిని కూడా వివేక హీనులుగా తయారు చేస్తున్నాయి.

ఒక అధికార పార్టీ నాయకురాల్ని ఒకసారి ఒక గడియారాల షాపు ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. కార్యక్రమం అయిపోయాక, ఆమె షాపులోని ఒక్కొక్క గడియారం చూస్తూ తిరిగింది. గోడ గడియారాలన్నీ నడుస్తున్నాయి. వాటి పెండ్యూలాలు ఊగుతున్నాయి. అయితే, మధ్యలో ఒక పెద్ద గడియారం ప్రత్యేకంగా అమర్చారు. అది నడవడం లేదు. "ఈ ఆగిపోయిన గడియారం ఇక్కడెందుకు పెట్టారూ?" అని అడిగింది అధికార పార్టీ నాయకురాలు.

"మేడమ్! అది సత్యహరిశ్చంద్రుడిదండీ! ఇంత వరకు ఆ గడియారం ముళ్ళు ఒక్కసారి కూడా కదల్లేదు" అన్నాడు షాపు యజమాని.

"అదేమిటీ? నడవని గడియారాలెందుకు షాపులో?" అని అడిగింది నాయకురాలు.

"అలా కాదు మేడమ్ గారూ... ఇవన్నీ అబద్ధాల గడియారాలు. మనుషులు అబద్ధాలాడుతున్న కొద్దీ ఇవి నడుస్తాయి. వీటి ప్రత్యేకత అదే"నన్నాడు షాపతను.

"ఒహెూ అలాగా! ఈ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీ అబద్ధాలు బాగానే ఆడుతుంది. వాళ్ళకు కనెక్టయిన గడియారం ఉందా?"

"ఆ- ఉంది కదా మేడమ్ గారూ. చూడండి నా టేబుల్ ఫ్యాను ఎలా కునికిపాట్లు పడుతూ తిరుగుతోందో - వారి గడియారానికి ఈ టేబుల్ ఫ్యాన్ కనెక్ట్ చేశాం. వాళ్ళ అబద్ధాల శక్తి అంత పెద్దగా లేదు.

"మరి మాకు ప్రతి పక్షంగా కొనసాగుతూ కేంద్రంలో మాపై అబద్ధాలు గుప్పిస్తున్న పార్టీల గడియారాలెవ్వీ" కుతూహలంగా అడిగింది నాయకురాలు.

"అదిగో- పైకి చూడండి మేడమ్. ప్రతిపక్ష గడియారాల ముళ్ళు ఊడదీసి పైన రూఫ్‌కు అమర్చాం. ఎంచక్కా సీలింగ్ ఫాన్లలా తిరుగుతున్నాయి." అంటూ పైకి చూపించాడు షాపు యజమాని. అధికార పార్టీ నాయకురాలి కళ్ళు చల్లబడ్డాయి. "మా మీద ఎదురు దాడికి దిగి, ఎన్నెన్ని అబద్ధాలాడుతున్నారో ఇకనైనా ఈ దేశ ప్రజలు గ్రహిస్తారు. చాలా సంతోషమండి - సరే మరి వెళ్ళొస్తాను" అంది నాయకురాలు.

"అదేమిటీ? మన అధికార పార్టీ గడియారాలు చూడకుండానే వెళ్ళిపోతారా?"

ఆఁ ఏముంది? మా అబద్ధాలతో రిస్టువాచి కూడా నడుస్తుందో లేదో సరే చూపించండి..!" అని అంది అధికార పార్టీ నాయకురాలు.

"మరి అంత తీసిపారెయ్యకండి మేడమ్! మన అధికారపార్టీ నాయకుల అబద్ధాలతో గడియారాలే కాదు, మోటర్‌లే నడుస్తున్నాయి. రండి చూద్దురు గానీ. వాటిని బయట ఆవరణలో పెట్టాం. చూడండి. ఈ వంద ఇంజన్లు మన వాళ్ళ అబద్ధాలతోనే నడుస్తున్నాయి. అండర్ గ్రౌండ్‌లో పైపు లేశాం. ఇవి అబద్ధాల్ని తోడిపోస్తాయి. దేశ వ్యాప్తంగా అబద్ధాల పంటలు పండించాలన్నదే మా ధ్యేయం! మన దేశ నాయకుడి హితవు మేరకు మేమీ పని చేస్తున్నాం. ఒక్క దేశ నాయకుడి అబద్ధాలే మూడొంతుల ఇంజన్లు నడవడానికి ఇంధనం అందిస్తున్నాయి" షాపు యజమాని ఆపకుండా చెపుతున్నాడు.

ఏదో అనుకుంటే ఏదో అయ్యిందే - అని మనసులో పీక్కుని, ముఖం కందగడ్డ చేసుకుని వెనక్కు తిరిగింది. ఏ కొంచెం ఆలస్యం చేసినా పత్రికల వాళ్ళు, టెలివిజన్ వాళ్ళు దాడి చేసేట్లు ఉన్నారు - 'గప్ చిప్‌గా ఉడాయించడం మేలు' - అనుకుంది. ఉన్న ఫళంగా అక్కడి నుంచి మాయమైంది.

"హిందీ మాట్లాడని వారు దేశం విడిచి వెళ్ళాలి!" అని ప్రకటించారు ఉత్తరప్రదేశ్ మంత్రి సంజయ్‌నిషాద్ - మూర్ఖుల పార్టీ రాజ్యమేలుతున్నప్పుడు వారి మాటలు, చేష్టలూ ఇలాగే ఉంటాయి. మూర్ఖుల్ని ఎన్నుకున్న ప్రజలెంత మూర్ఖులు? వారిని అధికారంలో కొనసాగనిస్తున్న ప్రతిపక్ష పార్టీల వైఫల్యమెంత? - అని మనలాంటి సామాన్యులు వాపోతుంటాం. అక్షరాస్యత అనేది ముఖ్యమైన అంశం. కేరళలో తొంభైశాతం అక్షరాస్యత ఉంది. అక్కడ ప్రజలు ఆలోచించి ఓట్లేస్తారు. ఆ రాష్ట్రంలో యాభై అయిదు శాతం హిందువులు, నలభై అయిదు శాతం మైనార్టీలు ఉన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ భిన్నమైంది. అందుకే అక్కడ బీజేపీ ఎదగడం లేదు - అని తీర్మానించింది ఎవరో కాదు. కేరళ బీజేపీ ఎమ్మెల్యే ఓ. రాజగోపాల్. బీజేపీ పార్టీలో ఉన్న వాళ్ళలో కూడా ఒక్కోసారి విశ్లేషించుకునే శక్తి ఉంటుందన్న మాట! ఒక అంతర్జాతీయ ఆరోగ్య సదస్సులో జపాన్, జర్మనీ, ఇండియన్ డాక్టర్లు కలుసుకున్నారు. టీ-బ్రేక్‌లో పిచ్చాపాటి మాట్లాడుకుంటూ... ఉన్నప్పుడు జపాన్ డాక్టరన్నాడు. "మేం ఒక అతనికి కిడ్నీ మార్చాం - అతను పది రోజుల్లో కోలుకుని లేచి వెళ్ళి జాబ్ వెతుక్కున్నాడు" అని గొప్పగా కళ్ళెగరేస్తూ మిత్రుల వంక చూశాడు. "ఓ.యస్! మేమూ చేశామండీ" అన్నాడు జర్మన్ డాక్టర్. "మేము ఒక మనిషికి హార్ట్ మార్చాం. విచిత్రం - అతను వారంలోనే లేచి జాబ్ వెతుక్కున్నాడు" - తాము కూడా తక్కువ కాదన్నట్టు భుజాలెగరేశాడు. ఆ ఇద్దరి మాటలు విన్న ఇండియన్ డాక్టర్ తల వంచుకున్నాడు. "ఫ్రెండ్స్! మీ ఇద్దరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కానీ, మా దేశంలో జరిగింది వేరు. మా ఖర్మకాలి మేమొకడిని మార్చాం! అంతే - దేశంలోని వాళ్ళంతా జాబ్‌ల వేటలో పడ్డారు" అని అన్నాడు. మిగతా ఇద్దరూ అయోమయంగా చూశారు. ఇంకా వివరాలు అక్కరలేదన్నట్లు ఇండియన్ డాక్టర్ అక్కణ్ణుంచి వెళ్ళిపోవాల్సి వచ్చింది.

"హిందీ మాట్లాడని వారు దేశం విడిచి వెళ్ళాలి!" అని ప్రకటించారు ఉత్తరప్రదేశ్ మంత్రి సంజయ్‌నిషాద్ - మూర్ఖుల పార్టీ రాజ్యమేలుతున్నప్పుడు వారి మాటలు, చేష్టలూ ఇలాగే ఉంటాయి. మూర్ఖుల్ని ఎన్నుకున్న ప్రజలెంత మూర్ఖులు? వారిని అధికారంలో కొనసాగనిస్తున్న ప్రతిపక్ష పార్టీల వైఫల్యమెంత? - అని మనలాంటి సామాన్యులు వాపోతుంటాం. అక్షరాస్యత అనేది ముఖ్యమైన అంశం. కేరళలో తొంభైశాతం అక్షరాస్యత ఉంది. అక్కడ ప్రజలు ఆలోచించి ఓట్లేస్తారు. ఆ రాష్ట్రంలో యాభై అయిదు శాతం హిందువులు, నలభై అయిదు శాతం మైనార్టీలు ఉన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ భిన్నమైంది. అందుకే అక్కడ బీజేపీ ఎదగడం లేదు - అని తీర్మానించింది ఎవరో కాదు. కేరళ బీజేపీ ఎమ్మెల్యే ఓ. రాజగోపాల్.

కోవిడ్ చికిత్స కోసం ప్రస్తుత మోడీ ప్రభుత్వం గొప్ప సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. గాయత్రీ మంత్రంతో కోవిడ్‌ను నాశనం చేయాలని అనుకుంటోంది. రిషికేశ్‌లోని ఎయిమ్స్‌తో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసి సంయుక్తంగా ట్రీట్‌మెంట్‌కు సిద్ధమయ్యారు. కరోనా రోగులను రెండు బ్యాచ్‌లుగా విభజిస్తారు - ఒక బ్యాచ్‌కు మామూలుగా కరోనా వైద్యం అందిస్తారు. మరో బ్యాచ్‌తో రోజుకు గంట సేపు గాయత్రీ మంత్రం చదివిస్తారు. తర్వాత మరో గంట పాటు ప్రాణాయామం చేయిస్తారు. ఈ రెండు బ్యాచ్‌లలో రోగనిరోధక శక్తి ఎలా ఉందోనన్నది మధ్య మధ్యలో నమోదు చేయిస్తారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అమోఘమైన ప్రయోగం విజయవంతం కావాలని దేశంలోని సన్యాసులు హర్షం వ్యక్తం చేశారు.



మన దేశంలో నాయకులు మతం కవచంతో నిర్లజ్జగా తిరుగుతున్నారు. పేదలు తిండిలేక ఆకలితో నకనకలాడుతున్నారు మండిపోతున్న కూరగాయలు, పప్పుదినుసులు, గ్యాస్ సిలిండర్, పెట్రోలూ కొనలేక జనం అల్లల్లాడిపోతున్నారు. ఉద్యోగాల్లేని యువత భవిష్యత్తు శూన్యమైపోతోంది. తనను తాను శివాజీ అనుకున్న దేశ ప్రధాని మాత్రం కాశీలో చూపు, చిత్తం అన్నీ కెమెరా మీద కేంద్రీకరించి శివుడికి హారతిస్తాడు. వారణాసిలో ఒకరోజులో నాలుగుసార్లు దుస్తులు మారుస్తాడు. 'పని ముఖ్యంరా నాయనా - అంటే కాదు, పబ్లిసిటీ ముఖ్యం' అని అంటాడు. ఎన్నికలు ఎక్కడ ఏ రాష్ట్రంలో వచ్చినా ఈ దేశానికి మూడు విషయాలు తప్పక గుర్తు చేస్తాడు. 1. మొఘల్ ఖాన్ దాన్ 2. చైనా - పాకిస్తాన్ 3. రామ్ భగవాన్. ఆ అబద్ధాల కళలో ఆరితేరిన మోడీ బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో తను కూడా వీరోచితంగా పోరాడానని అంటాడు. కేరళలో క్రిస్టియన్ల ఓట్ల కోసం బైబిల్ ప్రవచనాలు చెపుతాడు. ఆయన బాల్యంలో ఒక సంఘటన జరిగిందట! జీవశాస్త్రం బోధించే టీచరు క్లాసులో ఒక ప్రశ్న అడిగింది... "గాల్లో ఎగురుతూ కూడా తన పిల్లల్ని భూమి మీద కనే క్షీరదం ఏదీ?" మొదటిసారి బాల నరేంద్ర చెయ్యెత్తాడు. ఎందుకంటే ఆ ప్రశ్నకు జవాబు తనకు తెలుసునను కున్నాడు. అందుకే జవాబు చెప్పే అవకాశం తనకే ఇవ్వాలన్నట్టు, ఆరాట పడిపోతూ చెయ్యి ఉపుతున్నాడు. లేచి లేచి కూర్చుంటున్నాడు. "వీడో బండ హరి కదా?" వీడికి సమాధానం ఎలా తెలుసూ? అనుకుంది టీచర్. "సరే - చెప్పు నరేంద్రా!" అని అంది. బాల నరేంద్ర ఉత్సాహంగా నిలబడి "ఎయిర్ హెూస్టెస్ టీచర్!!" అని అరిచాడు. దాంతో టీచర్‌తో సహా క్లాసంతా అవాక్కయ్యింది.

పదకొండు వేల కోట్లు భారత్‌కు బ్రిటన్ సహాయం చేస్తే అందులో మూడు వేల కోట్లు 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' పేరుతో సర్దార్ పటేల్ విగ్రహానికి ఖర్చు పెట్టడాన్ని బ్రిటన్ తప్పుపట్టింది. భారత్‌లో పలు ప్రాజెక్టుల కోసం తాము చేసిన సహాయం వృథా అయ్యిందని - బ్రిటన్ అధికార పక్షం పార్లమెంట్ మెంబర్, కన్సర్వేటివ్ పార్టీ డిప్యూటీ లీడర్ పీటర్ బోన్ తీవ్రంగా విమర్శించారు (7 నవంబర్ 2021). భారత్ దగ్గర తగిన సమాధానం లేకపోయింది. ట్రేడింగ్ ఎకనమిక్స్ డాట్‌కామ్ అనే వెబ్‌సైట్ ఇచ్చిన సమాచారం ప్రకారం... దేశంలో ఉద్యోగులకు కనీస వేతనం గత ఐదేండ్లుగా పెరగలేదు. కానీ, 2019తో పోలిస్తే అంబానీ ఆదాయం తొమ్మిది శాతం, ఆదానీ ఆదాయం 261శాతం పెరిగింది. అంటే అంబానీ రోజుకు రూ.163కోట్లు సంపాదిస్తూ ఉంటే... అదానీ రోజువారీ సంపాదన 1002 కోట్లు. మోడీ చెపుతున్న అచ్ఛేదిన్ ఎవరికీ - అని సామాన్యులు బిత్తరపోయి దిక్కులు చూస్తున్నారు.

"ఈ సారి చలి పెరిగింది. అందుకే గొర్రెలకు ఉన్ని కోట్లు ఉచితంగా ఇస్తాం" అని ప్రకటించాడు దేశ నాయకుడు. ఒక్కొక్కరి బ్యాంకు అకౌంట్‌లో రూ.పదిహేను లక్షలు వేస్తానన్న మహా పురుషుడు ఈయనే కదా? - అని గొర్రెలు గతాన్ని గుర్తు చేసుకున్నాయి. ఏమో - మనకు నిజంగానే ఇస్తాడేమో అని గొర్రెలు ఖుషీ ఖుషీగా ఎగిరి గంతేశాయి. 'రాజు వయ్యా - మహరాజువయ్యా' అని పొగుడుతూ పాట కూడా పాడాయి. ఒక అమాయకపు తెలివిలేని గొర్రె ఇలా అడిగింది... "రాజుగారూ రాజుగారూ! అంత ఉన్ని ఎక్కడి నుంచి తెస్తారండీ?" అని. రాజుగారి జవాబు విని గొర్రెలన్నీ అవాక్కయ్యాయి. "ఇంకెక్కడి నుంచి తీస్తా? గొర్రెల నుంచే తీస్తా!! రండి.. రండి.. గొర్రెలన్నీ వచ్చి వరుసగా ఇక్కడ లైను కట్టండి" అన్నాడు దేశ నాయకుడు. దేశ నాయకున్ని గొర్రెలు మాత్రమే రాజుగా భావిస్తాయని మనం ఇక్కడ అర్థం చేసుకోవాలి. ప్రధాన మంత్రి యోజన పేరుతో వచ్చే పథకాలన్నీ ఇదిగో ఇలాగే ఉంటాయి.

కోవిడ్ చికిత్స కోసం ప్రస్తుత మోడీ ప్రభుత్వం గొప్ప సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. గాయత్రీ మంత్రంతో కోవిడ్‌ను నాశనం చేయాలని అనుకుంటోంది. రిషికేశ్‌లోని ఎయిమ్స్‌తో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసి సంయుక్తంగా ట్రీట్‌మెంట్‌కు సిద్ధమయ్యారు. కరోనా రోగులను రెండు బ్యాచ్‌లుగా విభజిస్తారు - ఒక బ్యాచ్‌కు మామూలుగా కరోనా వైద్యం అందిస్తారు. మరో బ్యాచ్‌తో రోజుకు గంట సేపు గాయత్రీ మంత్రం చదివిస్తారు. తర్వాత మరో గంట పాటు ప్రాణాయామం చేయిస్తారు. ఈ రెండు బ్యాచ్‌లలో రోగనిరోధక శక్తి ఎలా ఉందోనన్నది మధ్య మధ్యలో నమోదు చేయిస్తారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అమోఘమైన ప్రయోగం విజయవంతం కావాలని దేశంలోని సన్యాసులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఇక్కడ ఒక విషయం ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేదు. వైద్య సహాయం అందించకుండా, కేవలం గాయత్రీ మంత్రానికి పరిమితమైన బ్యాచ్‌లో ఎవరైనా మరణిస్తే ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా? లేక ఆ రోగుల పూర్వజన్మ పాపాలకు లింకు పెడుతుందా? - అన్నది తక్షణం వెల్లడించాల్సిన విషయం.

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



చేగోడీలు-జంతికలు-అదానీ

నేను అలీ సాయిబు చారు దుకాణానికి వెళ్ళేసరికే అక్కడ కచేరీ మొదలైపోయింది. మా సుబ్బన్న మావ అప్పటికే కథ మొదలెట్టేశాడు. "ఆ షావుకారు ఇద్దరు కుర్రాళ్ళని పిలిచి ఒకడి చేతిలో చేగోడీల డబ్బా, రెండోవాడి చేతిలో జంతికల డబ్బా పెట్టేడు. ఒక్కో చేగోడీని పావలాకి అమ్మాలని చెప్పేడు. అలాగే ఒక్కో జంతికను కూడా పావలాకే అమ్మాలని చెప్పేడు. సాయం కాలానికల్లా వాటన్నింటినీ అమ్ముకుని రావాలని చెప్పేడు. ఇద్దరికీ చెరో పావలా చేతుల్లో పెట్టి 'ఇది మీ కూలీ' అని చెప్పేడు.

సాయంత్రం అయ్యింది. ఆ ఇద్దరు కుర్రాళ్ళూ ఖాళీ డబ్బాలు ఊపుకుంటూ వచ్చేశారు. 'భేష్! అన్నీ అమ్మేశారన్నమాట. మరి అమ్మితే వచ్చిన డబ్బులేవి?' అనడిగేడు. వాళ్ళిద్దరూ షావుకారు చేతిలో చెరో పావలా పెట్టేరు. తెల్లబోయిన షావుకారు ఇదేమిటని నిలదీసేడు. వాళ్ళు చెప్పినదేమంటే, చేగోడీలవాడు జంతికలవాడికి ఓ పావలా ఇచ్చి ఒక జంతిక తిన్నాడు. జంతికలవాడు కూడా అదే విధంగా పావలా ఇచ్చి చేగోడీ తిన్నాడు. అలా ఆ రెండు పావలాలే ఇద్దరి చేతులూ మారుతూ వచ్చేయి. చివరికి రెండు డబ్బాలూ ఖాళీ అయిపోయేయి. వాళ్ళ లెక్క ప్రకారం సరుకు అమ్ముడుపోయింది. అమ్మితే వచ్చిన సొమ్ము జమ చేసేశారు.

ఇదీ కథ. అని ముగించేడు సుబ్బన్న మావ. నాకైతే ఏమీ అర్థం కాలేదన్నాను, అసలీ కథ ఎందుకు చెప్పావో బోధపడడం లేదన్నాను. అప్పుడు సుబ్బన్నమావ ఇలా వివరించాడు...

"ఆ కుర్రాళ్ళిద్దరూ అదానీ గ్రూపుకి సంబంధించిన డొల్ల కంపెనీలు. ఆ చేగోడీలు, జంతికలు అదానీ గ్రూపునకి బ్యాంకులు, ఎల్ఐసీ, ఇంకా ఇతర మదుపుదారులూ ఇచ్చిన రుణాలు. ప్రజాధనం ఆ చేగోడీలూ, జంతికల మాదిరిగానే స్వాహా అయిపోయింది. ఆ కుర్రాళ్ళిద్దరూ తిరిగి జమ చేసిన ఆ రెండు పావలాలే మిగిలాయి.

ఆ కుర్రాళ్ళిద్దరూ నిబంధనలను అనుసరించి నడుచుకున్నారా లేదా అన్నది ప్రశ్న. ఆ సంగతి ఎప్పటికి తేలుతుందన్నది ఇంకా పెద్ద ప్రశ్న. మాయం అయిపోయిన ప్రజా ధనం తిరిగి వెనక్కి రాదన్నది స్పష్టం. అది ఎప్పుడో అరిగిపోయింది. అదన్నమాట అదానీ వ్యవహారం."

"మరి కథలోని షావుకారు ఎవడు?" ఉండబట్టలేక అడిగేను.

"ఇంకెవరు? మన మోడీగారే" అన్నాడు సుబ్బన్న మావ.

"మరి ఇప్పుడా షావుకారు ఏం చేస్తాడు?" అనడిగేడు ఆలీ సాయిబు.

"ఇంకేం చేస్తాడయ్యా? మళ్ళా మరో రెండు డబ్బాలతో మరో రెండు తినుబండారాలు ప్రజాధనంతో తయారుచేసి అదానీ డొల్ల కంపెనీలకు సమర్పించుకుంటాడు."

మరి మనం ఏం చేయాలి? అని అడిగేరు ముక్త కంఠంతో శ్రోతలంతా.

"ఇంకేం చేస్తారయ్యా? దుకాణంలోని సరుకుని దోచిపెట్టే షావుకారుని తప్పించి సజావుగా వ్యాపారం చేసేవాడిని అక్కడ కూచోబెట్టాలి. అంతే. ఇది కూడా నన్నడగాలా?" అని సుబ్బన్న మావ లేచాడు.

- సుబ్రమణ్యం

మచ్చిక..!



ఓ నాలుగు మిగిలిన
మెతుకులను విదిల్చి..
ఇక నీ ప్రపంచమంతా
నా చెంతేనని శాసించడమే మచ్చిక..!
ఆదిమ మానవుడి స్వార్థపూరిత పుర్రె లోంచి
పుట్టుకొచ్చిన వ్యూహాత్మక కుట్రే అది..!

బొచ్చుకుక్కకి అంగీ తొడిగి
సంబురపడుతున్నాడు
ఆహా.. ఎంతటి దయార్ద్ర హృదయుడో
నరనరానా జీవకారుణ్యం
అనుకుంటాం... కానీ,
ఆ మచ్చిక వెనుక ప్రయోజనం
ఎవరికి తెలియదని
షాంపూలు వ్యాక్సిన్లు బొమ్మ బొమికెలు
అతని పరిరక్షణ కోసమే..!

కాలకృత్యాలు కాలెత్తడాలు
కనురెప్ప కదిలికలు
దాని ఇచ్ఛానుసారమనుకునేరు
వాడి ఆదేశానుగుణంగానే
ముందస్తు శిక్షణే కాదు
మూతికి శిక్కం కూడా మన ప్రమేయమే..!
అరచి ఛీ పెట్టి గింజుకున్నా...

గొలుసుకట్టు దాటి ఆవలిగట్టు
బంధు వర్గాన్ని ముట్టరాదు..!

గీసిన గిరి దాటి
అర ఇంచు స్వేచ్ఛ ఉండదు..!
ఒక్కసారి...
గొర్రెల మందలోనో, బర్రెల గుంపుతోనో
కలిసి జీవిస్తున్నట్టు
నిన్ను నువ్వు ఊహించుకో తేలిపోతుంది..!

నాకో సందిగ్ధం
మొదట వాటి ప్రపంచంలోకి మనం వెళ్ళామా,
మనం తప్ప వాటికి గతి లేదా
ఆలోచించండి..!?
విడ్డూరమంటే ఇదే
సాటి మనిషిని చీదరించుకుని
వీటిని ఆదరించడం వెనక ఆంతర్యం
ఎవరికి తెలియనిది.. ముమ్మాటికది
ముదిరిన స్వార్థ చింతనే..!

-నాంపల్లి సుజాత, 9848059893


ఈ గవర్నర్లు... కాషాయ విధేయులు!

నరేంద్ర మోడీ, అమిత్‌షాలకు సంబంధించినంత వరకు... విధేయులైన పార్టీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్‌లు, రిటైరైన, తమకు అనుకూలురైన అధికారులు, జనరల్స్ సమూహం నుండే గవర్నర్ల ఎంపిక ఉంటుంది. గత కొద్ది సంవత్సరాలుగా బీజేపీ యేతర పాలిత రాష్ట్రాలకు నియమించిన గవర్నర్లు అందరూ పాలక పార్టీ ఏజెంట్లుగా లేదా అంతకంటే అధ్వానంగా రాజకీయ అనుచరులుగా వ్యవహరించినవారే.

ఇటీవల భారత రాష్ట్రపతి చేపట్టిన ఆరుగురు కొత్త గవర్నర్ల నియామకం... గవర్నర్ పదవిని మోడీ ప్రభుత్వం ఎలా చూస్తున్నది? నిస్సిగ్గుగా దాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నది? అనే దానికి సంబంధించి అనేక విషయాలను తెలియచేసింది. పని లేకపోయినా ఆర్భాటానికి కొదవలేని గవర్నర్‌గిరీని రెండు మాసాల క్రితం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కట్టబెట్టి, ఆంధ్రప్రదేశ్‌కు పంపడం దీనికి ఒక చక్కటి ఉదాహరణ. 2019లో అయోధ్య వివాదం కేసులో ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చిన ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో జస్టిస్ నజీర్ కూడా ఒకరన్న విషయం మరచిపోరాదు. అందుకే, ఈ నియామకాన్ని 'క్విడ్ ప్రో కో' (నీకిది-నాకది)గా చూస్తున్నారు.

2014లో కేరళ గవర్నర్‌గా జస్టిస్ పి.సదాశివంను మోడీ ప్రభుత్వం నియమించినప్పుడే దాని కపట వైఖరి బయటపడింది. రిటైరైన భారత ప్రధాన న్యాయమూర్తి గవర్నర్‌గా అవతారమెత్తిన తొలి ఉదంతమది. ఈ చర్యను రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు తీవ్రంగా ఆక్షేపించారు. న్యాయ స్వాతంత్ర్యానికి వాటిల్లిన ముప్పుగా వారు అభివర్ణించారు.

ఇప్పుడు నియమితులైన మరో నలుగురు కూడా ఆర్ఎస్ఎస్-బీజేపీకి చెందినవారే. వారిలో ఎక్కువమంది బీజేపీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులే. వారికున్న అర్హత అంతా పాలక



పార్టీకి, ఆర్ఎస్ఎస్‌కు విధేయంగా ఉండడమే. గవర్నర్‌గా వారి విధులను ఎలా నిర్వర్తిస్తారన్నది పాలక పార్టీ పట్ల వారి ప్రభు భక్తే నిర్ణయిస్తుంది. ఈ నియమితుల్లో ఒకరు పాలక పార్టీ నేతలకు సాగిలపడి కృతజ్ఞతలు చెప్పుకోవడం ఇందుకు నిదర్శనం. తమిళనాడుకు చెందిన మాజీ బీజేపీ ఎంపి సి.పి.రాధాకృష్ణన్, రాష్ట్రపతికి హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పడమే కాదు, 'మన ప్రియతమ, అత్యంత గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోడీ, గౌరవనీయులైన హెూం మంత్రి అమిత్ షా"లకు కూడా కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేశారు. జార్ఖండ్ గవర్నర్‌గా తనను నియమించినందుకు ఆయన ఈ రీతిన కృతజ్ఞతలు తెలియచేసుకున్నారు. ఇలా సాగిలపడి కృతజ్ఞతలు తెలిపారంటేనే గవర్నర్‌గా ఆయన వ్యవహార శైలి ఎలా ఉండబోతుందో ఇట్టే తెలిసిపోతుంది.

నరేంద్ర మోడీ, అమిత్‌షాలకు సంబంధించినంత వరకు... విధేయులైన పార్టీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్‌లు, రిటైరైన, తమకు అనుకూలురైన అధికారులు, జనరల్స్ సమూహం నుండే గవర్నర్ల ఎంపిక ఉంటుంది. గత కొద్ది సంవత్సరాలుగా బీజేపీ యేతర పాలిత రాష్ట్రాలకు నియమించిన గవర్నర్లు అందరూ పాలక పార్టీ ఏజెంట్లుగా లేదా అంతకంటే అధ్వానంగా రాజకీయ అనుచరులుగా వ్యవహరించినవారే. ఈ గవర్నర్లు అందరూ రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను నానా ఇబ్బందులకు గురిచేశారు. ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదా పర్యవేక్షించడం అనే కర్తవ్యాలను తమకు తామే నిర్దేశించుకున్నారు. పంజాబ్ గవర్నర్ భన్వారీలాల్ పురోహిత్ ముఖ్యమంత్రి భగవత్ మాన్‌కు రాసిన లేఖ ఇటువంటి విపరీత వైఖరికి తాజా ఉదాహరణ. విదేశాలకు శిక్షణ కోసం పంపే స్కూళ్ళ ప్రిన్సిపాళ్ళను ఎంపిక చేసే క్రమాన్ని అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఇతర నిర్ణయాలను గవర్నర్ ఆ లేఖలో ప్రశ్నించారు.

బీజేపీ యేతర పాలనలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ గవర్నర్ల రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు స్వస్తి పలకాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం గవర్నర్ల చర్యలను సమర్థిస్తూ వారిని మరింతగా ఎగదోస్తున్నది. ఈ రాష్ట్రాలలో సమాఖ్య సూత్ర పరిరక్షణకు, గవర్నర్ల నిరంకుశ చర్యలకు చెక్ పెట్టడానికి ప్రజలను సమీకరించేందుకు ప్రచారోద్యమం చేపట్టాలి.

రాష్ట్ర శాసనసభనుద్దేశించి గవర్నర్ చేసే ప్రసంగంలో కొన్ని భాగాలను చదవడానికి తిరస్కరించడం దగ్గర నుండి సీనియర్ అధికారులను రప్పించుకుని వారికి హుకుంలు జారీ చేయడం, రాష్ట్రాల పాలక పార్టీల రాజకీయ వైఖరులను బహిరంగంగా విమర్శించడం, పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ఆమోద ముద్ర వేసేందుకు తిరస్కరించడం వరకు పలు చర్యల ద్వారా బీజేపీ నియమిత గవర్నర్లు అలంకార ప్రాయమైన ఈ పదవిని నిరంతరంగా దుర్వినియోగం చేస్తున్నారు.

బీజేపీ యేతర పాలనలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ గవర్నర్ల రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు స్వస్తి పలకాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తు న్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం గవర్నర్ల చర్య లను సమర్థిస్తూ వారిని మరింతగా ఎగదో స్తు న్నది. ఈ రాష్ట్రాలలో సమాఖ్య సూత్ర పరిరక్ష ణకు, గవర్నర్ల నిరంకుశ చర్యలకు చెక్ పెట్టడాని కి ప్రజలను సమీకరించేందుకు ప్రచారోద్యమం చేపట్టాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)





స్ఫూర్తి

జల సంరక్షణే ధ్యేయంగా

జల సంరక్షణే జగతికి రక్ష. జలం జీవజాతులకు ప్రాణం. జలమే అన్నిటికీ మూలాధారం. అందుకే ప్రాణాధారమైన జలాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలి. అలా జల సంరక్షణ కోసం అనునిత్యం కృషి చేస్తున్న వారిలో కల్పనా రమేష్ ముందున్నారు. ఆమె చేస్తున్న కృషి గురించి నేటి మానవిలో...

బెంగళూరులో జన్మించిన కల్పనా అక్కడే బీ.ఎం.ఎస్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఆర్కిటెక్చర్ పూర్తి చేసారు. పెండ్లి తర్వాత యు.ఎస్.ఎ.లో ఇంటీరియర్ డిజైనర్ డిప్లమా చేసిన ఆమె చాలా రకాలైన ఆర్ట్ కోర్సులు చేసారు. అక్కడ నుండి తిరిగి హైదరాబాద్ వచ్చిన తర్వాత జల వనరులను రక్షించడం, వాటి పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వర్తిసున్నారు. అందులో భాగంగా పౌరుల నైతిక బాధ్యతను పెంచడమే లక్ష్యంగా చేసుకుని "సేవ్ 10K బోర్లు", "లైవ్ ది లేక్స్", "బ్లూ హైదరాబాద్" వంటి ప్రముఖ కార్యక్రమాల ద్వారా 'జల సంరక్షణ ఛాంపియన్'గా నిలిచారు.

వాటర్ హీరోగా...

కల్పన ప్రయాణంలో తన భర్త రమేష్ పాత్ర ఎంతో ఉందని అంటున్నారు. మహిళాభ్యుదయంపై అవగాహన వున్న రమేష్ కల్పనని స్వతంత్రంగా ఉండేలా ప్రేరణ అందించారు. మొదట వారు స్థిరమైన ట్యాంకర్ రహిత ఇంటిని నిర్మించి, నీటిని నిల్వ చేయడంలో ఇతరులకు ఆదర్శంగా నిలబడ్డారు. భారతదేశ జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా "వాటర్ హీరో"గా గుర్తింపు పొందారు. ఎండాకాలంలో నీటి కొరకు టాంకర్లు, బోర్లపై ఆధారపడకుండా నీటి సంరక్షణ చేస్తూ సమాజానికి ఆదర్శ మహిళగా గుర్తింపు పొందారు. జల జీవన సమస్య తీర్చడానికి తనదైన శైలిలో మన ముందుకు వచ్చారు.

నీటి కొరత వల్ల

ప్రస్తుతం కల్పనా గచ్చిబౌలిలోని రోలింగ్ హిల్స్‌లో నివాసం ఉంటున్నారు. ఆ ఇల్లు పచ్చదనంతో హరితహారమై జలకళతో మెరిసిపోతుంది. పల్లెటూర్లలో కూడా నేడు కనబడని ఈ పచ్చదనం హైదరాబాద్ మహానగరానికి వచ్చేసినట్టుగా అనిపిస్తుంది ఆమె ఇంటిని చూస్తే. ఇల్లును నందనవనములా చేసి కాలనీ వాసుల దృష్టితో పాటు ప్రపంచాన్ని మొత్తం ఆకర్షించారు. జల సంరక్షణయే ధ్యేయంగా చక్కని ప్రణాళికను ఏర్పాటు చేసుకుని చుక్క చుక్కను ఒడిసిపట్టారు. మొదట్లో ఇంటీరియర్ డిజైనర్స్‌గా పని చేసిన ఆమె కుటుంబం యుఎస్ నుంచి తిరిగి వచ్చాక నీటి కొరతతో ఇబ్బంది పడింది. తప్పని పరిస్థితుల్లో వాటర్ ట్యాంకర్లపై ఆధారపడవలసి వచ్చింది. దీని పరిష్కారం కోసం ఏదో చేయాలనే తలంపుతో కార్యాచరణ చేపట్టారు.

సరికొత్తగా ఆలోచనతో

సొంత ఇంటిని నిర్మించుకున్నాక నీటి సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టేలా చర్యలు తీసుకున్నారు. నీటిని పొదుపు చేయాలనే ఆలోచనతో ఇంటి ఆవరణలోనే ముప్పై వేల లీటర్ల సామర్థ్యం ఉన్న సంపును తవ్వించారు. స్నానపు గదులలో వాడిన నీళ్లను, వంటగదిలో పాత్రలు శుభ్రం చేసిన నీళ్లను చెట్లకు మళ్లించేలా చేశారు. బిందు సేద్యానికి వాడే పరికరాలను ఏర్పాటు చేశారు. ఇలా నీరు వృథా కాకుండా చూశారు. పెద్ద సంపును తవ్వడం వల్ల బోర్‌లో నీటిమట్టం కూడా పెరిగింది. సరికొత్తగా ఆలోచించి విజయం సాధించారు.

వాన నీటిని తాగుతూ...

వానలతో నిండిన సంపులోని నీటిని తాగొచ్చా? అనే అనుమానం కల్పనకు వచ్చింది. సంపులో బొగ్గు, కంకర రాళ్లు, ఇసుకను వేశారు. అందులో నిల్వ ఉంచిన సంపులోని నీటిని పరీక్ష చేయించారు. ఇందులో లవణాలు ఖనిజాలు చాలా ఉన్నాయని తేలింది. మినరల్ వాటర్‌ని, నిల్వ ఉంచిన వాన నీటిని కూడా ల్యాబ్‌లో పరీక్ష చేయించారు. నిల్వ ఉంచిన వాన నీటిలో పి.హెచ్.సి లెవెల్ టీ.డి.యస్ విలువలు సురక్షితస్థాయిలో ఉన్నాయని తెలుసుకున్నారు. ఆ నీటిలో టాక్సిన్ అసలు లేదు. పిహెచ్ వాల్యూ 7 నుంచి 7.5 వరకు మాత్రమే ఉంది. ఆరోగ్యానికి కావాల్సినంత ఆల్కలైన్ ఉంది. దాంతో కుటుంబ సభ్యులు ఈ నీటిని తాగడం మొదలుపెట్టారు. ఆర్వో వాటర్ కన్నా ఈ పద్ధతిలో నిల్వ చేసే నీరే సురక్షితమని, దీంట్లో కాల్షియం కూడా ఉంటుందని తేలింది. వానాకాలంలో సంపు నిండిపోతే మిగిలిన నీటిని వాటర్ ట్యాంకులలో డంపు చేస్తున్నారు. ప్రతి కుటుంబం వర్షపు నీటిని ఇలా సంరక్షిస్తే నీటి కొరతే ఉండదని కల్పన అంటున్నారు.

అవగాహన కల్పిస్తూ...

వర్షపు నీటిని ఏ విధంగా సంరక్షించుకోవాలో, ఏ విధంగా నీటిని వృథా చేయకూడదో వంటి అంశాలపై పాఠశాలలో, కళాశాలలో ఆమె అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. "నేటి బాలలే రేపటి పౌరులు. అందుకే ముందుగా వారికి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌పై అవగాహన అవసరం. అప్పుడే వారు వారి కుటుంబానికి విషయాన్ని తెలియ చెపుతారు. నీరు భవిష్యత్తు తరాలకు అందాలంటే ముందుగా విద్యార్థులను చైతన్యం చేయడం ఎంతైనా అవసరం" అంటారు ఆమె. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం కూడాక చేస్తే బాగుంటుందని ఆమె భావిస్తున్నారు.

భావితరాలకు అవగాహన

జలమే జీవం, జలం లేకపోతే జీవం లేదు.



"మనం రోజూ వినియోగించే నీరు వృధాగా వెళ్లకుండా రీయూజ్ చేయడం లేదా భూగర్భంలోకి పంపించడాన్ని జీరో డిస్చార్జ్ అంటాం. దీనివల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ప్రతి ఒక్కరూ వినియోగించే నీటిని జీరో డిస్చార్జిగా మారిస్తే అర్బన్ త్రెడ్ అనేది ఉండదు. నీటి సంరక్షణ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల ఒక్కొక్క పాఠశాల, కళాశాలలో ఏడాది లోపల 21 లక్షల లీటర్ల శుభ్రమైన నీటిని కాపాడుకోవచ్చు. అంటే లీటరుకు రూపాయి చొప్పున లెక్క కట్టినా దాదాపు 21 లక్షల రూపాయలు మనం సేవ్ చేసినట్టు" అంటున్నారు కల్పన.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టినప్పుడే భావితరాలకు భవిష్యత్తు ఉంటుంది. నీటి పరిరక్షణ అవసరాన్ని భావి పౌరులైన విద్యార్థులు ప్రజలకు ఇప్పుడు అవగాహన కల్పిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం జై సూర్య ఫౌండేషన్ ఆర్థిక సహకారం. ప్రస్తుతం వర్షాధార ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉన్న కల్పనా వారి సహకారంతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రతి పాఠశాల భవనం పైకప్పు నుంచి వచ్చే వర్షపు నీరు ఏడాదికి దాదాపు పది లక్షల లీటర్లు, మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నుంచి వృధాగా పోయే 12 లక్షల లీటర్ల నీటిని ఆదా చేసేలా పాఠశాలల్లో ఇంకుడు గుంతలు నిర్మించడానికి తోడ్పాటు ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో నీటి యాజమాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నీటి ప్రాధాన్యత గురించి భవిష్యత్తు తరాలకు వివరిస్తున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని పురాతన భారం బావి (మెట్ల బావి) ప్రస్తుతం ఓపెన్ అక్వేరియాన్ని తలపిస్తోంది. పిచ్చి మొక్కలు, తుప్పలతో నిండిన ఈ బావిని బతుకమ్మ సంబరాల సమయంలో కల్పన చొరవ వల్ల జిల్లా యంత్రాంగం శుభ్రం చేయించింది. 365 రోజులు ఊట నీటితో కళకళలాడే ఈ బావిలోని నీరు నాచు పట్టకుండా, దుర్వాసన రాకుండా అందులో చేప పిల్లలను వదిలారు. సాయంకాలం సెలవు దినాల్లో ఈ బావిని చూసేందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందటే దీని వెనుక ఆమె కృషి మరువలేనిది.

బ్లూ హైదరాబాద్ లక్ష్యంగా...

అందరూ ఉపయోగించే ప్రాంతాల్లో రెయిన్ హార్వెస్టింగ్ కొరకు నలభై ఇంజక్షన్ బోర్లు ఏర్పాటు చేయించారు. మన చెరువులు మనమే కాపాడుకోవాలన్న సంకల్పంతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా నిలదొక్కుకొని తనదైన రీతిలో ముందుకు సాగుతున్నారు. కోవిడ్ సమయంలో కొండాపూర్ ఏరియాలో చిన్న పిల్లలకు పాలు అందించారు. అప్పుడే అక్కడ ఒక పెద్ద బావిని గమనించి ప్రభుత్వాన్ని సంప్రదించి, పర్మిషన్ తీసుకుని శుభ్రం చేయించారు. దీనివల్ల మూడున్నర లక్షల లీటర్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చేశారు. హైదరాబాద్ సిటీని బ్లూ హైదరాబాద్‌గా చేయాలన్నది కల్పన లక్ష్యం. హైదరాబాద్ నగరంలో కూడా 40 ఇంజక్షన్ బోర్లు వేయించారు. కొండాపూర్‌లోని కుడికుంట సరస్సు, గచ్చిబౌలిలోని మెట్ల బావి, బన్సీలాల్‌పేటలోని 17వ శతాబ్దపు చారిత్రాత్మక మెట్ల బావితో సహా రాష్ట్రంలో అనేక బావులు, మెట్ల బావులు, ఇతర నీటి నిర్మాణాలను ప్రభుత్వ సహాయంతో పునరుద్ధరించారు. మార్చి 2021లో మహిళా దినోత్సవం సందర్భంగా ఏడుగురు మహిళా సాధకుల్లో ఒకరిగా కల్పనా ఎంపికయ్యారు. ఒక క్రమ పద్ధతిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ చేయడంలో ప్రథమ స్థానంలో కల్పన ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. "బ్లూ హైదరాబాద్" చేయడమే కల్పన గారు లక్ష్యంగా ఎంచుకున్నారు. జల శక్తి మినిస్ట్రీ వాళ్ళు కూడా వాళ్ళ పోర్టల్‌లో బ్లూ హైదరాబాద్‌ను లాంచ్ చేశారు.

ఆదర్శ మహిళగా...

ప్రధానమంత్రి మహిళా దినోత్సవం(2021) సందర్భంగా సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఉత్తమ మహిళలను ఏడుగురిని ఎంపిక చేశారు. వారిలో కల్పన ఉండడం ఎంతో గర్వకారణం. వారి నిస్వార్థతకు గుర్తుగా, సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే వారిని ప్రోత్సహించడం కొరకే వారి ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్ ప్రకారం కల్పనకు ఈ అవార్డ్ ఇచ్చారు. ఇది మహిళా విజయంగా మనం భావించవచ్చు. ఇప్పటి వరకు యచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ నుండి ఇరవై లక్షల సహాయం ద్వారా 20 ఇంజక్షన్స్ బోర్లను వేయించారు.

ప్రతిష్టాత్మక అవార్డులు

జల మంత్రిత్వ శాఖ ద్వారా వాటర్ హీరోస్, SCSC అవార్డులు, HMA ఉమెన్, ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2021, HYSEA అవార్డు వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. అలాగే కల్పనకు IIID ప్రాంతీయ (హైదరాబాద్) చాప్టర్ ద్వారా నీటి సంరక్షణ పట్ల నిబద్ధత లభించింది. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ నుండి వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2021-22లో అందుకున్నారు. ఇండియా విజన్ 2040 అండ్ బియాండ్ నుండి గౌరవం అందుకున్నారు. కేంద్ర జల మంత్రిత్వ శాఖ నుండి 'సాంప్రదాయ నీటి పెంపక స్థిరమైన పునరుజ్జీవనం' కోసం బన్సీలాల్‌పేట పునరుద్ధరణకు అందించిన బిగ్ 5 నిర్మాణ అవార్డు కూడా అందుకున్నారు.



నీటితో నింపాలని

రెయిన్ వాటర్ ప్రాజెక్ట్ సహ వ్యవస్థాపకుడు సాహిల్ సోలంకి సహకారంతో తను అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు ఆమె. హైదరాబాద్ నగరం అంతటా సామాజిక ప్రభావ కార్యకలాపాలు చేయాలనే ఉద్దేశ్యంతో నడిచే "సహి" సొసైటీతో కలిసి పని చేస్తున్నారు. కుడుకుంటలేక్‌లో 100 టన్నుల ప్లాస్టిక్‌ను తొలగించారు. దీనిలో 15వేల మంది ప్రజలు కలిసి వచ్చారు. 1,86,000 వేల లీటర్ల మురుగునీటిని రీ డైరెక్ట్ చేశారు. మూడు పాఠశాలలోని నీటిని సానుకూలంగా చేశారు. 1000పైగా కుటుంబాలు వారి బోర్‌లను పునరుద్ధరించుకునేలా చేశారు. మొత్తం మీద 25 కోట్ల లీటర్ల నీటిని ఆమె సేవ్ చేశారు. ట్రిబుల్ ఐటీ కేనోస్ వారి సహాయంతో హైదరాబాదును 98 వాటర్ షెడ్‌గా డివైడ్ చేశారు. ప్రతి బ్లాక్ లోను అక్కడ నివసించే జనం సాయంతో బోరుబావులు, చెరువులు, కుంటలు ఏమన్నా ఉన్నాయేమో తెలుసుకొని అవి శుభ్రపరిచేందుకు సంకల్పించారు. ప్రతి బ్లాక్ నీటితో నింపాలని వారి ఆకాంక్ష. కల్పనా చేస్తున్న కృషి ఎంతోమందికి ఆదర్శం కావాలని, ప్రతి ఒక్కరు జల సంరక్షణ చేస్తూ నీటి చుక్కలను ఒడిసి పట్టుకొని, నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలని కోరుకుందాం.

- బండారు సునీత

మోడీపై వ్యాఖ్యలు చేశారని

- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా అరెస్టు... ఉద్రిక్తత
- రన్‌వేపై బైటాయించిన కార్యకర్తలు..

బెయిల్ మంజూరు



న్యూఢిల్లీ : మోడీపై వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై. కాంగ్రెస్ సీనియర్ నేత, అధికార ప్రతినిధి పవన్ ఖేరాను రాయ్‌పూర్ వెళ్లకుండా ఢిల్లీ విమానాశ్రయ అధికారులు గురువారం అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన కాంగ్రెస్ కార్యకర్తలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రన్‌వేపై విమానం పక్కనే బైటాయించారు. బోర్డింగ్ పాస్ సహా అన్ని పత్రాలు ఉన్నప్పటికీ... పవన్‌ఖేరాతో పాటు పార్టీ నేతలను విమానం ఎక్కిన కాసేపటికే ఇండిగో విమానం నుంచి బలవంతంగా దింపేశారు. వీరంతా రాయ్‌పూర్‌లో జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసీసీ) సమావేశానికి హాజరయ్యేందుకు బయలుదేరారు. పవన్ ఖేరాను అరెస్ట్ చేసేందుకు అసోం పోలీసులు విమానాశ్రయానికి చేరుకున్నట్టు సమాచారం. ప్రధాని మోడీని అవమానించారంటూ ఓ బీజేపీ నేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్‌ఖేరాపై ఎఫ్ఐఆర్ నమోదైనట్టు పోలీసు అధికారులు తెలిపారు.

ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను అడ్డుకున్నట్టు ఇండిగో ఎయిర్‌లైన్స్‌కి చెందిన వర్గాలు తెలిపాయి. పోలీసులు వచ్చారని, లగేజీ సమస్య ఉన్నదని అన్నారనీ, డిప్యూటీ కమిషనర్ మిమ్మల్ని కలుస్తారని చెప్పారని పవన్ ఖేరా పేర్కొన్నారు. అయితే అరెస్ట్ వారెంట్ లేనప్పటికీ పవన్‌ఖేరాను విమానం నుంచి దింపేశారని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏఐసీసీ సమావేశానికి రాకుండా అడ్డుకునేందుకు పవన్ ఖేరాను విమానం నుంచి బలవంతంగా దింపేందుకు మోడీ ప్రభుత్వం గూండాల్లా వ్యవహరించిందని మరో కాంగ్రెస్ నేత కె.సి. వేణుగోపాల్ మండిపడ్డారు. వారిపై ఎఫ్ఐఆర్‌లను ఉపయోగించడం సిగ్గుచేటని, ఆయోదయోగ్యం కాని చర్య అని అన్నారు. పార్టీ పవన్‌ఖేరాకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. కాగా ఈ ఘటనలో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. బెయిల్ మంజూరుతో ఖేరా విడుదల కానున్నారు..

పంచాయతీ కార్మికుల్లో 80 శాతం దళితులే..

నవతెలంగాణ-మంచాల

గ్రామ పంచాయతీ కార్మికుల్లో 80శాతం మంది దళితులే ఉన్నారని, వారికి కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో కొనసాగింది. ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు నుంచి మంచాల మండలం చిత్తాపూర్ మీదుగా అరుట్ల చేరుకుంది. అరుట్ల నుంచి జపాలకు చేరుకుంది. వీరికి పంచాయతీ కార్మికులు స్వాగతం పలికారు. అరుట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్కైలాబ్ బాబు మాట్లాడారు.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. జీవో నంబర్ 60 ప్రకారం పారిశుధ్య కార్మికులకు, బిల్ కలెక్టర్లకు వేతనాలు పెంచాలని కోరారు. జీవో నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1981 నుంచి పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల జీవితాల్లో ఇప్పటికీ మార్పు



రాలేదన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేల వేతనాలు పెంచింది కానీ పంచాయతీ కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు.

కరోనా సమయంలో పంచాయతీ కార్మికులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేశారని గుర్తు చేశారు. కార్మికులకు ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాడుతామన్నారు. పాదయాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు, వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సామెల్, ఎం.ప్రకాష్ కరత్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, జిల్లా ఉపాధ్యక్షులు నాగిళ్ల శ్యామ్‌సుందర్, సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శి గడ్డం యాదగిరి, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల యాదయ్య, కాళ్ళ జంగయ్య, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఎన్ఈపీ పై ప్రజాభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ : కోవిడ్ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎవ్వరినీ సంప్రదించకుండా విడుదల చేసిన జాతీయ విద్యా విధానానికి (ఎన్ఈపీ) ప్రత్యామ్నాయ ముసాయిదా విధానాన్ని ఎస్ఎఫ్ఐ విడుదల చేసింది. గురువారం నాడిక్కడ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నేతలు అన్ని వర్గాల విద్యార్థులతో కూడిన ముసాయిదా విధానాన్ని విడుదల చేశారు. మార్చి 31 వరకు ఈ విధానానికి ఎవరైనా సవరణలు, చేర్పులు సూచించవచ్చుని ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ అన్నారు. అజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తుంటే..దానికి బదులుగా ఎస్ఎఫ్ఐ జ్ఞాన ఉత్పత్తి విధానాన్ని సమర్థిస్తుందని అన్నారు. ఆరు నుంచి 18 ఏండ్ల వరకు ఉచిత, నిర్బంధ పాఠశాల విద్యను అమలు చేయడం, మాతృభాషలో పాఠశాల విద్య, పిల్లల అభిరుచులను ముందుగానే గుర్తించడం ఈ విధానంలో భాగమని అన్నారు. వికలాంగ విద్యార్థులు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీ విద్యార్థులు ప్రత్యామ్నాయ విధానంలో ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నారని తెలిపారు.

సర్వశిక్షా అభియాన్, ట్యూషన్ ఫీజులు, స్టైఫండ్‌ల సార్వత్రికీకరణ, డిజిటల్ విద్యలో అసమానతలను తొలగించడం, లింగ సమానత్వం, ఉన్నత విద్య డ్రాపౌట్‌లను తగ్గించడం, ప్లేస్‌మెంట్ సెల్‌ల ఏర్పాటు మొదలైన వాటిని సాధికారపర్చడం, చివరి వరకు విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ వాదిస్తోందని అన్నారు. అదే సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా అన్ని అంశాల్లో ఎస్ఎఫ్ఐ ప్రజాభిప్రాయ సేకరణను కూడా నిర్వహించనున్నదని పేర్కొన్నారు. భగత్ సింగ్ బలిదానం రోజున 'సఫ్రత్ కో హరాయేంగే, ఇంక్విలాబ్ లాయేంగే' అంటూ నినాదాలు చేస్తూ ఆర్ఎస్ఎస్ కుట్రను బట్టబయలు చేసేలా ప్రచారం జరుగుతోందని తెలిపారు. అన్ని క్యాంపస్‌లలో విద్యార్థి సంఘాల ఎన్నికలు, విద్యార్థులకు రాయితీలు కల్పించాలనే డిమాండ్లతో ఆందోళనలు కూడా ప్రారంభిస్తామన్నారు. అలాగే ఉత్తరాఖండ్ జోషిమఠ్ నిర్వాసితులకు సేకరించిన వస్తువులను త్వరలో అందజేస్తామని తెలియజేశారు. మయూక్ బిస్వాస్‌తో పాటు జేఎన్ యూ విద్యార్థి సంఘ అధ్యక్షురాలు ఐషీఘోష్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణన్, సహాయ కార్యదర్శులు ఆదర్శ్ ఎం సాజి, దినిత్ దండే కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

విదేశాల్లో డొల్ల కంపెనీలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రచురించింది. ఈ కథనం ప్రకారం.. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, దుబాయ్‌లలో నమోదైన ఏడు జాబితా చేయని సంస్థలు ఉన్నాయని గతేడాది ఆగస్టులో అదానీ గ్రూపుతో పాటు బ్యాంకులు బయటపెట్టిన కీలక పత్రాల్లో పేర్కొనబడ్డాయి. ఆ సంస్థలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయి. అయితే, ఈ ఏడు సంస్థల అంతిమ లబ్దిదారుని పేరు గ్రూపు ఛైర్మెన్ గౌతమ్ అదానీగా జాబితా చేయబడి లేదు. ఫైలింగ్‌లలో మాత్రం లాభాదాయకమైన యజమానులు అతని అన్నయ్య వినోద్, వినోద్ భార్య రంజన్‌బెన్ అని పేర్కొనబడింది.

వినోద్ కొన్నేండ్లుగా దుబాయ్‌లో పని చేశారు. ఆయనకు సంబంధించిన కొన్ని ఫైలింగ్‌లలో సైప్రియట్ జాతీయుడిగా పేర్కొనబడ్డారు. ముఖ్యంగా అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అంతర్జాతీయంగా వినోద్ పేరు బహిర్గతమైంది. మారిషస్, సైప్రస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, అనేక కరేబియన్ దీవులలో వీరికి సంబంధించి కొన్ని సంస్థలు గుర్తించబడ్డాయి. వినోద్ అదానీ పలువురు సన్నిహితులు, సహచరుల ద్వారా ఆఫ్‌షోర్ షెల్ కంపెనీలను నిర్వహిస్తున్నాడు అని తెలిసింది. ఈ సంస్థలు రహస్యంగా అదానీతో లావాదేవీలు జరుపుతాయి అని హిండెన్‌బర్గ్ పేర్కొన్నది. అయితే అదానీ గ్రూపునకు సంబంధించి సిమెంట్ సముపార్జన వివరాలను మాత్రం లోతుగా పరిశోధించాల్సి ఉన్నది. ఈ ఆరోపణలపై అదానీ గ్రూపు స్పందించింది. వినోద్ అదానీ ఏ లిస్టెండ్ కంపెనీలు కానీ, వాటి అనుబంధ సంస్థల్లో కానీ నిర్వాహక పదవిని కలిగి లేరు అని వివరించింది. రోజువారీ వ్యవహారాల్లో ఎలాంటి పాత్రనూ కలిగి ఉండరు అని పేర్కొన్నది. అదానీ గ్రూపులో అతిపెద్ద సముపార్జనకు సంబంధించి వారి పేర్లు కనిపించడం చర్చకు దారి తీసింది. డొల్ల కంపెనీలే కాకుండా వాటిలో కుటుంబ సభ్యుల పేర్లను వాడుకొని అదానీ సాగించిన వ్యాపార గుట్టు బయటపడుతున్నదని మార్కెట్ నిపుణులు, విశ్లేషకులు అన్నారు.వినోద్ అదానీ ఎలాంటి అధికారిక పదవులను కలిగి ఉండకపోయినా, రోజువారీ కార్యకలాపాల్లో పాల్గొననప్పటికీ.. అదానీ గ్రూపు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి నిధుల సేకరణ, వ్యూహాత్మక దిశను రచించడంలో ఆయన కీలక సంధానకర్త అని దేశంలో తీవ్ర చర్చకు దారి తీసిన అదానీ గ్రూపు అంశంపై నిపుణుడు ఒకరు తెలిపారు. వినోద్ తన విషయాలను ఎక్కువ బయటకు రానీయకుండా చూసుకుంటాడనీ, కుటుంబ సభ్యులతో మాత్రమే నేరుగా వ్యవహరిస్తాడు అని చెప్పారు.బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి భారీ రుణాల సాయం, ప్రభుత్వ ప్రాజెక్టులను దక్కించుకోవడం, విదేశాల్లో రుణ ఎగవేతదారులకు ఆశ్రయం కల్పించే దేశాల్లో డొల్ల కంపెనీల ఏర్పాటు.. వీటన్నిటికి మించి మోడీ సర్కారు నుంచి అందిన అండదండలు అదానీ వ్యాపార సామ్రాజ్య విస్తరణకు చాలా దోహదం చేశాయని మార్కెట్ నిపుణులు అన్నారు. హిండెన్‌బర్గ్ పరిశోధిక నివేదిక నేపథ్యంలో విదేశాల్లో ఉన్న అదానీ గ్రూపునకు చెందిన డొల్ల కంపెనీలు, వ్యాపార భాగస్వాములపై దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. భారత్‌లో అదానీ గ్రూపు వంటి వ్యాపార సామ్రాజ్యాల్లో కుటుంబ సభ్యుల పాత్ర.. బ్యాంకులు, పెట్టుబడిదారులకు తలనొప్పిగా మారిందని చెప్పారు. వారు ఎవరితో వ్యాపారం చేస్తున్నారో, డబ్బు ఎక్కడికి ప్రవహిస్తున్నదో పూర్తిగా తెలుసుకోవడం కష్టతరమవుతున్నదని చెప్పారు. లిస్టెడ్ అదానీ గ్రూపు కంపెనీలలో తన షేర్ హోల్డింగ్‌ల ద్వారా ఒక బిలియనీర్ అని, సైప్రస్‌లో ఒక ఫైలింగ్‌లో ఆయన వయసు 74 ఏండ్లుగా అందులో పేర్కొనబడి ఉన్నది. అదానీ గ్రూపు అంటే వినోద్, గౌతమ్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న మరో సోదరుడు రాజేశ్, అలాగే ఫ్యామిలీ ట్రస్టు వంటి ఇతర సంస్థలు అని అర్థం చేసుకోవాలని అదానీ అంశంపై అవగాహన కలిగి ఉన్న నిపుణులు అన్నారు. అనేక రుణ దాఖలాల్లో వినోద్‌ను కీలక వ్యక్తిగా చేర్చారు అని చెప్పారు. అన్ని విదేశీ లావాదేవీలను వినోద్ దగ్గరుండి పర్యవేక్షిస్తారు.. కాని ఆయన గురించి నాకు చాలా తక్కువ తెలుసు అని ఆన్.ఎన్. భాస్కర్ (గౌతమ్ అదానీపై కొత్త బయోగ్రఫీ రచయిత) అన్నారు.

అడవుల్లో అగ్గి

(మొదటిపేజీ తరువాయి)

బొకారో వంటి జిల్లాలు సెంట్రల్ జార్ఖండ్ ప్రాంతంలోకి వస్తాయి, ఇక్కడ బొగ్గు మైనింగ్ ప్రబలంగా ఉన్నది . ఇది ఏనుగులకు హాని కలిగిస్తుంది." అని వివరించారు. పాలమూలో ఉన్న శ్రీవాస్తవ మాట్లాడుతూ, "నియంత్రణ లేని మైనింగ్ కార్యకలాపాల కారణంగానే మా ఏనుగులు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు చేరుకుంటున్నాయి." అని పేర్కొన్నారు. కానీ ఇపుడు అన్ని రాష్ట్రాల్లోనూ మైనింగ్ కు పాల్పడుతుండటం తో..జంతువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.ప్రాజెక్ట్ ఎలిఫెంట్ యొక్క 15వ స్టీరింగ్ కమిటీ(నవంబర్ 22, 2018) ఒక నివేదికను తయారుచేసింది. ఏనుగును సంరక్షించటానికి రాష్ట్రాలు కారిడార్‌ల ఏర్పాటు గురించి తెలియజేయాలనీ, పర్యావరణ (రక్షణ) చట్టం 1986 ప్రకారం పర్యావరణ సెన్సిటివ్ జోన్‌ల హోదాను లేదా కమ్యూనిటీ రిజర్వ్‌గా ఇవ్వాలని కోరింది. 1972 వన్యప్రాణుల (రక్షణ) చట్టం ప్రకారం.వైల్డ్ లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా భారతదేశంలో ఇటువంటి 101 ఏనుగు కారిడార్లను మ్యాప్ చేసింది.కానీ ప్రయోజనం శూన్యమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.పచ్చటి అడవులు ఉష్ణోగ్రతల కారణంగా తగలబడుతున్నవి కొన్నైతే.. అడ్డదిడ్డమైన అక్రమమైనింగ్ వల్ల కార్పొరేట్ల చేతుల్లో కాలి బూడిదవుతున్నవే అనేకం ఉన్నాయి ఇటీవల కేంద్రం కార్పొరేట్లకు నిర్ణయం తీసుకున్నది. దీంతో వందలు కాదు వేల ఎకరాల్లో చిచ్చు పెడుతున్నారని పర్యావరణవేత్తలు అభిప్రాయపడు తున్నారు. ఇదే తీరున అడవులను నరకడం, దహించడం లాంటివి కొనసాగితే.....పర్యావరణానికే కాదు మానవ మనుగడకే ప్రమాదమనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.చివరికి అడవులను కోల్పోతే భవిష్యత్తులో జంతువులను బోన్లలోనో..లేక జూలలోనే చూసుకునే పరిస్థితులు దాపురించవచ్చు.

డీఎంఈ తీరుపై నేడు ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త నిరసనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో దారవత్ ప్రీతిపై జరిగిన ర్యాగింగ్ ఘటనపై వైద్య విద్య సంచాలకులు (డీఎంఈ) రమేష్‌రెడ్డి స్పందించిన తీరును వ్యతిరేకిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. ర్యాగింగ్ జరగలేదంటూ ఆయన ప్రకటించడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తప్పుపట్టారు. ప్రీతికి న్యాయం చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఐదేండ్లు నిండితే ఒకటో తరగతిలో చేర్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తరగతిలో చేర్చుకుంటున్నామని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల్లో కూడా అది ఉందని పేర్కొన్నారు. ఈ విధానం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్నదని తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాల్లో ఎలాంటి హెచ్చుతగ్గుల్లేవని పేర్కొన్నారు. 15 ఏండ్లు పూర్తయ్యే నాటికి విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణులవుతారని వివరించారు. అందువల్ల రాష్ట్రంలో ఒకటో తరగతిలో చేరేందుకు ఆరేండ్లు నిండాలనే నిబంధన అవసరం లేదని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్య కూడా రెండేండ్లు సరిపోతుందని సూచించారు. మూడేండ్లు నిండిన తర్వాత నాలుగో ఏడాది, ఐదో ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తవుతుందని వివరించారు. ఈ రెండేండ్లలో విద్యార్థికి అవసరమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. కానీ నూతన విద్యావిధానంలో మూడేండ్లు ప్రాథమిక విద్య అంటూ ప్రకటించిందని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో మూడేండ్ల పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేస్తున్న వారికి ఇది చట్టబద్ధత కల్పించే దానిలో భాగమేనని విమర్శించారు. హైదరాబాద్‌లో పూర్వ ప్రాథమిక విద్యకే ఏడాది ఫీజు రూ.లక్షకుపైగా వసూలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు లేకపోవడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అవసరమైన వసతుల్లేకపోవడం వల్ల 80 శాతానికిపైగా మూడేండ్లు నిండిన బాల, బాలికలను వారి తల్లిదండ్రులు ప్రయివేటు విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారని వివరించారు. ఫీజుల భారం భరించలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

ఆశా వర్కర్లు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ షాహీన్ నగర్‌లో ఆశ వర్కర్లు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడడంతో పలువురు ఆశ వర్కర్లకు గాయాలయ్యాయి. దాంతో వారిని ఆస్పత్రికి తరలించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు విధి నిర్వహణలో భాగంగా ఆటోలు వెళ్తుండగా షాహీన్‌నగర్ కాలనీ సమీపంలో ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న పలువురు ఆశా వర్కర్లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే గాయపడిన వారిని ఆరోగ్య కేంద్రం వైద్యులు పట్టించుకోవడం లేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు.

యాదాద్రిని సందర్శించిన 'ఉప్పల' దంపతులు



నవతెలంగాణ-నాగోల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రిలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, స్వప్న దంపతులు సకుటుంబ సమేతంగా దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు సాంప్రదాయ పద్దతుల్లో వారికి ఆశీర్వచనం అందించారు.

అక్రమంగా అల్ప్రాజోలం విక్రయాలు

- 15 మంది డీలర్లు, విక్రయదారులు అరెస్టు
- 15.2 కిలోల అల్ప్రాజోలం, 116 కిలోల కోడైన్‌ఫాస్పేట్ టానిక్‌ల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అక్రమంగా అల్ప్రాజోలం మత్తు గోలీలు, కోడైన్ ఫాస్పేట్ దగ్గు టానిక్‌లను విక్రయిస్తున్న డీలర్లు, సప్లయ్‌దారులపై హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-ఎన్ఈడబ్ల్యూ), మలక్‌పేట్, కుల్సుంపురా పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి అరెస్టు చేశారు. నిందితుల నుంచి 15.2కిలోల అల్ప్రాజోలం మందులు, 116 కిలోల కోడైన్‌ఫాస్పేట్ టానిక్‌లతోపాటు నాలుగు సెల్‌ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు రూ. 40 లక్షలుంటుందని పోలీసులు తెలిపారు. గురువారం డీసీపీ చక్రవర్తి తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానాకు చెందిన పవన్ అగర్వాల్ సులువుగా డబ్బులు సంపాదించాలని మత్తు కలిగిన అల్ప్రాజోలం గోలీలు, కోడైన్‌ఫాస్పేట్ టానిక్‌లను అక్రమంగా సరఫరా చేయడం ప్రారంభించాడు. సులువుగా డబ్బులు వస్తుండడంతో దేశవ్యాప్తంగా అక్రమవ్యాపారాన్ని విస్తరించాలని నిర్ణయించుకున్న నిందితుడు ఏజెంట్లను, డీలర్లను, సప్లయ్ దారులను ఎంచుకున్నాడు. వారి సహాయంతో కాచిగూడకు చెందిన జీ.పూర్ణ చందర్, మీర్‌పేట్‌కు చెందిన ఎం.మల్లేష్‌తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలల్లో ఫార్మాస్యూటికల్స్, మెడికల్ షాపుల నిర్వాహకులతో చేతులు కలిపాడు. నాంపల్లి, మెహిదీపట్నం, మలక్‌పేట్, కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా అల్ప్రాజోలం గోలీలు, దగ్గు టానిక్ కోడైన్‌ఫాస్పేట్‌ను సరఫరా చేస్తున్నారు. వాటిని ఉపయోగిస్తున్న కొందరు మత్తుకు బానిసలుగా మారుతున్నారు. సమాచారం అందుకుని వారిపై దాడులు నిర్వహించినట్టు డీసీపీ తెలిపారు.

దేశంలోనే తొలిసారిగా

అవయవదానం కోసం వాహనాన్ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన అవయవ దానం వాహనాన్ని మంత్రి కేటీఆర్ ఆయన కార్యాలయం వద్ద గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవయవ దానం కార్యక్రమం ప్రథమ ఉద్దేశం మనం మన అవయవాలను దానం చేస్తే ఏడుగురి ప్రాణాలు నిలబెట్టవచ్చు అన్నారు. మనకు ఇచ్చిన అవకాశం ఇతరుల ప్రాణాలను కాపాడితే మన వారిని వారిలో చూసుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు అవయవ దానం చేయాలని కోరారు.ఆర్గాన్ డొనేషన్ అనేది రెండు రకాలుగా చేయొచ్చు అని ఒకటి బ్రెయిన్ డెడ్ కేసులో కుటుంబ సభ్యుల అనుమతితో, రెండోది వ్యక్తి చనిపోయాక అతని కండ్లు, రెటీనా అనేవి కుడా డొనేట్ చేయొచ్చు అన్నారు. ఇంతకు ముందు కూడా జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వార 400 మంది దాతలు ముందుకు వచ్చి వారి అవయవాలు ఇవ్వడానికి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధ్వర్యంలో గతంలో జరిగిందని అన్నారు. ఆ స్ఫూర్తితో ఇంకా ఎక్కువ మంది దాతలు ముందుకు రావాలని దేశంలోనే తొలిసారిగా ఇంటి వద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగ వాహనాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. వాహనంలో ఒక స్క్రీన్ ఏర్పాటు చేశారు. అందులో ప్రజలకి అర్థమయ్యేలా అవయవదానం గురించి ఉన్న సందేహాలపై అవగాహన కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రావినుతుల రమాకాంత్, చల్లారామ్ కళ్యాణ్, స్వప్నరెడ్డి, చపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో దోమల నివారణకు యాక్షన్ ప్లాన్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, నువన్ స్ప్రే, చెరువుల్లో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి, వీధుల్లో స్ప్రేయింగ్ మిషన్లతో పిచికారీ చేసి దోమలవద్ధికై నియంత్రణ చర్యలు చేపట్టారు. అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, డెంగ్యూ, మలేరియా వ్యాధులకు దోమలే కారణమని, వీటి వృద్ధిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అధికారులు పేర్కొన్నారు. రాత్రి సమయాల్లో దోమల నివారణకు వీధివీధిన ఆటోల ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్టు తెలిపారు. మురుగుకాల్వలు, నాలాల్లో సానిటేషన్ సిబ్బంది పూడికతీత చేపట్టారు. చెరువులలో పేరుకు పోయిన గుర్రపు డెక్క వల్ల దోమల బెడద పెరుగుతున్నందును దానిని ఎప్పటికప్పుడు ఆధునిక యంత్ర పరికరాలతో తొలగిస్తున్నామన్నామని సానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకి తెలిపారు. దోమలు వద్ధి చెందకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని సూచించారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు నీటి పాత్రలు, చెట్ల ఆకులు, కిటికీల సన్‌షేడ్‌లు, టైర్లు, ఇతర డంప్ చేయబడిన కంటైనర్లు, మెటీరియల్స్, స్తబ్బుగా ఉన్న డ్రైన్ పాయింట్లు, కూలర్లలో నిల్వ ఉన్న నీళ్ళు,తడి ప్రాంతాలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, ఇతర డంప్ లలో నీరు తీసివేయడంతో పాటు నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్రంలో స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు బాలేశ్ చారి రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భగాయత్‌లో ఐదు ఎకరాల స్థలాన్ని ఇచ్చినందుకు కేటీఆర్‌కు స్వర్ణ కారుల సంఘం నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలేష చారి మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల వేధింపులు భరించలేక స్వర్ణకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దొంగ బంగారం విషయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తెలిపారు .అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు బాలేష్ చారి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వరోజు తెలిపారు. రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవచారి, సెక్రటరీ స్వామిచారి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణా చారి,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్వర్ణ కారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పరితపించిన సంత్ గాడ్గే బాబా

- టూరిజం చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ-నాగోల్

విద్య ద్వారానే అణగారిన వర్గాలు సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని గుడికి బదులుగా బడిలో ఆధ్యాత్మికతను వెతికి విద్యాలయాలను స్థాపించి సామాజిక న్యాయం కోసం పరితపించిన విప్లవకారుడు మహోన్నత వ్యక్తి సంత్ గాడ్గే బాబా అని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మెన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. గురువారం నాగోల్ డివిజన్‌లోని సాయి నగర్‌లో రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన సంత్ గాడ్గే బాబా 147వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందే 151 విద్యాలయాలను స్థాపించారని ,సామాజిక ఉద్యమ కారుడని, బ్రిటిష్ కాలంలోనే గ్రామాల పరిశుభ్రత కోసం తపించిన త్యాగజీవని అని కొనియాడారు. అనేక సామాజిక రుగ్మతలను ఎదుర్కొని ప్రజలను చైతన్యం చేయడం కోసం తన జీవితాంతం పాటు పడ్డాడని పేర్కొన్నారు. మహోన్నత శిఖరాలను అధిరోహించిన సంత్ గాడ్గే బాబా నాటి నుంచి నేటి తరం వరకు గల వారికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు .అదే విధంగా కాసేపు చీపుర్లతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి రోడ్లను. శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఊర బ్రహ్మయ్యతోపాటు సాయికిరణ్ యాదవ్, ఐబీషిఎఫ్ యూత్ స్టేట్ ఉపాధ్యక్షులు నరేష్ గుప్తా, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్‌కు చెందిన లబ్దిదారులు జీ పుల్లా రెడ్డికి రూ. 26000, మహమ్మద్ ఉస్మాన్ ఘనికి రూ. 45000, ఏ మాధవికి రూ. 33000, శ్రీకాంత్ రెడ్డికి రూ. 12000 సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవి, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, రఘుపతి రెడ్డి, గారికే సుధాకర్, వినేష్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు



నవతెలంగాణ-సరూర్ నగర్

రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ స్టేడియంలో గురువారం అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26న వరంగల్ హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలల్లో పాల్గొంటారు. అండర్ 16-18విభాగాలల్లో బాల ,బాలికలు పాల్గొన్నారు.400మీటర్స్ రన్నింగ్ , షాట్ పుట్, లాంగ్ జంప్‌లల్లో ఎంపిక పోటీలు నిర్వహించినట్టు అథ్లెటిక్స్ అసోసియేషన్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి గోపి, అథ్లెటిక్స్ కోచ్ టి సాయిరెడ్డి తెలిపారు.

సీఎం పెంపుడు కుక్కకున్న విలువ పేదవాడి ప్రాణానికి లేదా..?

- ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి
- జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ -ఎల్బీనగర్

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేదవారి ప్రాణాలకు విలువలేదని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి అన్నారు. గురువారం జీహెచ్ ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జోనల్ కమిషనర్ పంకజను కలిసి వీధి కుక్కలను కట్టడి చేసి కాలనీ ప్రజలను కాపాడాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పెంపుడు కుక్క చనిపోతే ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. అయితే అంబర్ పేట్ లో కుక్కల దాడిలో మరణించిన ఒక పేద బాలుడి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఒక పేదవాడి ప్రాణం ముఖ్యమంత్రి పెంపుడు కుక్క కంటే హీనమా అని ప్రశ్నించారు. బాలుడుపై కుక్కల దాడి ఘటనపై స్పందించిన మేయర్.. కుక్కలకు మాంసం దొరకక పిల్లలపై దాడి చేస్తున్నాయి అనడం శోచనీయమని అన్నారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ మేయర్ గద్వాల విజయలక్ష్మి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మేయర్ వ్యాఖ్యలపై స్పందించకుండా గుడ్డి గుర్రాల పళ్ల తోముతున్నాడా అని అన్నారు. అంబర్ పేట్ ఘటన మరువక ముందే ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ అపార్ట్మెంట్లో పనిచేసుకునే ఒక పేదింటి బిడ్డపై కుక్కలు దాడి చేయడం శోచనీయమని వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుధీర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కుట్ల నర్సింహయాదవ్, లింగాల కిషోర్ గౌడ్,వేణు యాదవ్,రమేష్ నాయక్ ,జైపాల్ రెడ్డి,శ్యామ్ చరణ్ రెడ్డి,జానీబాబా ,బలరాం, సాయిరాం, క్రిష్ణ రెడ్డి,సంగీత, భాను, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేటర్‌లు ధర్నాలకే పరిమితం

- బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి



నవతెలంగాణ-హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో గెలిచిన బీజేపీ కార్పొరేటర్‌లు కేవలం ధర్నాలు చేసి, అభివృద్ధిని అడుకోవడమే కానీ, కార్పొరేటర్ స్థాయిలో రూ. 46కోట్ల నిధులు తెచ్చి, ఎవరి సహకారం లేకుండా డివిజన్‌ను అభివద్ధి చేశామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని మన్సూరాబాద్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి విమర్శించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అధికంగా సుమారు 120 కోట్ల రూపాయలతో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తే, మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ నర్సింహ రెడ్డి మాత్రం తాను రూ. 46 కోట్లు ఎలా తెచ్చారని, 2009లో ప్రస్తుత కార్పొరేటర్ భార్య కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో కేవలం రూ. 3 కోట్లు నిధులు తెచ్చినప్పుడు ఇప్పుడు ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ, బీటీ రోడ్లు, శివారు ప్రాంతాల్లో అభివద్ధి, పార్క్ స్థలాలకు ప్రహరీ నిర్మాణం, గ్రేవ్ యార్డ్, అండర్ పాస్, బ్రిడ్జిలు, ఆక్సిజన్ పార్క్ లాంటి అభివద్ధి తెలంగాణ సర్కారు సహకారంతో స్థానిక ఎమ్మెల్యే చొరవతో జరిగిందన్నారు. ఎంపీ రేవంత్ రెడ్డి ఒక్క కాలనీకి నిధులు ఇస్తే ఆయనతో మన్సూరాబాద్ కార్పొరేటర్‌కు ఉన్న సంబంధం ఏమిటో తెలియాలని అన్నారు. ఆయన వెంట మాజీ డివిజన్ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు,ఎస్ సీ సెల్ అధ్యక్షుడు కోదండ సురేష్, ఇరిగి రమేష్,జగదీష్ గౌడ్,సాయి రామ్ గౌడ్, లింగం, దుర్గారావు తదితరులు ఉన్నారు.



వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- బడంగ్‌పేట్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కలు ఎక్కడున్నా వాటిని పట్టుకొని జనన నియంత్రణ ఆపరేషన్ చేయాలని, యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేగవంతం చేయాలన్నారు. కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వ్యాక్సిన్ ఇప్పించాలని రిసోర్స్ సిబ్బంది కుక్కల యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు.దశల వారిగా అన్ని డివిజన్లలో కుక్కలను పట్టే కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

అరోరా కాలేజీలో క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-బోడుప్పల్

క్రీడలు దేహదారుఢ్యానికి దోహదపడుతాయని అరోరా కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల అన్నారు. గురువారం పర్వతాపూర్ లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కాలేజీలోని స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ, క్రీడా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 ఇంజినీరింగ్ కళాశాలలు నుంచి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవుషాపూర్ అరోరా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్ ప్రభు, స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకష్ణారెడ్డి, సాక్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి , వివిధ విభాగాధిపతులు, సాక్, కీడా క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ ఎన్నిక ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి పరీక్ష

- టీటీజేఏసీ నేతలు
- నామినేషన్ వేసిన చెన్నకేశవరెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలికి జరగనున్న ఎన్నికలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి పరీక్ష అని తెలం గాణ టీచర్స్ జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు. టీటీజేఏసీ, అధ్యాపక సంఘాలు బలపరిచిన పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి నామినేషన్ సందర్భంగా టీటీజేఏసీ చైర్మెన్ పింగలి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, టీటీజేఏసీ నేతలు మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నిక ఉపా ధ్యాయుల ఆత్మగౌరవానికి, కార్పొరేట్ శక్తులకు మధ్య జరిగే ఎన్నిక అన్నారు. గుర్రం చెన్నకేశవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ఆత్మగౌరవాన్ని నిలుపుకోవాలని సూచించారు. పీఆర్‌టీయూటీఎస్ సంఘం తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఎన్నో సమస్యలను పరిష్కరిం చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో చెన్నకేశవరెడ్డిని గెలిపించుకుని ఉపాధ్యాయ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కరించేకునే విధంగా కృషి జరగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, లెక్చరర్స్, కాంట్రాక్టు లెక్చరర్స్, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గురుకుల పాఠశాలలకు సంబంధించిన 29 సంఘాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు హాజరై గుర్రం చెన్నకేశవరెడ్డికి మద్దతు ప్రకటించారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో భారీ ర్యాలీగా వెళ్లి అమరుల వీరుల స్థూపానికి నివాళలర్పించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్, పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, టీటీజేఏసీ, అధ్యాపక సంఘం నేతలు అబ్దుల్లా, రాఘవరెడ్డి, విద్యాసాగర్, కనకచంద్రం, జగదీష్, దయాకర్, కుత్బుద్దీన్, దిలీప్‌రెడ్డి, రిషికేష్‌కుమార్, స్వరూప, మాలతి, ఫాతిమా, శ్రీనివాస్ హుస్సేన్ పాల్గొన్నారు.

'దళితుడైనందుకే సాయన్నకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపలేదు'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

దళితుడైనందుకే ఎమ్మెల్యే సాయన్నకు రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రయలు నిర్వహించలేదని బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండల అధ్యక్షుడు దాసరి కిరణ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయన్న దళితుడైనందుకే సీఎం కేసీఆర్ అధికార లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహించలేదని అన్నారు. ఆంధ్రప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులకు, సినిమా హీరోలు, అగ్రకులం వాళ్ల చనిపోతే వారికి ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేశారని, అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే చనిపోతే ఎందుకు అధికార లాంచనాతో నిర్వహించలేదని ప్రశ్నించారు. అగ్రకులానికి చెందిన దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి, హరిక్రిష్ణ, సినిమా హీరోలు క్రిష్ణ, కష్ణంరాజు, కే. విశ్వనాథ్ ఇలా చాలా మందికి అధికార లాంఛనాలతో చేశారని, ఇది దొరల పాలనకు నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ కు దళితులంటే గిట్టదని అహకారంతో నియంతలా వ్యవరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి విఫలమైనట్టు తెలిపారు. బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గలోనే ఉన్నాయన్నారు. బహుజనులంతా ఏకమై బీఎస్పీలో చేరి బహుజన రాజ్యం సాధించుకొని మన పాలన మనమే చేసుకుందామని, అప్పుడే అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్, మహిళా కన్వీనర్ ఇందుమతి, సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిష్ణ, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, ప్రవీణ్, సునీత, వెంకటయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

నన్నెవరేం చేయలేరు..!

- నా టార్గెట్ 'ఏసీ అడ్మిన్'
- ఇక్కడే రిటైర్‌మెంట్ అవుతా
- ఆ అధికారి తీరుపై యూనియన్ల ఆగ్రహం
- జీహెచ్ఎంసీని ముట్టడించేందుకు కసరత్తు



నవతెలంగాణ-సిటీబ్యూరో

'పేపర్లలో వార్తలు రావడం నాకు కొత్తేమికాదు. భయపడేవాన్ని అయితే గిన్నేండ్లు ఇక్కడెందుకు పనిచేస్తా. నన్ను ఎవరు ఏం చేయలేరు. నా టార్గెట్ 'ఏసీ అడ్మిన్'. నేను ఇక్కడే రిటైర్ అవుతా' ఇవి పరిపాలన విభాగానికి చెందిన ఓ అధికారి అన్నట్టు తెలిసింది. అంటే ఆ అధికారి మాటలు చూస్తుంటే ఉన్నతాధికారుల నుంచి ఏ స్థాయిలో మద్దతు ఉందో అర్థమవుతోంది. ఆయన మాత్రం జూని యర్ అసిస్టెంట్ నుంచి మొదలుకుని ఏఎంసీ వరకు ప్రమోషన్లు తీసుకుని 25ఏండ్లుగా ఇక్కడే తిష్టవేసుకుని కూర్చున్నారు. కాని కింది స్థాయి ఉద్యోగులకు మాత్రం ప్రమోషన్ ఇవ్వడానికి చేతులురావడంలేదు. పైగా ఖాళీలు లేవని, జీహెచ్ఎంసీలో బడ్జెట్ లేదని కమిషనర్‌కు తప్పుడు సమాచారమిస్తూ నాలుగో తరగతి ఉద్యోగుల ప్రమోషన్లను అడుగడుగునా అడ్డుకుంటున్నారు. సదరు అధికారి ఎల్‌బీనగర్‌లో పనిచేసుకుంటూ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులోని పరిపాలన విభాగంలో వేతనం తీసుకుంటున్నారు. దీంతోపాటు డిప్యూటేషన్‌పై హెడ్ ఆఫీసులో సకల సౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఇంతవరకు సర్వీస్ రికార్డును ఎల్‌బీనగర్‌కు పంపించకుండా హెడ్ ఆఫీసులోనే పెట్టారు. స్టేట్ ఆడిట్ అధికారులు పరిశీలించడానికి వచ్చినా సర్వీసు రికార్డు దాచిపెట్టినట్టు, రికార్డును బయటపెట్టొదని కిందిస్థాయి ఉద్యోగులను బతిమిలాడడంతో బయటకు రాకుండ చేసినట్టు విమర్శలూ లేకపోలేదు. అయితే రికార్డు అసిస్టెంట్లకు సంబంధించిన ఫైల్ పెట్టాలని కమిషనర్ ఆదేశించినా పెట్టలేదని, కాని స్లమ్ డవలప్‌మెంట్ ఆఫీసర్(ఎస్‌డీఓ), టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్స్‌కు సంబంధించిన ఫైల్‌ను పెట్టినట్టు ఉద్యో గులు చర్చించుకుంటున్నారు.

యూనియన్ నేతల ఆగ్రహం

నాలుగో తరగతి ఉద్యోగులకు ప్రమోషన్లు రాకుండా అడ్డుకుంటున్న పరిపాలన విభాగం అధికారిని అక్కడి నుంచి బదిలీ చేసేంత వరకు ఊరుకునేదిలేదని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఆయన మాత్రం ప్రమోషన్లు తీసుకుని ఉద్యోగులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు. ఆ అధికారిని బదిలీచేయకపోతే జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

పేదల సంక్షేమానికి కృషి

- కొత్త మనోహర్ రెడ్డి
- బాలాపూర్‌లో స్థలం దానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

పేద ప్రజల సంక్షేమానికి తన వంతు కషి చేస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ మండలం కుర్మల్ గూడ గ్రామంలో నివాసం ఉంటున్న సీహెచ్ చంద్రిక భర్త లింగమయ్య, కే. వెంకటమ్మ భర్త బుడ్డయ్యలకు ఒకరికి 60 గజాల స్థలం చొప్పున 120 గజాల స్థలం డాక్యుమెంట్స్‌లను తన సొంత పట్ట భూమి నుంచి ఉచితంగా వారికి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి తన కేఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-జవహర్ నగర్

ధరణి పేరుతో పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందని, ధరణి వెబ్‌సైట్ ఓ బూటకమని సీపీఐ(ఎం) నాయకులు శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. కార్పొరేషన్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో అసైన్డ్ భూ బాధితుల సదస్సును జయప్రదం చేయాలని గురువారం నత్తి లచ్చయ్య ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని 4 కోట్ల మంది ప్రజలు సంతోషపడితే.... ప్రభుత్వం పేదల భూములను గుంజుకుని మోసం చేస్తున్నదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములను తీసుకోవడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. శుక్రవారం సోమాజిగూడలో జరిగే అసైన్డ్ భూ బాధితుల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. నాయకులు, ప్రవీణ్, శివబాబు, మల్లేష్, షేక్ పావలి, సావిత్రి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయానికి రూ.101116 విరాళం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయానికి కీసర సహకార సొసైటీ చైర్మెన్ రామిడి ప్రభాకర్ రెడ్డి రూ.1,01,116 విరాళాన్ని గురువారం ఆలయ చైర్మెన్ నాయకపు వెంకటేష్‌కు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సీతా రామ ఆలయానికి సేవ చేసుకోవడానికి తన వంతు సహకరంగా ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని గ్రామస్తులకు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కీసర ఉప సర్పంచ్ తటకం లక్ష్మణ్ శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

చోరీ కేసును 48గంటల్లో ఛేదించిన అబిడ్స్ పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్టు
- డైమండ్లు, బంగారు ఆభరణాల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆభరణాలు తయారీ చేయడానికి ఇచ్చిన బంగారం, డైమండ్లను ఎత్తుకెళ్లిన నిందితులను 48గంటల్లో అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.05కోటి విలువగల డైమండ్లు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏసీపీ కే.పూర్ణ చందర్‌తో కలిసి సెంట్రల్‌జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు అబిడ్స్‌లోని 'ఆర్‌వీజే ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేటు లిమిటెడ్' యాజమాన్యం బంగారం, డైమండ్ ఆభరణాలను తయారు చేసి కస్టమర్లకు అందజేస్తోంది. ఆభరణాలను తయారు చేసేందుకు వెస్ట్‌బెంగాల్‌కు చెందిన హిమాన్షు సర్దార్, కార్తిక్ బేగ్, మెహదీబ్ సర్దార్, ఉత్తమ్ ఓజాలను పనిలోపెట్టుకున్నాడు. ఈనెల 18న ఆభరణాలను తయారు చేయాలంటూ ఆర్‌వీజే వారు 779.750 గ్రాముల బంగారం, డైమండ్లను వారికిచ్చారు. అయితే అప్పటి నుంచి వారు కనిపించక పోవడంతో అదే రోజు ఆ సంస్థ డైరెక్టర్ గోపాల క్రిష్ణ అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారించారు. నిందితులు వెస్ట్‌బెంగాల్‌కు పారిపోయినట్టు గుర్తించి అక్కడకి వెళ్లి 20న నిందితులను అరెస్టు చేశారు. స్థానిక కోర్టు అనుమతులతో 22న హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. నాంపల్లి కోర్టు అనుమతులతో గురువారం నిందితులను రిమాండ్‌కు తరలించారు. కేవలం 48గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడంతో పోలీసులను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ బీ.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట నాల సమగ్ర అభివృద్ధి పనులను ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేస్తాం

మంత్రి తలసని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఏప్రిల్ నెల చివరి నాటికి బేగంపేట నాలా సమగ్ర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద 45 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన బేగంపేట నాలా అభివృద్ధి, నిర్మాణ పనులను గురువారం బేగంపేటలోని బ్రాహ్మణవాడిలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూడిక తొలగింపు, తాత్కాలిక రోడ్డు నిర్మాణం తదితర పనులు నెమ్మదిగా సాగుతుండటం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నాలా కు ఎగువ నుండి వచ్చే వరదనీరు సమీపంలోని వడ్డెర బస్తీ, ప్రకాష్ నగర్, బ్రాహ్మణ వాడి, అల్లంతోట బావి తదితర కాలనీలు, ఇండ్లలోకి చేరి ప్రజలు అనేక అవస్తలు పడుతున్నారని, వారికి ఆ సమస్యను దూరం చేయాలనే లక్ష్యంతో నాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే వరదనీరు రాకుండా నివారించేందుకు నాలా కు కుడి వైపున 634 మీటర్ల పొడవున రిటైనింగ్ వాల్ ను నిర్మించడం జరిగిందని, 660 మీటర్ల మేర ఉన్న రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఎడమ వైపున 854 మీటర్ల మేర నూతన రిటైనింగ్ వాల్ నిర్మాణం, 386 మీటర్ల మేర ప్రస్తుతం ఉన్న రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచి నిర్మించడం జరిగిందని వివరించారు. ప్రతిపాదించి చేపట్టిన పనులను అన్ని అనుకున్న సమయంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎస్ఎన్‌డీపీ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నాలా వెంట ఉన్న కాలనీలలో సీవరేజ్, వాటర్ లైన్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులన్నీ పూర్తయితే ఎన్నో సంవత్సరాల నుండి ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న వరదముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని చెప్పారు. మంత్రి వెంట కార్పొరేటర్ మహేశ్వరి, ఎస్ఎన్‌డీపీ ఈఎన్‌సీ జియా ఉద్దిన్, సీఈ కిషన్, వాటర్ వర్క్స్ డైరెక్టర్ ఆపరేషన్స్ కృష్ణ, ఎస్ఎన్‌డీపీ ఎస్ఈ బాస్కర్‌రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, ఎలెక్ట్రికల్ డీఈ సుధీర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థినులకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

రామంతపూర్ మేఘా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులు దివ్య, మానస, స్పందన, పల్లవిలకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. బీకాం చదువుతున్న విద్యార్థుల ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకున్న ఆయన ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు శ్రీకాంత్ గౌడ్, చిన్నారావు, నరేష్ జాంగిర్, సూరం శంకర్, చాంద్ పాషా,ప్రశాంత్ గౌడ్, బోసని పవన్ కుమార్, అరవింద్, ఆకాష్, నరేందర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి నామినేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, మాజీ మంత్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, పాలేటి వెంకట్రావు, సూరం విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రావు, పెంటయ్య, పాపిరెడ్డి పాల్గొన్నారు

అంధుల పాఠశాలలో ఐదో అంతస్థు నుంచి పడి బాలుడు మృతి



నవతెలంగాణ-బేగంపేట

మానసిక్థితి బాగాలేని ఓ బాలుడు ప్రమాదవశాత్తు అంధుల పాఠశాల భవనంపై నుంచి కిందపడి మతి చెందాడు. ఈ ఘటన బేగంపేట్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ కు చెందిన వెంకటరవికుమార్, కనకదుర్గ దంపతుల కుమారుడు వట్టెం గౌతమ్ లక్ష్మీ శ్రీకర్ (10) బేగంపేట్ లోని దేవనార్ అంధుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. బాలుని సంరక్షణకు తల్లిదండ్రులు ఓ వ్యక్తిని ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా గురువారం స్కూల్‌కు వచ్చిన బాలుడు సంరక్షుడిని తప్పించుకొని పాఠశాల భవనం ఐదో అంతస్తుకు చేరుకున్నాడు. అక్కడ బాలుడికి ఏమీ అర్థం కాకపోవడంతో భవనంపై నుంచి కింద పడి మతి చెందాడు. సమాచారం అందుకున్న బేగంపేట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాలుడి మతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరిన మాజీ సభ్యులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

దివంగత ఎమ్మెల్యే సాయన్న విగ్రహాన్ని కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్టు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఆయన, మాజీ సభ్యులు పాండు యాదవ్ లోకనాథం నళిని ప్రభాకర్ తదితరులతో కలిసి బోర్డు సీఈఓను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 30 సంవత్సరాలుగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే సాయన్న ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆయన పేరు చిరస్మరణీయంగా ఉండాలని బోర్డు ప్రాంతంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలము కేటాయించాలని కోరారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు ప్రాంతాలలో ఎమ్మెల్యే సాయన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు ఆయన జయంతి నాటికి విగ్రహ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తామని తెలిపారు. కాగా బోర్డు సీఈవో నాయక్ కూడా సుముఖత వ్యక్తం చేశారని ఆయన వివరించారు.

విలువలతో కూడిన విద్యను అందించడమే ధ్యేయం

సదాశివ స్కూల్ గ్రూప్ ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ ఎస్ శివారావు



నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థులకు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన విద్యను అందించడమే సదాశివ స్కూల్ గ్రూప్ ప్రధాన కర్తవ్యమని, విద్యార్థులను సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడానికి తమ వంతు కషి చేస్తామని సదాశివ స్కూల్ గ్రూప్ ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ ఎస్ శివరావు అన్నారు. గురువారం సాయంత్రం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో సదాశివ హై స్కూల్ ఫిరోజ్ గూడ గ్రూప్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశభక్తి, సంస్కృతిని కూడా బోధించాలని చెప్పారు. విద్యా సంస్థల నిర్వహణ అంటే మంచి సమాజం నిర్మించడమేనని అదే దిశలో సదాశివ హై స్కూల్ పయనిస్తుందని తెలిపారు. సమాజంలో డబ్బు అనేది ముఖ్యమైనదేనని కానీ దానికి బానిసలు కాకూడదని ఆయన హితవుపలికారు. కరోనా సమయంలో చిన్నా , పెద్దా అనే తేడా లేకుండా అందరూ మొబైల్ ఫోన్లకు అతుక్కుని పోయారని, ప్రతి రోజూ 4 నుంచి 5 గంటలకు దాంతోనే గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా సమాచారం, విజ్ఞానం పొందవచ్చని కేవలం వినోదం కోసం అంత సమయం వథా చేయడం సరికాదని సూచించారు. తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 100 శాతం విద్య బోధించడంలో ముందున్నట్టు ఆయన తెలిపారు. ప్రతిభగల విద్యార్థులను తీర్చిదిద్దడమే సదాశివ స్కూల్ గ్రూపు ఉద్దేశమని ఆయన తెలిపారు, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఒక కుటుంబం లాగా కొనసాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివ స్కూల్ డైరెక్టర్ రమ , అకాడమిక్ డైరెక్టర్ శర్మ , సదాశివ స్కూల్ గ్రూప్ ప్రిన్సిపాల్‌లు నీరజ, హర్షిత, వాణి, రాజకుమార్, నాగేందర్ రావు, సుమ, శిరీష, రమాదేవి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని కట్టిపడేశాయి. భారతీయ సాంప్రదాయాలు , ఉత్సవాల గొప్పదనాన్ని వివరిస్తూ చేసిన నాటికలు అందరిని అలరించాయి . అలాగే వివిధ రకాల ఆటాపాటలు విద్యార్థులను, తల్లిదండ్రుల్ని మంత్ర ముగ్దుల్ని చేశాయి .

ఎమ్మెల్యే అంత్యక్రియలు అధికారకంగా నిర్వించకపోవడం సిగ్గుచేటు

- కాంగ్రెస్ దళిత విభాగం ఉప్పల్ నియోజకవర్గం చైర్మెన్ హెచ్ ఆర్ మోహన్



నవతెలంగాణ -నాచారం

దివంగత ఎమ్మెల్యే సాయన్న అంతిక్రియలను కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించకపోవడం దళిత ప్రజాప్రతినిధులను వివక్షత చూపడమేనని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం దళిత విభాగం చైర్మెన్ హెచ్‌ఆర్ మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రులు, సినీ ప్రముఖులు మరణిస్తే.. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి ప్రభుత్వం గౌరవాన్ని చాటుకుందన్నారు. నేడు కేసీఆర్ పాలనలో దళిత సమాజాన్ని బహుజన ప్రజాప్రతినిధులను బానిసలుగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా వివాద రహితుడుగా 25 ఏండ్లు ప్రజలకు సేవలు అందించిన సాయన్న విషయంలోనే ఎందుకీ వివక్ష చూపించారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను హింసించిన నిజాం రాజు వారసుడికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం.. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన ఒక దళిత శాసనసభ్యుడికి మాత్రం అధికారిక లాంఛనాలతో వీడ్కోలు పలకకపోవడం గర్హనీయమన్నారు. గతంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ మరణించిన నోముల నర్సింహయ్యతోపాటు మాజీ మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఎం.సత్యనారాయణరావు, సినీ రాజకీయ ప్రముఖుడు హరికష్ణ లాంటి వాళ్లకు అధికారిక లాంఛనాలతో కేసీఆర్ ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు దళితుల సెంటిమెంట్లను రగిలించి గెలిచిన తర్వాత దళిత ప్రజలను మోసం చేస్తూ ఎన్నాళ్లు పాలన సాగిస్తావు కేసీఆర్ అంటూ నిలదీశారు. రాబోయే ఎన్నికల్లో నీ కపట రాజకీయాలకు కాలం సమాధానం చెబుతుందన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈరోజు శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం పలు శుభకార్యాలకు హాజరవ్వలని ఆహ్వాన పత్రికలు అందజేశారు.

-నవతెలంగాణ, కుత్బుల్లాపూర్

IN THE COURT OF CIVIL JUDGE J.D SONPETH.
(SUMMONS FOR DISPOSAL OF SUIT CIVIL PROCEDURE CODE O.V.RULES 1.5)
Summons to Defendant
RCS No. 82/2020, Motabal Vs Asfiyabegum

To,
Defendant No. 06:- Hanifabegum W/o Abdul Wahab,,
Age Major Years, Occu House Hold, R/o First Linser Galll, Hyderabad (Telangana)

Wheras Motabal W/o Laxmanrao Jadhav residing at Shelgaon Hatkar (Bhaucha Tanda) Tq. Sonpeth, Dist Parabhani has Instituted a suit in this Court against you Court in person or by a pleader duly Instructed and able to answer all material questions relatin to the sult, or who shall be accompanied by some person able to answer all such questions, on the 08/03/2023 at o' clock in the 10.30 before noon, to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit. You must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of your defence.
Take notice that in default of your appearance on the day mentioned above, the suit will be heard and determined in your absence.
Also take notice that in default of your filling an address for service on on before the date mentioned you are liable to have your defence struck out.
Given under my hand and the seal of the Court, this 07th February 2023,

By order,
Asst.Supdt.
Civil Judge, J.D. Court
Sonpeth.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD
I.A. No. 765 of 2018
In
O.S.NO. 815 OF 2014
BETWEEN:
K. Pratap Reddy and another.
.....Petitioners/ Plaintiff
AND
M/s. CVRS Metro Diagnostics India Private Limited, Represented by Directors Dr. Rakesh Prathani and others
.....Respondents/Defendants

NOTICE

1. M/s. CVRS Metro Diagnostics India Private Limited, Registered Office at M. No. 2-1-497 to 501, known as " Sai Pragathi Plaza", situated at Nallakunta Main Road, Hyderabad, Represented by Directors Dr. Rakesh Prathani and others: (Respondent No.1 in I.A. No. 765 of 2018)
2. Dr. Rakesh Prathani, S/o. Sri. P. Rama Krishna, aged about 29 years, Occ.: Doctor, R/o. Flat No.101/C, Tirumala Towers, D. K. Road, Ameerpet, Hyderabad-500016. (Respondent No.2 in I.A. No. 765 of 2018)
3. Mr. Vamshidhar Gudi, S/o. Sri Gudi Laxmareddy, aged about 28 years, Occ.: Business, R/o. Flat No.301, 4th floor, Sai Silicon Residency, Plot No.56, Jagruthi Society Colony, Kondapur, R.R. Dist., Hyderabad-500 084. (Respondent No.3 in I.A. No. 765 of 2018)
4. Mrs. Sushmitha Swapna Kumari, W/o. Dr. Samraj Johnson, aged about 31 years, Occ.: Housewife, R/ o. Pot No.12-5-90, Flat # 301, SR Kota Nilayam, Vijayapuri Colony, Tarnaka, Secunderabad - 500 017. (Respondent No.4 in I.A. No. 765 of 2018)

Please take Notice that the above I.A. No. 765 of 2018 in O.S. No. 815 of 2014, on the file of the Hon'ble IX Additional Chief Judge, City Civil Court, at Hyderabad, is filed by the Petitioners/ Plaintiffs for awarding mesne profits and arrears of rents and consequentially directing the Respondents jointly and severally to pay the same. The said I.A. No. 765 of 2018 in O.S. No. 815 of 2014 is now posted to 13-03-2023 at 10.30 a.m. for your appearance before the Hon'ble IX Additional Chief Judge Court, City Civil Court, at Hyderabad. On your failure to appear on the said date and time, either in person or through counsel, the matter will be heard ex-parte.

(By order of the Hon'ble Court)
Manik Rao,
Advocate,
3-3-988, Sethu Manohar Niwas, Kutbiguda, Hyderabad-500027.

IN THE COURT OF THE HON'BLE 26th ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S.No 473/2022

Between:
Mr.Bathina Sudhakara Rao, S/o. B. Prabhakara Rao, Aged about 60 years,Occ: Advocate, R/o. D.No. 11-6-842, Flat No. 501, Star Srinivas Apartments, Beside Shaw Function Hall, Red Hills,Lakdikapool, Khairthabad, Hyderabad ....Petnr/Plaintiff
AND
Dr. Suresh Babu Bommaji, S/o. Chennaiah, Aged about 34 years, Occ: Doctor, R/o. H.No. 7-2-1760/C, 4th street, Czech Colony, Behind St. Theresa Hospital, Hyderabad-500038
...........Respondent/Defendant

To
Dr. Suresh Babu Bommaji, S/o. Chennaiah, Aged about 34 years, Occ: Doctor, R/o. H.No. 7-2-1760/C, 4th street, Czech Colony, Behind St. Theresa Hospital, Hyderabad-500038

NOTICE

Please take notice that the Plaintiff has filed suit for damages against you in the above court claiming Rs. 1 crore and the suit summons were returned unserved as you are intentionally avoiding to receive notices from the Court. Hence this substituted services of notice and the Hon'ble Court posted the case on 28-2-2023 at 10-30AM and hence you should appear before the Hon'ble 26th ACJ Court at City Civil Court in Hyderabad on 28-2-2023 at 10-30AM either in person or thru your pleader/Advocate, failing which the Hon'ble 26th ACJ, CCC, Hyderabad may proceed in the above case in accordance with the law.

//BY order of the Court//
Sd/-
S.SIVA SHANKER
ADVOCATE
R/o Flat No.407/6-1-9 and 10, Padmaraonagar,Secunderabad-500020
Cell No.9848036479/9246169599

IN THE COURT OF THE HON'BLE III ADDL DIST. JUDGE R.R.DIST. AT L.B. NAGAR.
O.S.NO. 654 of 2017
BETWEEN:-
Smt. Sarwar Begum rep.by their GPA holders Syed Yousuf and another.
....plaintiffs
and
Smt.Khaja Bee @ Munawar Bee and others.
....Defendants

1. Smt.Khaja Bee @ Munawar Bee w/o late Mohd.Jahangir aged 90 yrs. ccc; house hold c/o H.NO. 9-4-131/D/11 Nadeemnagar colony, Tolichowki, Hyderabad. (defendantno.1)
2. Sri N.Ram Reddy s/o N.P.Reddy aged 75 yrs.occ; business r/o plot no.425, read no.18, Jutlee hills, Hyderabad. (defendantno.6)
3. Sri Venkateshwarlu s/o V.Ramulu aged about 47 yrs. ccc; agriculture r/o Nalgonda Dist. c/o Sri N.Ram Reddy, s/o N.P.Reddy, aged 75 yrs. ccc; business r/o plot no. 425, road no.18, Jublee hills, Hyderabad. (Defendant no.7)
4. M/s Stagna Infra developers rep.by its Managing partner (1)
Sri Allam Joswa Reddy s/o A. Pratap Reddy, aged 30 yrs.occ; business / Flat no.A-306, Magnam opus, road no. 2, cyber hills, Gachibowli, junction, serilingampally. R.R.dist. (defendant no.9 (1).

Sirs,
Please take notice, that, the above named plaintiff filed the above suit for partition and seperate possession and also to declare theregd.sale deeds as null and void in respect of land admeasuring ac.6.22 gts in sy.no.67, situated at Neknampura village, rajendrer nagar, R.R.Dist, against you and others and the same is posted on 29-3-2023 for your appearance, as such be present before the above said court on 29-03-2023 at 10.30 a.m. failing which the matter will be decided to your absence as per law.

// BY ORDER OF THE COURT//
M. Veeresham
Advocate
H.No.19-1-658, Doodhbowli, Hyderabad.

IN THE COURT OF THE IV SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
I.A.No.479 OF 2017
IN
O.S.No.279 OF 2017
BETWEEN :-
CANARA BANK, SOMAJIGUDA BRANCH, HYDERABAD
....PETITIONER/PLAINTIFF
AND
Smt P.ANITHA and others
....RESPONDENTS/DEFENDANTS

01. Smt P.ANITHA, W/o.Sri Anil Kumar, H.No.16-11-743/3, Moosarambagh Dilkushnagar, HYDERABAD-500 036.
02. Shri P.ANANTHA RAO, S/o.Late Dattatreya Sharma Rao, Plot No.41, Jyothi Nagar Colony, Karmanghat, HYDERABAD-500 079.
03. Smt P.SHANTHA, Plot No.41, Jyothi Nagar Colony, Karmanghat, HYDERABAD-500 079.
04.Shri BOSUPALLY BIKSHAPATI, S/o.Sri Balalah, Superintendent, SPL Officer and Competent Authority, Urban Land Ceiling, Nampally, HYDERABAD-500 001.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No.479 of 2017 to set-a-side the order dated 14.07.2017 by setting aside the dismissal order and restore the suit in original place against the Respondents/Defendants and the matter now posted to 27.02.2023 for your appearance. If you fail to appear before the Honorable Court on 27.02.2023 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.DISHIT BHATTACHARJEE
B.SATISH
ADVOCATES
FLAT No.101 and 102. NIRMAN TOWERS, East Marredpally, Secunderabad - 026.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, IBRAHIMPATNAM, AT: IBRAHIMPATNAM, R.R.DISTRICT,
I.A.NO. 537 OF 2022
IN
O.S.No: 171 OF 2007
Between:
Smt. Sugunamma
.....Petitioner/ Plaintiff
AND
Smt Susheelamma & others
.....Respondents/ Defendants

NOTICE

TO,
1) Smt Prameelamma D/o Late Anireddy Anantha Reddy & W/o N. Damodar Reddy, Aged about 77 years, Occ: Agriculture, R/o: Plot No.13, Maitri Nagar, 3rd Venture, at L.B.Nagar, Ranga Reddy District & Presently residing at Flat No.107, First Floor, S.V. Narayan Reddy Apartments, Doctors Colony, Bairamalguda, L.B.Nagar, Ranga Reddy District, Hyderabad.
(Respondent No.3/ Defendant No.3)
2) Smt Sukrutha D/o late A. Sudhakar Reddy & W/o Madhusudan Reddy, Aged about 46 years, Occ; Business, R/o:H.No. 7-18-28, Near Brilliant School, Brundavan Colony, Ibrahimpatnam, R.R. District & Presently residing at H.No.3-105/3/A/11, West Hanuman Nagar, Boduppal, Hyderabad.
(Respondent No.7/ Defendant No.7)

WHEREAS the above named Petitioner/ Plaintiff Smt. Sugunamma D/o Late A. Anantha Reddy & W/o B. Jagannath Reddy, has filed the above I.A. No.537/2022 for appointment of Advocate Commissioner to make division and scheme of partition in accordance with the preliminary decree passed in O.S.No.171/2007 which is pending.
Please take notice that, the I.A.No. 537/2022 in O.S.No.171/2007 stands posted to 02/03/2023 for your appearance. Therefore, you are required to appear before the Hon'ble Pri. Senior Civil Judge, Ibrahimpatnam, R. R. District, court on 02/03/2023 at 10:30 AM either in person or through an Advocate, failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/-
M/s N.VENKAT REDDY
ADVOCATES
Address Office at Plot No.2, Shivalasyam 2nd floor, Chaitanya Nagar, Near Telangana Chowrastha, B.N.Reddy Nagar, Hyderabad, Telangana State-500 079. Cell Nos. 9848083369

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు యందు మిర్యాలగూడ.
I.A No.194 OF 2022
IN
O.S No.182 OF 2004

మధ్యన :
జానీ బేగం మరియు ఇతరులు
...దరఖాస్తుదారులు/ వాదులు.
మరియు
మహమ్మద్ ఇబ్రాహీం (వారు మరణినించినందున వారి వారసులు) మహమ్మద్ ఖాజామొయిన్‌ఉద్దీన్ (వారు కూడా మరణినించినందున వారి వారసులు) జరీనా మొయినుద్దీన్ మరియు ఇతరులు
.....ప్రతివాదులు / ప్రతివాదులు .

To.
R-6) జారీనా మొయినుద్దీన్, W/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 65 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి,
R-7) మహమ్మద్ అబ్దుల్ బారి, S/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 45 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారి.
R-8) మహమ్మద్ అబ్దుల్ ఒమెర్, (హదీ) S/o.. మహమ్మదా?జా మొయినుద్దీన్, వయసు: 43 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారి.
R-9) మహమ్మద్ అబ్దుల్ అబూబకర్ (రఫీ), S/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు 41 సంవత్సరాలు, వృత్తి:వ్యాపారి.
R-10) అల్తాఫ్ ఫాతిమ (సమీన), D/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 39 సంవత్సరాలు, వృత్తి: న్యాయవాది.
ప్రతివాదులు నెంబర్ 6 నుండి 10 వరకు వారి నివాసం: ఇంటి నెంబర్ 5-10-159, మన్యం చల్క నల్గొండ పట్టణం మరియు మండలం, నల్గొండ జిల్లా.
R-11) ఖమరున్నీసా బేగం, W/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 65 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి,
R-12) మహమ్మద్ అజ్హరుద్దీన్, S/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 41 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారి.
R-13) మహమ్మద్ మజ్హారుద్దీన్, S/o. మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, వయసు: 39 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారి.
R-14) మహమ్మద్ అన్వర్, S/o. మహమ్మద్ ఖజా మొయినుద్దీన్, వయసు: 39 సంవత్సరాలు, వృత్తి: హెరాంగార్డ్,చార్మినార్ (P.S.).
ప్రతివాదులు నెంబర్ 11 నుండి 14 వరకు వారి నివాసం: మజ్హార్ కిరణం అండ్ జనరల్ స్టోర్, చార్మినార్, తాలాబ్ కట్ట,హైదరాబాద్.
R-16) మహమ్మద్ కరీం, S/o. ఖాజా నాజీరుద్దీన్, వయసు: 33 సంవత్సరాలు, వృత్తి: SBI ఉద్యోగి,
R-19) షాహెద, D/o. ఖాజా నాజీరుద్దీన్, వయసు: 39 సంవత్సరాలు, వృత్తి: గృహిణి,
ప్రతివాదులు నెంబర్ 16 మరియు 19 యొక్క నివాసం: A-1 ఫంక్షన్ హాల్, నేరేడుచర్ల గ్రామం మరియు మండలం, సూర్యాపేట్ జిల్లా.
R-20) జహీదా బేగం, W/o. మహమ్మద్ ఘని, వయసు: 50 సంవత్సరాలు, వృత్తి: గృహిణి,
R-21) మహమ్మద్ ఆబిద్, S/o. మహమ్మద్ ఘని, వయసు: 28 సంవత్సరాలు, వృత్తి: అకౌంటెంట్,
R-22) మహమ్మద్ ఖలిద్, S/o. మహమ్మద్ ఘని, వయసు: 27 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి,
R-23) సుమయ్య (సీమా), D/o. మహమ్మద్ ఘని, వయసు: 30 సంవత్సరాలు, వృత్తి: గృహిణి,
ప్రతివాదులు నెంబర్ 20 నుండి 23 వరకు వారి నివాసం: C/o.మహమ్మద్ ఆబిద్, అకౌంటెంట్, రాచకొండ పోలీసు కమిషనరేట్,నేరేడ్మెట్, హైదరాబాద్.

ఇందు మూలముగా పై ప్రతివాదులు/ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా! పై దరఖాస్తుదారు/ వాదులు మీ పై పార్టీషన్ మరియు సపరేటు పొస్సేషన్ కొరకు పై కోర్టు వారి ఎదుటదావా వేసియున్నారు. ఇట్టి దావాలో ప్రతివాదులు అయిన మహమ్మద్ ఇబ్రాహిం, మహమ్మద్ ఖజామొయినుద్దీన్, మహమ్మద్ ఖాజానసీరుద్దీన్ మరియు అబ్దుల్ ఘని గార్లు మరణిచినందున వారి వారసులు అయిన మిమ్ములను ప్రతివాదులుగా పై దావాలో రికార్డు యందు తీసుకొనిరావడం కొరకు పై కోర్ట్ వారి యెదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. ఇట్టి పిటిషన్ యందు పై కోర్టుద్వారా మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికి మీకుముట్టనందున కోర్టు వారి అనుమతితో ఇట్టి ప్రకటన జారీచేయనైనది. కావున ఇట్టి ప్రకటనను కోర్టు నోటీసుగా భావించి పైప్రతివాదులు /ప్రతివాదులు ది.27.02.2023 నాడు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలుగారిద్వారా గాని హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్న యెడలతెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
కంభం శ్రీనివాసరెడ్డి
మారం కిరణ్ కుమార్‌రెడ్డి,
అడ్వకేట్స్, మిర్యాలగూడ.
సెల్ : 9849482677,9885771369.
తేది:23.02.2023
మిర్యాలగూడ.

బీసీ అభివృద్ధి శాఖలో అద్దెకార్ల అక్రమాలపై విచారణ జరిపించాలి

బీసీ యువ జన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ అభివృద్ధి శాఖలో అద్దెకార్ల అక్రమాలపై విచారణ జరిపించాలని బీసీ యువ జన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగెళ్ల పల్లి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారికి వివిధ రకాల టూర్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలకు అద్దె వాహనాన్ని సమకూర్చుకోవాలని ఆదేశించిందని తెలిపారు. ప్రతి నెలా దాని అద్దెను ఆ యజమానికి చెల్లిస్తుందని తెలిపారు. కానీ మేడ్చల్ జిల్లా అధికారి తాను తిరగడానికి స్వంత వాహనాన్ని ఉపయోగించుకుంటూ ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే అద్దెను మరో కారు యజమానికి చెల్లిస్తున్నారనీ, దీనిపై సమగ్ర విచారణ జరిపించి దుర్వినియోగపరిచిన ప్రభుత్వ సొమ్మును తిరిగి ప్రభుత్వానికి జమచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

పేద వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మేలు

నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత



నవతెలంగాణ-ఓయూ

అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ వారికి వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి సీఎంఆర్ఎఫ్ రూ.58వేల చెక్కును బాధితుడు స్వరూపకు అందజేశారు.

కుక్కల నియంత్రణకు చర్యలు

వ్యర్థ పదార్థాలు పడేసే సంస్థలపై నిఘా

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నగర పరిసర మున్సిపాల్టీల పరిధిలల్లో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నివారణ చర్యలపై మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

8.50లక్షల వీధి కుక్కలు

జీహెచ్ఎంసీ పరిధిలో 8.50లక్షల వీధి కుక్కలు ఉండేవని 2011 స్టెరిలైజేషన్ ఆపరేషన్స్ నిర్వహించడంతో వాటి సంఖ్య 5.50 లక్షల తగ్గిందని అధికారులు చెబుతున్నారు. అంటే అప్పటి నుంచి నిర్వహించిన స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నామమాత్రంగానే జరిగాయని స్పష్టంగా అర్థమవుతోంది. దీంతోపాటు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న హెూటల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్, చికెన్ సెంటర్స్, మటన్ సెంటర్లు వ్యర్థపదర్థాలను వీధుల్లో వేయడంతో వాటి కోసం కుక్కలు వీధుల్లో సంచరిస్తున్నాయి. పిల్లలపై దాడులు చేయడం, మోటారు సైకిళ్ల వెంబడిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిపై అధికారులు నిఘా పెట్టాలని అరవింద్‌కుమార్ ఆదేశించారు.

చర్యలు ఇలా..

కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అరవింద్‌కుమార్ నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి.. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మార్గదర్శకాలను అనుసరించి జీహెచ్ఎంసీ వ్యాప్తంగా అన్ని సర్కిళ్ల వారీగా కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్, స్టెరిలైజేషన్, వీధి కుక్కలను పట్టుకోవడానికి టీమ్స్, వెహికల్స్‌ను, వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి ఉన్న సిబ్బంది, వెహికల్స్‌ని పెంచేందుకు, 100 శాతం స్టెరిలైజేషన్ చేయాలని నిర్ణయించారు.



1.వీధి కుక్కలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలను గుర్తించి వాటి సమాచారాన్ని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, స్లమ్ లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్ ద్వారా త్వరితగతిన సేకరించి కుక్క కాటు ప్రమాదాల నుంచి రక్షించేందుకు వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు ఆమోదం.

2.వీధి కుక్కలపై ఫిర్యాదు చేయడానికి జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్ నెంబర్ 040-21111111, మై జీహెచ్ఎంసీ అప్లికేషన్, సిటిజెన్ బడ్డీ తీసుకొచ్చారు. అన్ స్టెరిలైజ్డ్ కుక్కలపై, ప్రమాదకర కుక్కలపై రిపోర్ట్ చేసేందుకు విపరీతమైన ప్రచారం కల్పించేందుకు ఆమోదం.

3.హెూటల్, రెస్టారెంట్స్ ,ఫంక్షన్ హాల్స్, నాన్ వెజిటేరియన్, షాప్స్, హాస్పిటళ్లు, ఫంక్షన్ హాళ్లు, హాస్టళ్లు, ఇతర వాణిజ్య సముదాయాల ద్వారా నాన్ వెజిటేరియన్‌ను వీధిలో, పబ్లిక్‌ప్లేస్‌లలో పారేయకుండా, నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వ్యర్థాలను డంప్ చేసేందుకు ఆమోదం. దీని ద్వారా కుక్కలు గుంపులుగా తిరగడం నియంత్రించవచ్చు.

4.సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, శానిటేషన్ స్టాప్, మెప్మా స్టాఫ్ ద్వారా వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వీధి కుక్కల ప్రమాదాలపై అప్రమత్తం చేసేందుకు ప్రచార కరపత్రాలను ముద్రించి ప్రభుత్వ, ప్రయివేట్ స్కూల్స్‌లలో పంచేందుకు ఆమోదం.

5.జీహెచ్ఎంసీ ద్వారా వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను అన్ని పాఠశాలలకు అందించి విద్యార్థులకు వీధి కుక్కలపై అవగాహన కార్యక్రమాలు వచ్చే నెల రోజులు పాటు నిర్వహించడానికి ఆమోదం.

6.జీహెచ్ఎంసీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రెసిడెంట్ అసోసియేషన్, స్లమ్ లెవెల్ ఫెడరేషన్, టౌన్‌లెవెల్ ఫెడరేషన్స్ ద్వారా వీధి కుక్కలకు ఆహారాన్ని అందించడం, రోగ్ స్ట్రీట్ డాగ్స్‌పైన సమాచారాన్ని అందించేందుకు రాబోయే నెల రోజులలో అవగాహన కార్యక్రమం.

7.శానిటేషన్ వర్కర్స్ అవుట్‌సోర్సింగ్ స్టాఫ్ వీధి కుక్కలపై తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ పొంది ఉండాలి. లోకల్ రెసిడెన్స్‌కు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ శిక్షణ, అవగాహన కోసం ఆమోదం.

8.మూసీ పరివాహక ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో వీధి కుక్కల ప్రమాదాలను తగ్గించేందుకు, కుక్కల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాలని ఆమోదం.

9.వీధి కుక్కల దత్తత ద్వారా పెట్ ఓనర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు అవగాహనా కార్యక్రమాలకు ఆమోదం.

10.కుక్క కాటు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రుల వివరాలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపీఎం), ఫీవర్ హాస్పిటల్ నల్లకుంట ద్వారా సమాచారాన్ని సేకరించి ఆయా ప్రదేశాల్లోని కుక్కలకు స్టెరిలైజేషన్ చేసేందుకు ఆమోదం.

11.వీధి కుక్కలతో చేయాల్సినవి, చేయకూడనివి అనే అంశాలతో కూడిన బిల్‌బోర్డ్, హెూర్డింగ్స్‌ను ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయడం, అనిమల్ బర్త్ కంట్రోల్, ఆంటీ రేబిస్ ప్రోగ్రాములు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఆమోదం.

12.వేసవి కాలంలో వీధి కుక్కల కోసం అధిక సంఖ్యలో తాగునీటి వసతిని అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసేందుకు ఆమోదం.

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షకు ఏర్పాట్లు



ఈ నెల 26వ తేదీన నిర్వహణ

జిల్లాలో 51 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

24,056 మంది అభ్యర్థుల హాజరు

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఆధ్వర్యంలో డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులకు గాను (ఓఎంఆర్ బేస్ట్) ఈ నెల 26వ తేదీన జరుగనున్న రాత పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని శంకర్ జీ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల రాత పరీక్షపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, 24,056 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు చీఫ్ సూపరిటెండెంట్లను, లైజన్ ఆఫీసర్లను, రూట్, అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలక్ట్రిసిటీ, టాయిలెట్లు, తాగునీరు, ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలలోనికి ఉదయం సెషన్ వారిని 9.45 గంటలకు, మధ్యాహ్నం సెషన్ వారిని 2.15గంటల లోపు మాత్రమే అనుమతిస్తామన్నారు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబో మన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తోపాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ వెంట తెచ్చుకోవాలన్నారు. వైద్యశాఖ వారు 108 సర్వీసులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత, ఎస్ఎల్‌డీసీ, యూఎల్‌సీ కుమారి, చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్, అసిస్టెంట్ లైజన్, డీసీపీ బాబురావు, ఎలక్ట్రిసిటీ సీజీఎం ప్రార్థన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ, పోడు భూముల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని గిరిజన సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు జాతీయ గిరిజన విద్యార్థి సమాఖ్య రౌండ్‌టేబుల్ సమావేశం గురువారం ఐసీఎస్-ఎస్ఆర్ హాలులో నిర్వహించారు. జాతీయ గిరిజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జాతీయ గిరిజన విద్యార్థి సమాఖ్య, ఓయూ రాష్ట్ర అధ్యక్షుడు మేడా శ్రీను అధ్యక్షత వహించారు. విద్యార్థులు, మేధావులు, తెలంగాణ జనసమితి వ్యవస్థాపకులు ప్రొ.కోదండరామ్, లా కాలేజీ డీన్ ప్రొ.వినోద్ కుమార్ హాజరై సామాజిక కార్యకర్తలు, ఇతర విద్యావేత్తలు రాష్ట్రంలోని ఆదివాసీల ప్రస్తుత పరిస్థితులపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గిరిజనుల మధ్య దళిత బంధు తరహాలో గిరిజన బంధు కింద ఆర్థిక సాయంతో పాటు, అర్హులైన గిరిజనులకు ఫిబ్రవరి నెలాఖరులోగా ఆదివాసీ పోడు-భూమి పట్టాలు పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఈ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. పూర్వం ఆదిలాబాద్ జిల్లా రాష్ట్ర ప్రభుత్వానికి, గిరిజనులకు మధ్య పోడు భూముల సమస్య తీవ్రరూపం దాల్చిందనీ, ఫలితంగా అటవీ, రెవెన్యూ అధికారులతో పలుమార్లు గొడవలు జరుగుతున్నాయని ఉషాకిరణ్ అన్నారు. గిరిజనుల మధ్య పోడు భూముల చట్టబద్ధతపై సీఎం కేసీఆర్ చేసిన చర్యలతో రాష్ట్రంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని సూచించారు. ఈ సమస్యకు తుది పరిష్కారం, వివక్ష, దోపిడీ నుంచి సమాజ రక్షణ కోసం ప్రత్యేక 'ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనీ, 5వ షెడ్యూల్‌లోని అన్ని ప్రాంతాలను ప్రభుత్వం ప్రాధాన్యతలో ఉంచాల్సిన గౌరవప్రదమైన జీవితాలను గడపడానికి అలవెన్సులు అందించడంపై ఆయన తన ఆలోచనను వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, మంచిర్యాల ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఆదివాసీలు అధికంగా ఉన్నారు. ఏండ్లుగా ఆదివాసీలపై నమోదవుతున్న అట్రాసిటీలు, నేరాలు మరియు లైంగిక వేధింపుల కేసులను నిర్వహించడంలో ప్రభుత్వ తీరును ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని ఆదివాసీల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు వారికి అందేందుకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారులతో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లోని పూచమ్మగూడెంలో జరిగిన పోడుభూమి సమ్మె సందర్భంగా ఆదివాసీలపై పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన ప్రస్తావించారు. గిరిజనుల మధ్య దళిత బంధు తరహాలో గిరిజన బంధు కింద ఆర్థిక సాయంతో పాటు, అర్హులైన గిరిజనులకు ఫిబ్రవరి నెలాఖరులోగా ఆదివాసీ పోడు-భూమి పట్టాలు పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఈ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సదస్సులో దక్షిణ భారత సమితి కన్వీనర్లు గాలి వినోద కుమార్, మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు భుజంగరావు, తెలంగాణ ఐక్య ఆదివాసీల ఫోరం కన్వీనర్ రామకృష్ణ దొర, గొండు రామదాసు, నాయక్‌పోడ్‌కు చెందిన నార దత్తు, భాల్యారి రామస్వామి పాల్గొన్నారు.

రూ.1.05 కోట్ల బంగారం, వజ్రాభరణాలు చోరీ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఐదేండ్లుగా బంగారు అభరణాల వ్యాపారి వద్ద నమ్మకంగా పనిచేస్తూ అదను చూసి రూ.1.05 కోట్ల బంగారు, వజ్రాభరణాలను చోరీచేసిన ఘటన అబిడ్స్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. గురువారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు, అబిడ్స్ ఏసీపీ పూర్ణచందరావు, సీఐ ప్రసాదరావుల వివరాలను వెల్లడించారు. అబిడ్స్‌లోని ముబారా బజార్ లో ఉన్న ఎంఎస్ రవి ఇటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడకు చెందిన గోపాల కృష్ణ వద్ద పశ్చిమ బెంగాల్ కు చెందిన నలుగురు వ్యక్తులు పని చేస్తున్నారు. వీరులో ముగ్గురు ఏ హిమాన్షు ర్ధార్, ఏ3 మహడెబ్ సర్దార్, ఏ4 ఉత్తమ్ ఓజా ఐదేండ్లుగా, ఏ2 కార్తిక్ బేగ్ మూడు మాసాలుగా పని చేస్తున్నారు. యజమాని పాలకృష్ణ 779.750 గ్రాముల బంగారు, వజ్రాభరణాలను రీడిజైనింగ్ కోసం ఈ నెల 18వ తేదీన ఏ1, ఏ2లకు అప్పజెప్పాడు. వీరు ఏ3,04 నింధితులతో కలిసి పశ్చిమ బెంగాల్లోని హౌరా జిల్లాకు ఆభరణాలతో ఉడాయించారు. ఈ విషయాన్ని పసిగట్టిన యజమాని అబిడ్స్ పోలీస్టేషన్‌లో అభరణాలను తన వద్ద పనిచేసే ద్యోగులే అపహరించారని ఈ నెల 18న ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఇన్ స్పెక్టర్ ప్రసాదరావు తన సిబ్బందితో టీంను ఏర్పాటు చేసుకుని తన వద్ద ఆధారాలతో పశ్చిమబెంగాల్లోని హౌరా జిల్లాకు వెళ్లాడు. స్థానిక పోలీసు అధికారుల సహాయంతో హౌరా జిల్లాలోని జ్యోత్ కల్యాణ్ ఉంటున్న ఏ2 నిందుతుడు కార్తిక్ బేగ్ ఇంటి పై దాడి చేసి మొత్తం అభరణాలను గుర్తించారు. కార్తిక్ బేగ్ ఇచ్చిన సమాచారం మిగిలిన ముగ్గురిని పట్టుకోని అభరణాలతో సహా నగరానికి 20వ తేదీన చేరుకున్నారు. వీరిని 22వ తేదీన ఎడిషినల్ ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ (ఎసిఎంఎం) నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టి అనంతరం జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా కేసును 48 గంటల్లోనే చేదించి సొత్తును రికవరీ చేసిన అబిడ్స్ సీఐ ప్రసాదరావు నేతృత్వంలో డిక్టేటివ్ ఇన్ స్పెక్టర్ అభిలాష్, ఎస్ఐలు గౌరెందర్ గౌడ్, కే.నిరంజన్, పీసీలు రవిందర్, రాజకుమార్, రతన్ కుమార్ లకు డీసీపీ, ఏసీపీ అభినందించి రివార్డులను అందజేశారు. అంతేకాకుండా యజమానులు ఉద్యోగులను పనిలో నియమించుకునేప్పుడు యే రాష్ట్రం వారైనా ఆధార్ కార్డు, తదితర వాటిని తీసుకోవాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ధర్నా

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఉస్మానియా డెంటల్ కళాశాల విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలని విధులను బహిష్కరించి హాస్పిటల్ ఎదుట ధర్నా చేపట్టారు. తమ సమస్యలు పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో గురువారం డెంటల్ ఓపి సేవలకు అంతరం ఏర్పడింది.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జ్యోతి బాయ్, ఎస్ఎఫ్ఏ, రామ్కీ సిబ్బందితో కలిసి హిమాయత్ నగర్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వారు రోజువారీగా చెత్తకుప్పలు ఎందుకు తీయడం లేదని అధికారులను ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ ఎన్నో చోట్ల రోజువారి చెత్తకుప్పలు అట్లనే ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ గౌడ్, మహేష్, జైస్వాల్, మల్లేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల, జంతువుల రక్షణకు సమ ప్రాధాన్యత

వీధి కుక్కలు, కోతుల బెడదను

అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-మెహిదీపట్నం

ప్రజల, జంతువుల రక్షణకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తలసాని యాదవ్ పేర్కొన్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల బెడదను నివారించేందుకు మాసబ్ ట్యాంకులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉన్నత సాయి సమావేశంలో హెూం మంత్రి మహమ్మద్ అలీ, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం వీధి కుక్కలు, కోతుల బెడదను నివారించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుందన్నారు. అంబర్ పేట లో నాలుగేండ్ల చిన్నారి వీధి కుక్కల దాడిలో చనిపోవడం చాలా విచారకరమన్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల బెడద నివారించేందుకు నెల రోజులు పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో కుక్కలను స్టెరైజ్ చేస్తామని చెప్పారు. ఈ డ్రైవ్ లో ముఖ్యంగా కాలనీలు, మురికివాడలపై ప్రత్యేక దృష్టి పెట్టి కుక్కలు ఎక్కడెక్కడ ఎక్కువగా తిరుగుతున్నాయో ఆ ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో వాటికి సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు వాటికి కావాల్సిన ఆహారం, నీటిని అందించాలని అధికారులకు సూచించారు. నగరంలో రోడ్ల పైన మాంస వ్యర్థాలు వేయడం వల్ల కుక్కల సంఖ్య పెరుగుతుందనీ, మాంసం షాపులపైన ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలను అతిక్రమిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి కుక్కలు, కోతుల బెడదపై జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్‌కు ప్రజలు ఫిర్యాదులను చేయవచ్చన్నారు. ఇందుకు ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందిస్తున్నామని తెలిపారు. చనిపోయిన జంతువులను నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే పూడ్చి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్, పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధర్ సింహ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, వివిధ జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు.

11 మంది ఖైదీలకు పూచీకత్తుతో విముక్తి

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఎంతోమంది నిరుపేద ఖైదీలు శిక్ష ముగిసినా పూచీకత్తులు సమర్పించే తాహతు లేక బయటకు రాలేకపోతున్నారు. అలాంటి వారికి ఎంపీజే పూచీకత్తులు చెల్లించి విముక్తి కల్పిస్తుంది. సంగారెడ్డి జైలు నుంచి 11మంది ఖైదీల పూచీకత్తు చెల్లించి విడుదల చేయించారు. ఈ వివరాలను ఎంపీజే తెలంగాణ స్టేట్ సెక్రెటరీ సలీమ్ హిందీ గురువారం పాతబస్తీ చెత్త బజార్లో మీడియాకు తెలిపారు. సంగారెడ్డి జైలులో శిక్ష పూర్తి చేసుకుని పూచీకత్తు చెల్లించలేని స్థితిలో ఉన్న 11మంది ఖైదీల సమాచారం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో స్పందిస్తూ సంగారెడ్డి జైలుకెళ్లి పూచీకత్తు చెల్లించామని ఆయన అన్నారు. సలీమ్ హిందీతో పాటు ఎంపీజే నాయకురాలు నస్రీన్ సుల్తానా ఉన్నారు. మర్యాదపూర్వకంగా జైల్ సూపరింటెండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎన్టీయూపీ జాతీయ కార్యదర్శిగా ఆదిల్ షరీఫ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



తనపై ఎంతో నమ్మకాన్ని ఉంచి జాతీయ స్థాయిలో కార్మికులకు న్యాయం చేయాలన్న ధృకృథంతో తనకు ఐఎన్టీయూపీ జాతీయ కార్యదర్శిగా నియమించారని మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్ పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో జరిగిన ఐఎస్టియూపీ 33వ ప్లీనరీ సమావేశంలో జాతీయ కార్యదర్శిగా ప్రకటించారని తెలిపారు. దీనికిగాను ఐఎస్ఎయూపీ దజాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే, దిగ్విజయ్ పెంగ్, తారిఖ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు. తనకు ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శిగా నియమించినందుకు మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, రమేష్, ముహమ్మద్ ముజీబ్, తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపినట్టు పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన ఉండాలి

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ట్రాఫిక్

అసిస్టెంట్ కమిషనర్ జి.శంకర్ రాజు

సిటీ కళాశాలలో రోడ్డు భద్రత ట్రాఫిక్

అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-ధూల్‌పేట్

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ జి.శంకర్ రాజు అన్నారు. బేగంపేట ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది ఎస్.వెంకట ప్రసాద్ చిరంజీవి ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యార్థులకు చార్మినార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పోలీసులు రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, అతివేగంతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం సరికాదని సూచించారు. మైనర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్ రూట్, ట్రిబల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్ వాటిపై సూచనలను సూచించారు. కళాశాల విద్యార్థులు సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, ముఖ్యంగా ఆడపిల్లలకు సమాజంలో జరిగే మంచి, చెడుల పరిణామాలు వారి దృష్టికి తీసుకువచ్చారు. వారికి చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, ఏకగ్రత, సమయం వృథా కాకుండా చూసుకోవాలన్నారు. వారికి కలిగే సందేహాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జయ కాగడ, అధ్యాపక బృందం, 70 మంది ఎన్సిసి విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే కాలేరు



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయటంతో పాటు కొత్త అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో లో-ప్రెషర్ మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎంలు విష్ణువర్ధన్, సన్యాసిరావు, మేనేజర్లు రోహిత్, బాహన, షాకీర్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాల నివారణ



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలు నివారణ సాధ్యమవుతుందని బేగంపేట ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్రాజు అన్నారు. ట్రాఫిక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గురువారం బర్కత్‌పుర నపతుంగ విద్యా సంస్థలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరరహిత తెలంగాణ నిర్మాణమే పోలీసుల లక్ష్యమన్నారు. దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, ఏకాగ్రత ప్రతి విద్యార్థికీ తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా బాలికలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనీ, సిగ్నల్ జంపింగ్స్‌కు పాల్పడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో నపతుంగ కళాశాల ప్రిన్సిపాల్ రాఘవేంద్రకలకర్ణి, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, కర్నాకట శిక్షణా సమితి అధ్యక్షుడు టి.రామమూర్తి, సంయుక్త కార్యదర్శి కృష్ణపురోహిత్, ట్రాఫిక్ సిబ్బంది ఎస్.వెంకట ప్రసాద్. చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 25 తేదీ నుంచి గోషామహల్ అసెంబ్లీ నియోజకర్గంలో నిర్వహించనున్న "ఆశిష్ కుమార్ - ఆయుష్ కేంద్ర" (ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం) పోస్టర్ ను బీఆర్ఎస్ నగర అధ్యక్షులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును కలిసిన జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన మూడు జర్నలిస్టు సంఘాల (టీయుడబ్ల్యూ జే-హెచ్ 143, టీఎస్ డబ్ల్యూజె, టీజేయుఎఫ్) ప్రతినిధులు, కమిటీ సభ్యులు తెలంగాణ శాసనమండలి విప్, మేడ్చల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని గురువారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆస్కాని మారుతి సాగర్, రంగు వెంకటేష్ గౌడ్, సుధీర్ మంకాల, కె.వెంకట్, గడ్డమీది బాలరాజ్ గౌడ్, కోటగడ్డ శ్రీనివాస్, శేఖర్, చింతల్ శ్రీను, అశోక్, శివాజీ పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆర్టీసీ డిపోలో వాటర్ కూలర్ ఏర్పాటు



నవతెలంగాణ- మేడ్చల్
వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మేడ్చల్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న సిబ్బంది దాహార్తిని తీర్చడానికి మనోహరాబాద్ మండల వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు విరాళంగా అందజేసిన వాటర్ కూలర్‌ను గురువారం డిపో ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు వారిని శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

- **రోడ్డు విస్తరణలో అడ్డంకులను తొలగించి విస్తరణకు చర్యలు చేపట్టాలి**
- **హెచ్ఎమ్‌టి శాతవాహన లింక్ రోడ్డు ప్రజల సౌకర్యార్థం పూర్తయ్యేలా చర్యలు**
- **ఎల్లమ్మ చెరువులో మురుగు నీరు కలవకుండా పైప్ లైన్ ఏర్పాటు**
- **ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ**
- **ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ గాంధీ**



నవతెలంగాణ - కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణలో భాగంగా, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ఉష ముళ్ళపూడి కమాన్ నుండి ఎల్లమ్మ బండ మీదుగా గాజుల రామారం వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై వంద ఫీట్ల రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై కార్పొరేటర్‌తో కలిసి ఉష ముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్రగా స్వయంగా నడుచుకుంటూ వెళ్ళి సమస్యను పరిశీలించడం జరిగిందని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. వంద ఫీట్ల రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, ప్రణాళికను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన రోడ్డు విస్తరణ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను ప్రభుత్వ విప్ గాంధీ ఆదేశించడం జరిగింది. రోడ్డు విస్తరణ పనులపై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగిందని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, వంద ఫీట్ రోడ్డు రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, ఈ వంద ఫీట్ల రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను గాంధీ ఆదేశించారు. ప్రభుత్వం ట్రాఫిక్ సమస్య నివారణకై నాణ్యమైన, మన్నిక గల రోడ్లను నిర్మించి, ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని గాంధీ తెలియ జేశారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని, రోడ్డు విస్తరణపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా ఎల్లమ్మ చెరువు నుండి హెచ్ఎమ్‌టి శాతవాహనకు వెళ్లే రోడ్డు పై కోర్టుకు సరిపడా సమాచారం అందచేసి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డును వెంటనే వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణలో భాగంగా మురుగు నీరు కలవకుండా డ్రైనేజీ పైప్‌లైన్ ఔట్‌లెట్ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గాంధీ అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశీనాథ్ యాదవ్, పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, కిషన్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రోత్సాహం ముఖ్యం



హోం మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-కల్చరల్
ఒక వ్యక్తి ఏ రంగంలోనైనా అభివృద్ధి చెందాలంటే ప్రోత్సాహం, ప్రశంస ముఖ్యమని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఇటీవల మరణించిన దర్శకులు డాక్టర్ కే.విశ్వనాథ్, గాయని వాణీ జయరామ్‌లను స్మరిస్తూ రవీంద్రభారతి ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సెల్వెల్ కార్పొరేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్తంగా సినీ సుస్వరాలు పేరిట కార్యక్రమం నిర్వహించారు. సినీ గీతాలను ప్రముఖ గాయని అమని, సహా గాయకులు సీత, మంజుల, స్వర కల్యాణి, సుభాష్, రాజన్‌లతో కలసి మధురంగా గానం చేశారు. మంజుల శిష్యుల కూచిపూడి నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహమూద్ అలీ పాల్గొని తిరుమల గ్రూప్ అధినేత నంగా నూరి చంద్రశేఖర్ దంపతులను సత్కరించారు. ఆధ్యాత్మిక కళా సేవా ప్రపూర్ణ బిరుదుతో బీమా ప్రసన్నలక్ష్మి, బంగారయ్య దంపతులకు సేవారత్న పురస్కారం బహుకరించారు. వేదికపై పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్, విజయకుమార్, నిర్మల ప్రభాకర్, కథక్ ఆంజి బాబు, ఆనంది రెడ్డి కుసుమ భోగ రాజు, మిత్ర తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కంటి పరీక్షలు చేయించుకుంటున్న మహిళలను ఆప్యాయంగా అమ్మ అంటూ, పలకరించి కంటి పరీక్షలు మంచిగా చేస్తున్నారా అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మహిళలను అడిగి తెలుసుకున్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ముందు చూపుతో రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నారు. ప్రజలు అందరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు.

ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, వారాల వినోద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహకల్ప కాలనీవాసుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తా

కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్, గృహకల్ప కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. గృహకల్పలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి పాదయాత్ర చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని. సాయంత్రం వేళల్లో దోమలు, ఈగలు వ్యాప్తి చెందడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. త్వరలోనే కాలనీలో అంతర్గత రోడ్లు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పార్టీలకతీతంగా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగ సంతోష్, ప్రభాకర్, వనం శీను, ఆంజనేయులు, భాస్కర్, హనుమంతు, వెంకటస్వామి, భూపతిరెడ్డి, దుర్గయ్య, స్థానిక కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ రొండా మల్లారెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రముఖ సంఘ సేవకులు, డాక్టర్ రోండా మల్లారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ గురువారం నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.అనంతరం మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఈనెల 12వ తేదీన నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కొరకు నిరంతరం కృషిచేస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసేంతవరకు పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల కమిటీని గుర్తించి తాము కోరుతున్న డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డికి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొత్వల్ దయానంద్, ప్రధాన కార్యదర్శి పి.సురేందర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌గౌడ్, జంగా సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ పెంటమ్ స్వామిలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ సభ్యులు పి.సందీప్ కుమార్, బి.వంశీధర్,సంతోష్ రెడ్డి,కృష్ణ యాదవ్,న రసింహ గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- **బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు**



నవతెలంగాణ-కేపీహెచ్‌బి
అభివృద్ధి పనులలో జాప్యం వహించకుండ త్వరితగతిన పూర్తిచేయాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఉమెన్ అండ్ చిల్డ్రన్ పార్క్ డెవలప్‌మెంట్ పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం కార్పొరేటర్ శిరీషబాబురావు షటిల్ కోర్ట్, వాకింగ్‌ట్రాక్, యోగాస్పేస్, చిల్డ్రన్ ఎక్విప్‌మెంట్ ఏరియా పనులను పరిశీలించారు. అనంతరం ఆంజనేయనగర్, వంశధార స్కూల్ దగ్గర జరుగుతున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారికొరకు ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఫలితంగా పార్కులు పచ్చదనంతో కళకళలాడే వైభవం సంతరించుకుందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్ కుమార్, శారద, శ్రీశైలం పాల్గొన్నారు

కాలనీలు, బస్తీల్లో ఎమ్మెల్యే 'ప్రగతి యాత్ర'



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం 129 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర"లో భాగంగా గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటనలో మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ...అన్యాయానికి తావు లేకుండా ప్రజా సమస్యలను తీర్చే ఆత్మీయునిగా ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీరామ్‌నగర్ కాలనీ మీదుగా పాదయాత్ర చేస్తూ వేమన నగర్, శ్రీకృష్ణ నగర్, సోనియా గాంధీ నగర్, కార్తీక్ వెంచర్ స్పేస్‌లలో అభివృద్ధి పనులను పరిశీలించి, అక్కడక్కడా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారు అందుకోవాలని సూచించారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో రూ.3.49కోట్లతో కొత్త కుంట నుండి పెద్ద చెరువు వరకు చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ రూ.48లక్షలతో సీసీ రోడ్లు రూ.1.50 కోట్లతో కొత్తకుంటకు డ్రైనేజీ మళ్లింపు పైపు లైన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మన్నె బాలేష్, మన్నె రాజు, వారాల వినోద్ కుమార్, యాదిరెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మధుమోహన్, రెహమాన్, దొడ్ల శ్రీనివాస్, అరుణ, చంద్రశేఖర్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, కసింబి, సుధాకర్ రెడ్డి, ముకుందరావు, సాజిద్, ప్రభుదాస్, కలీం, మరియు బస్తీలవాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDIL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR
O.S.No. 439 of 2022

Between:
Yerkala Pandu alias Pandu Goud ... Plaintiff
AND
Gandham Vijay Kumar alias Vijay Rao ... Defendant

To, 1). Gandham Vijay Kumar alias Vijay Rao, R/o. H.No. 8-2-92, New Maruthi Nagar, Behind Manda Mallamma Function Hall, Hanuman Temople, karmanghat-500070

NOTICE

That the above named plaintiffs filed the above suit for Recovery of Money against you and the said case has been posted on 27.02.2023 before the above mentioned Court for your appearance. Therefore, can appear before the above mentioned court on the above said date at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT //

Sd/- M/s. M. GIRI RAJASHEKHAR REDDY.J, G. PRASHANTH
Advocates,
3-6-203/1, Adj.to Maqdoom Bhavan, Street No.15, Himayath Nagar, Hyderabad- 500029

IN THE COURT OF THE HON'BLE Ist ADDL. CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISRICT, UPPAL, AT:: NTR NAGAR
O.S.NO 761 OF 2021

Between:
BANK OF INDIA,Boduppal Branch Medchal-Malkajgiri Dist Hyderabad ...Plaintiff-Bank
AND
1. S.Satish Kumar, S/o. Sadurla Devanand Aged: about 38 years, Occ: Business H.No.6-121/2, Indiranagar Colony Boduppal, Medipally Mandal Medchal-Malkajgiri Dist
2.S.Devanand, S/o. S.Krishna Employee in TSRTC Kushaiguda Bus Depot Kushaiguda Medchal-Malkajgiri Dist ...Defendants

Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs. 1,17,000/- together with interest and costs. The said suit stands posted to 06-03-2023 for your appearance either in person or through your advocate at 10.30 AM. If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte

By Order of the Court

S/d.
M. Saidaiah
M. Devender Reddy
Advocates
Plot No.204, 2 nd Floor,Sri Nilaya Residency,Green Park Colony Karmanghat,Hyderabad
Counsels for Plaintiff

IN THE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION-III AT HYDERABAD
C.C. No. 792 of 2022

Between :
Pegallapati Sreenivasa Rao, S/o. Seetharama Rao, Aged about 56 years, Occupation: Private Employee, Villa No.35, Manvitas Gokulam, Near Volvo Service Centre, Bachupally, Medchal-Malkajgiri District, Telangana 500090. Mobile No.7702933005 ....Complainant
AND
M/s. Agrim Towers Private Limited Rep. by its Director Sales, Mr. Anjan Kumar, Flat No.270F. Road No.10, Jubilee Hills. Hyderabad, Telangana 500033. ....Opposite Party

As the Opposite Party herein not received the summons in the above said C.C.No.792/2022, so that the Hon'ble District Commission III directed to give Paper Publication for your appearance on 23-03-2023 by 10:30AM failing which the Hon'ble Court may take appropriate steps against you in the above C.C.
Place: Hyderabad Date : 24-02-2023

//By the Order of the Court//
Mukunda Rama Murty & Shailaja,
Advocates,
Flat No.202, Dollfme Estates, A Block, Opp.Janapriya Estates 3rd Phase, Miyapur, Hyderabad-49
Cell No:9399333718

IN THE COURT OF THE HON'BLE XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
I.A.No. 2182 of 2022
IN
A.S.No. 49 of 2022

BETWEEN:
Ravula Sumitra ...Petitioner/Appellant
AND
A Jahangir & others ...Respondents/Respondents

To
Respondent No.21: A Naresh, S/o A. Satyanarayana, aged about 35 years, Occ:Business, R/o H.No. 1-11-167, Shamlal Building, Begumpet, Hyderabad.
Respondent No.23: A. Radhika, D/o A. Satyanarayana, aged about 30 years, Occ:Doctor, R/o H.No. 1-11-167, Shamlal Building, Begumpet, Hyderabad.

My client, Ravula Sumitra filed a petition in IA No. 2182 of 2022 in AS No. 49 of 2022 under Order XXII, Rule 4, R/W Section 151 of CPC for bringing LRs of deceased A. Satyanarayana (respondent No.14) on the file of the Hon'ble XI Addl. Chief Judge, City Civil Court at Hyderabad stands posted to 21-03-2023 for your appearance either in person or through Advocate before the Hon'ble Court at 10.30 a.m., if you fail to appear on the said date, the matter will be decided in your absence. Take notice accordingly.

BY ORDER OF THE HON'BLE COURT
P. CHANDRASEKHAR,
Advocate,
1-8-700/16, Padma Colony, Nallakunta, Hyderabad-500 044.Cell No.98665 99015

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE & JMFC COURT.AURAD-B, DIST. BIDAR.
MVC.No.271/2020.

1. Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occ: Houehold R/o Village Savli Tq. Mukhed Dist. Nanded, Now at Bonthi, Tq. Aurad B Dist. Bidar.
2. Divya D/o Late, Nurathi, 16 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
3. Deesha D/o Late, Nurathi, Age: 14 years MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
4. Nisha D/o Late, Nurathi, Age: 12 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
5. Vyshnavi D/o Late, Nurathi, Age: 11 years, MUG of Yielder Sister, Dipa D/o Late,Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq Mukhed.
6. Asha D/o Late, Nurathi, Age: 9 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Bonthi Tq. Aurad.B Dist. Bidar ....Claimants.

-Versus-

1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owner of Motor Cab TATA INDICA R/o H.No.2-2-996 Dhobhi-Galli, Vadal Basthi Amberpet, Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICA TS-11 UB-3958)
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Occu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICATS-11 UB-3958) ....Respondents.

Sub:- claim petition U/s 166 of M.V.Act.,
To,
1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owne of Motor Cab TATA INDICA R/o H.NO.2-2-996 Dhobhi-Galll, Vadal Basthi Amberpe Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICATS-11 UB-3958).
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Ocu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICA TS-11 UB-3958).

Whereas, the above named claimants has filed the claim U/sec 166 of MV Act grant of compensation on accidental Death, agents Respondent No.1 and 2 Motor cab TATA INDICA, TS-11 UB-3958 that court has issued notices many times to all of you but the same were returned Un-served and hence this proclamation being issued calling upon of you to appear in person or through advocate duly instructed to answer the claim on 18-03-2023, 11.00 am failing of which you will be set exparte, and case will be proceeded against you in the above said claim in accordance with law.

Take notice that, in default of your appearance on the day before mentioned the suit/appeal, claim will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//
CHIEF MINISTERIAL OFFICER)
LAXUMAN CHIDRIKAR
senior civil judge and jmfc court Aurad B

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE & JMFC COURT.AURAD-B, DIST. BIDAR.
MVC.No.269/2020.

1. Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occ: Houehold R/o Village Savli Tq. Mukhed Dist. Nanded, Now at Bonthi, Tq. Aurad B Dist. Bidar.
2. Divya D/o Late, Nurathi, 16 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
3. Deesha D/o Late, Nurathi, Age: 14 years MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
4. Nisha D/o Late, Nurathi, Age: 12 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
5. Vyshnavi D/o Late, Nurathi, Age: 11 years, MUG of Yielder Sister, Dipa D/o Late,Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq Mukhed.
6. Asha D/o Late, Nurathi, Age: 9 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Bonthi Tq. Aurad.B Dist. Bidar ....Claimants.

-Versus-

1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owner of Motor Cab TATA INDICA R/o H.No.2-2-996 Dhobhi-Galli, Vadal Basthi Amberpet, Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICA TS-11 UB-3958)
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Occu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICATS-11 UB-3958) ....Respondents.

Sub:- claim petition U/s 166 of M.V.Act.,
To,
1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owne of Motor Cab TATA INDICA R/o H.NO.2-2-996 Dhobhi-Galll, Vadal Basthi Amberpe Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICATS-11 UB-3958).
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Ocu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICA TS-11 UB-3958).

Whereas, the above named claimants has filed the claim U/sec 166 of MV Act grant of compensation on accidental Death, agents Respondent No.1 and 2 Motor cab TATA INDICA, TS-11 UB-3958 that court has issued notices many times to all of you but the same were returned Un-served and hence this proclamation being issued calling upon of you to appear in person or through advocate duly instructed to answer the claim on 18-03-2023, 11.00 am failing of which you will be set exparte, and case will be proceeded against you in the above said claim in accordance with law.

Take notice that, in default of your appearance on the day before mentioned the suit/appeal, claim will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//
CHIEF MINISTERIAL OFFICER)
LAXUMAN CHIDRIKAR
senior civil judge and jmfc court Aurad B

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE & JMFC COURT.AURAD-B, DIST. BIDAR.
MVC.No.270/2020.

1. Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occ: Houehold R/o Village Savli Tq. Mukhed Dist. Nanded, Now at Bonthi, Tq. Aurad B Dist. Bidar.
2. Divya D/o Late, Nurathi, 16 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
3. Deesha D/o Late, Nurathi, Age: 14 years MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
4. Nisha D/o Late, Nurathi, Age: 12 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David, Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq. Mukhed.
5. Vyshnavi D/o Late, Nurathi, Age: 11 years, MUG of Yielder Sister, Dipa D/o Late,Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Savali Tq Mukhed.
6. Asha D/o Late, Nurathi, Age: 9 years, MUG of Yielder Sister, Dipa D/o Late, Nurathi, W/o David Jahire, Age: 20 years, Occu: Household R/o Bonthi Tq. Aurad.B Dist. Bidar ....Claimants.

-Versus-

1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owner of Motor Cab TATA INDICA R/o H.No.2-2-996 Dhobhi-Galli, Vadal Basthi Amberpet, Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICA TS-11 UB-3958)
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Occu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICATS-11 UB-3958) ....Respondents.

Sub:- claim petition U/s 166 of M.V.Act.,
To,
1. MD, Imran Khan S/o MD, Chand Khan, Age, Major Occu: Privet work and owne of Motor Cab TATA INDICA R/o H.NO.2-2-996 Dhobhi-Galll, Vadal Basthi Amberpe Hyderabad(TS) 500013. (Owner of Motor Cab TATA INDICATS-11 UB-3958).
2. D. HougiRao S/o D. Nagnath Suresh Age: Major Ocu: Driver of Motor Cab TATA INDICA TS 111 UB-3958 R/o H.No.2-3-790/B/10 Shanti Nagar Golnaka, Amberpet,Hyderabad (TS) 500013 and Bhavani-Dabaka (Driver of Motor Cab TATA INDICA TS-11 UB-3958).

Whereas, the above named claimants has filed the claim U/sec 166 of MV Act grant of compensation on accidental Death, agents Respondent No.1 and 2 Motor cab TATA INDICA, TS-11 UB-3958 that court has issued notices many times to all of you but the same were returned Un-served and hence this proclamation being issued calling upon of you to appear in person or through advocate duly instructed to answer the claim on 18-03-2023, 11.00 am failing of which you will be set exparte, and case will be proceeded against you in the above said claim in accordance with law.

Take notice that, in default of your appearance on the day before mentioned the suit/appeal, claim will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//
CHIEF MINISTERIAL OFFICER)
LAXUMAN CHIDRIKAR
senior civil judge and jmfc court Aurad B

ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలి

హెచ్‌సీఏ అకౌంట్లపై ఏకసభ్య కమిటీకి శివలాల్ వినతి

జస్టిస్ నాగేశ్వరరావుతో హెచ్‌సీఏ అధికారుల సమావేశం

నవతెలంగాణ, హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) 2019-2022 అకౌంట్లను ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని సుప్రీంకోర్టు నియమిత ఏకసభ్య కమిటీని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు ఎస్. శివలాల్ యాదవ్ కోరారు. 'హెచ్‌సీఏలో చోటుచేసుకున్న అక్రమ పనుల గురించి జస్టిస్ నాగేశ్వర రావుకు వివరించాను. అందుకు కారణమైన వ్యక్తి ఎవరో తెలియజేశాను. జనరల్ బాడీ సమావేశంలో అకౌంట్లకు ఆమోదం తెలపని కారణంగా రూ.100 కోట్ల నిధులను బీసీసీఐ నిలిపివేసింది. ఎన్నికైన పాలకవర్గంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కమిటీని కోరాను' అని శివలాల్ యాదవ్ తెలిపారు. జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు ఏక సభ్య కమిటీ గురువారం ఉప్పల్ స్టేడియంలో హెచ్‌సీఏ అధికారులతో సమావేశమయ్యారు. తాజా మాజీ ఆఫీస్ బేరర్లు మహ్మద్ అజహరుద్దీన్, ఆర్. విజయానంద్, జాన్ మనోజ్, అనురాధ, నరేశ్ అగర్వాల్, సురేందర్ అగర్వాల్ సహా బడ్డింగ్ స్టార్స్, చార్మినార్ క్రికెట్ క్లబ్ ప్రతినిధులు ఏకసభ్య కమిటీని కలిశారు.

మరో రెండు వారాలు!

- రెజ్లింగ్ సమాఖ్యపై విచారణ గడువు పొడగింపు
- డబ్ల్యూఎఫ్ఐ పర్యవేక్షణ బాధ్యతలు సైతం..




న్యూఢిల్లీ : దేశ క్రీడా రంగాన్ని ఓ కుదుపు కుదేపిన భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల అంశంలో విచారణ కమిటీ గడువును మరో రెండు వారాలు పొడగించారు. జాతీయ శిక్షణ శిబిరాల్లో జూనియర్, సీనియర్ మహిళా రెజ్లర్లను బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సహా జాతీయ కోచ్‌లు లైంగిక వేధింపులకు గురి చేశారంటూ.. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, అన్షు మాలిక్, బజరంగ్ పూనియా, రవి దహియాలు మూడు రోజుల పాటు న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. రెజ్లర్ల ఆందోళనకు దిగొచ్చిన కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ సారథ్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ కాలంలో భారత రెజ్లింగ్ సమాఖ్య రోజువారీ వ్యవహారాలను చూసుకునే బాధ్యతలను సైతం మేరీకోమ్ కమిటీని అప్పగించారు. జనవరి 23న ఏర్పాటైన విచారణ, పర్యవేక్షణ కమిటీ నెల రోజుల్లో నివేదిక అందజేయాల్సి ఉంది. అయితే, విచారణ నివేదిక సమర్పించేందుకు మరో రెండు వారాల సమయం అవసరమని మేరీకోమ్ కోరింది. దీంతో మేరీకోమ్ కమిటీని మరో రెండు వారాలు పొడగిస్తూ కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ రెండు వారాల సమయంలో భారత రెజ్లింగ్ సమాఖ్య పర్యవేక్షణ బాధ్యతలను సైతం కమిటీ చూసుకోనుంది. రెజ్లర్ యోగేశ్వర్ దత్, మాజీ షట్లర్ తృప్తి, సాయ్ మిషన్ ఒలింపిక్ సెల్ సభ్యులు రాధికా శ్రీమాన్, సాయ్ మాజీ అధికారి రాజేశ్ రాజగోపాలన్, రెజ్లర్ బబితా ఫోగట్‌లో విచారణ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

కథ ముగిసింది



కథ ముగిసింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత అమ్మాయిలు పోరాడి ఓడారు. ఉత్కంఠ సెమీస్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా రికార్డు స్థాయిలో టైటిల్ పోరుకు చేరుకుంది. 173 పరుగుల ఛేదనలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (52), జెమీమా రొడ్రిగస్ (43) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో మోత మోగించినా.. అదృష్టం ఆస్ట్రేలియా వైపు నిలిచింది!. అనూహ్యంగా హర్మన్‌ప్రీత్ రనౌట్‌తో మ్యాచ్ భారత్ చేజారింది. మూనీ (54), లానింగ్ (49) మెరుపులతో తొలుత ఆస్ట్రేలియా 172 పరుగులు చేసింది.

- సెమీస్‌లో పోరాడి ఓడిన భారత్
- ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆస్ట్రేలియా
- ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్

నవతెలంగాణ-కేప్‌టౌన్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి భారత్ నిష్క్రమించింది. తొలి సెమీఫైనల్లో భారత్‌పై 5 పరుగుల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా ఫైనల్లోకి ప్రవేశించింది. 173 పరుగుల భారీ ఛేదనలో భారత్ 167 పరుగులే చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (52, 34 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రొడ్రిగస్ (43, 24 బంతుల్లో 6 ఫోర్లు) ఛేదనలో కదం తొక్కారు. 28/3తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న భారత్‌కు గెలుపు ఆశలు కల్పించారు. హర్మన్, జెమీమా ఇన్నింగ్స్‌లతో భారత్ ఫైనల్స్‌పై కన్నేసినా.. చివర్లో కథ అడ్డం తిరిగింది. అనూహ్యంగా హర్మన్ రనౌట్‌గా నిష్క్రమించటంతో మ్యాచ్ ఆసీస్ చేతుల్లోకి వెళ్లిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 172 పరుగుల భారీ స్కోరు చేసింది. సులువైన క్యాచులు నేలపాలు కావటంతో బెత్ మూనీ (54, 37 బంతుల్లో 7 ఫోర్లు,1 సిక్స్), మెగ్ లానింగ్ (49 నాటౌట్, 34 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) దంచికొట్టారు. ఫీల్డింగ్ లోపాలకు తోడు చివరి ఐదు ఓవర్లలో 61 పరుగులు కోల్పోవటం భారత్‌ను దెబ్బతీసింది.

హర్మన్, జెమీమా పోరాడినా.. : భారీ ఛేదనలో ఓపెనర్లు విఫలమయ్యారు. షెఫాలీ (9), మంధాన (2) సహా యస్తికా భాటియా (4) చేతులెత్తేశారు. 28 పరుగులకే 3 వికెట్లు చేజార్చుకున్న భారత్ ఓటమికి సిద్ధమైంది. కానీ జెమీమా (43), హర్మన్‌ప్రీత్ (52) ఒత్తిడికి లోనవలేదు. ఎదుర్కొన్న తొలి బంతులనే బౌండరీలుగా మలిచి ధనాధన్‌ను తెరలేపారు. ఈ ఇద్దరు క్రీజులో ఉండగా భారత్ గెలుపు దిశగా దూసుకెళ్లింది. అర్ధ సెంచరీ ముంగిట జెమీమా నిష్క్రమించినా.. రిచా ఘోష్ (14) తోడుగా హర్మన్‌ప్రీత్ చెలరేగింది. సులువైన రెండో పరుగు ముగించే క్రమంలో క్రీజు ముంగిట బ్యాట్ స్ట్రక్ కావటంతో హర్మన్‌ప్రీత్ రనౌట్‌గా వెనుదిరిగింది. దీప్తి శర్మ (20 నాటౌట్), స్నేV రానా (11) పోరాడినా ఫలితం దక్కలేదు. 20 ఓవర్లలో 167 పరుగులే చేసిన భారత్ 5 పరుగు తేడాతో ప్రపంచకప్ ఫైనల్‌కు దూరమైంది.

మూనీ, లానింగ్ మెరిసి : తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాకు ఓపెనర్లు శుభారంభం అందించారు. కొత్త బంతితో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసినా.. అలీసా హీలే (25), బెత్ మూనీ (54) తొలి వికెట్‌కు 52 పరుగులు జోడించారు. పవర్‌ప్లేలోనే 43 పరుగులు పిండుకున్న ఓపెనర్లు భారీ స్కోరు గట్టి పునాది వేశారు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 34 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన మూనీ నిష్క్రమించినా.. మిడిల్ ఆర్డర్‌లో కెప్టెన్ మెగ్ లానింగ్ (49 నాటౌట్), ఆష్లె గార్డ్‌నర్ (31) ధనాధన్ జోరు చూపించారు. ఈ ఇద్దరూ క్రమం తప్పకుండా బౌండరీలు సాధించారు. 18.5 ఓవర్లలో 150 పరుగుల మార్క్ దాటిన ఆస్ట్రేలియా.. చివరి ఓవర్లో 18 పరుగులు పిండుకుంది. రేణుక సింగ్ ఠాకూర్ తొలి, చివరి బంతికి సిక్సర్లు సమర్పించుకుంది. మెగ్ లానింగ్ కెప్టెన్సీ విధ్వంసం చూపించగా, గార్డ్‌నర్ ఐదు బౌండరీలతో చెలరేగింది. భారత బౌలర్లలో శిఖా పాండే రెండు వికెట్లు పడగొట్టగా.. దీప్తి, రాధ యాదవ్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా మహిళలు : అలీసా హీలే (స్టంప్డ్) ఘోష్ (బి) రాధ 25, బెత్ మూనీ (సి) షెఫాలీ (బి) శిఖా 54, మెగ్ లానింగ్ నాటౌట్ 49, గార్డ్‌నర్ (బి) దీప్తి 31, గ్రేస్ హారిస్ (బి) శిఖా 7, ఎలిసీ పెర్రీ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం : (20 ఓవర్లలో 4 వికెట్లకు) 172.**

వికెట్ల పతనం : 1-52, 2-88, 3-141, 4-148.

బౌలింగ్ : రేణుక సింగ్ 4-0-41-0, దీప్తి శర్మ 4-0-30-1, శిఖా పాండే 4-0-32-2, రాధ యాదవ్ 4-0-35-1, స్నేహ్ రానా 4-0-33-0.

భారత మహిళలు : షెఫాలీ వర్మ (ఎల్బీ) స్కాట్ 9, మంధాన (ఎల్బీ) గార్డ్‌నర్ 2, భాటియా (రనౌట్) 4, రొడ్రిగస్ (సి) హీలే (బి) బ్రౌన్ 43, హర్మన్‌ప్రీత్ కౌర్ (రనౌట్) 52, రిచా ఘోష్ (సి) మెక్‌గ్రాత్ (బి) బ్రౌన్ 14, దీప్తి శర్మ నాటౌట్ 20, రాధ యాదవ్ (బి) జొనాసెన్ 11, శిఖా పాండే నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 11, **మొత్తం : (20 ఓవర్లలో 8 వికెట్లకు) 167.**

వికెట్ల పతనం : 1-11, 2-15, 3-28, 4-97, 5-133, 6-135, 7-157, 8-162.

బౌలింగ్ : గార్డ్‌నర్ 4-0-37-2, మేఘన్ స్కాట్ 4-0-34-1, డార్సీ బ్రౌన్ 4-0-18-2, ఎలిసీ పెర్రీ 1-0-14-0, జొనాసెన్ 3-0-22-1, జార్జియా 3-0-29-0, తహ్లియ 1-0-13-0.

సన్‌రైజర్స్‌కు కొత్త సారథి

- ఎడెన్ మార్క్‌రంకు కెప్టెన్సీ పగ్గాలు

హైదరాబాద్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ సరికొత్త సారథితో బరిలోకి దిగనుంది. ఎస్‌ఏ20 టీ20 అరంగేట్ర సీజన్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌ను చాంపియన్‌గా నిలిపిన దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఎడెన్ మార్క్‌రం.. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ 16లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మార్క్‌రం కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు సన్‌రైజర్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. కేన్ విలియన్స్‌ను వేలంలోకి వదిలేసిన హైదరాబాద్..ఈ ఏడాది వేలంలో నాయకత్వం వహించే స్థాయి ఆటగాడిని తీసుకోలేదు. భువనేశ్వర్ కుమార్, మయాంక్ అగర్వాల్‌లు నాయకత్వ రేసులో నిలిచారు. కానీ ఎస్‌ఏ20 టీ20 లీగ్‌లో మార్క్‌రం అటు కెప్టెన్‌గా, ఇటు ఆటగాడిగా విజయవంతం అయ్యాడు. చీఫ్ కోచ్ బ్రియాన్ లారా సహా ఇతర సహాయక సిబ్బంది సైతం మార్క్‌రంకు ఓటేశారు. ఆటగాళ్ల వేలంలో మార్క్‌రంను రూ.2.6 కోట్లను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. గత సీజన్‌లో బరిలో నిలిపింది. 12 ఇన్నింగ్స్‌ల్లో 139.05 స్ట్రయిక్‌రేట్, 47.62 సగటుతో 381 పరుగులు చేసిన మార్క్‌రం విమర్శకుల మెప్పు పొందాడు. ఇక ఈ ఏడాది ఎస్‌ఏ20లో సైతం మార్క్‌రం ఓ శతకం సహా 369 పరుగులు బాదాడు. 6.19 ఎకానమీతో 11 వికెట్లు సైతం ఖాతాలో వేసుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఏప్రిల్ 2న రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌తో ఐపీఎల్ టైటిల్ వేట షురూ చేయనుంది.





టైటిల్ కొడతాం!

- ప్రపంచంలోనే ఉత్తమ లీగ్‌గా వాలీబాల్
- హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ యజమాని అభిషేక్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్ : గ్రామీణ క్రీడ వాలీబాల్ అందరికీ తెలుసు, అందరూ ఏదో ఒక దశలో ఆడే ఉంటారు!. క్రికెట్‌ను అమితంగా ఇష్టపడే దేశంలో రెండో ఏడాదిలోనే వాలీబాల్ తనకంటూ ఓ గుర్తింపు సాధించింది. రానున్న కాలంలో ప్రపంచంలోనే ఉత్తమ స్పోర్ట్స్ లీగ్‌గా ప్రైమ్ వాలీబాల్ లీగ్ ఎదగనుందని హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ యజమాని అభిషేక్ రెడ్డి కనకాల అన్నారు. ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2 సీజన్ రెండో అంచె మ్యాచులకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం ఆతిథ్యం ఇచ్చింది. హైదరాబాద్ మ్యాచుల ముగింపు సందర్భంగా బ్లాక్‌హాక్స్ యజమాని అభిషేక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ప్రపంచంలోనే ఉత్తమ లీగ్ : 'ప్రైమ్ వాలీబాల్ రెండో సీజన్‌లోనే గొప్ప విజయం సాధించింది. టెలివిజన్, ఓటీటీ వేదికలో రికార్డు వీక్షణలు నమోదయ్యాయి. కోవిడ్ మహమ్మారి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తొలి సీజన్‌ను నిర్వహించాం. ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతగా రెండో సీజన్‌లో అభిమానుల సమక్షంలో హైదరాబాద్‌లో మ్యాచులు నిర్వహించాం. ఈ ఏడాది లీగ్‌లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. స్వదేశీ ఆటగాళ్లు గొప్పగా రాణిస్తున్నారు. విదేశీ ఆటగాళ్లను సబ్‌స్టిట్యూట్ చేసే స్థాయికి యువ ఆటగాళ్లు ఎదిగారు. బ్లాక్‌హాక్స్ సైతం యువకులపైనే పెట్టుబడి పెట్టింది. కెప్టెన్ గురు ప్రశాంత్ వయసు 23, బ్లాక్‌హాక్స్ జట్టు సగటు వయసు 22 మాత్రమే. లీగ్‌లోనే అత్యంత పిన్న వయస్కులను కలిగిన జట్టు హైదరాబాద్. కచ్చితంగా బ్లాక్‌హాక్స్ టైటిల్ కొడుతుంది. రానున్న సీజన్లలో ఈ యువ ఆటగాళ్లను అభిమానులు గుర్తు పెట్టుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో వాలీబాల్ చాంపియన్‌షిప్‌లు నిర్వహిస్తూ.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో ఆటను అభివృద్ధికి చేసేందుకు కృషి చేస్తున్నాం. త్వరలోనే హైదరాబాద్‌లో ప్రపంచ శ్రేణి సదుపాయాలతో వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేయనున్నాం. ప్రైమ్ వాలీబాల్ లీగ్ విజేత ప్రపంచ క్లబ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించనుంది. రెండో సీజన్లోనే ఈ లీగ్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. అనతి కాలంలోనే ప్రైమ్ వాలీబాల్ లీగ్ ప్రపంచంలోనే ఉత్తమ స్పోర్ట్స్ లీగ్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉంది. కమర్షియల్ కోణంలోనూ ప్రైమ్ వాలీబాల్ విజయవంతం సాధించటం ఆనందానిస్తోంది' అని అభిషేక్ రెడ్డి తెలిపారు.

నవచిత్రం

జస్ట్ మిస్..



విశాల్

ప్రమాదాలకు మారుపేరుగా విశాల్ తన పేరుని మరోసారి సార్థకం చేసుకున్నారు. లేటెస్ట్‌గా ఆయన ఓ భారీ ప్రమాదం నుంచి బయటపడి హాట్ టాపిక్‌గా నిలిచారు.

ఆయన ప్రస్తుతం అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో 'మార్క్ ఆంటోని' చిత్రంలో నటిస్తున్నారు. ఫైట్‌ని చిత్రీకరిస్తున్న తరుణంలో ఓ భారీ ట్రక్ అదుపు తప్పి విశాల్‌తోపాటు జూనియర్ ఆర్టిస్టుల వైపు దూసుకొచ్చింది. అదే టైమ్‌లో అందరూ అప్రమత్తం కావడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. లేకపోతే విశాల్ ప్రాణాలు దక్కి ఉండి కావు అంటూ దర్శకుడు అధిక్ రవిచంద్రన్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని షేర్ చేసి, అందర్నీ షాక్‌కి గురి చేశారు.

యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్

శ్రీమతి ఉష శ్రీ సమర్పణలో శ్రీ దత్తాత్రేయ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న చిత్రం 'మిస్టర్ కళ్యాణ్'. ఫ్యామిలీ, లవ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో మాన్యం కృష్ణ, అర్చన హీరో, హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాతో పండు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాత ఎస్.వి.సుబ్బారెడ్డి ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు.

సప్తగిరి, ధనరాజ్, తాగుబోతు రమేష్ ముఖ్య పాత్రల్లో నటించిన ఈ సినిమా చిత్రీకరణ వైజాగ్, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగింది. అలాగే లడక్‌లోని అందమైన లొకేషన్స్‌లో ఈ సినిమాలోని ఓ ప్రత్యేక పాటను షూట్ చేశారు.

తాజాగా ఈచిత్ర ట్రైలర్‌ను 'ధమాకా' దర్శకుడు త్రినాథ్ నక్కిన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. మేకింగ్, లొకేషన్స్, డైలాగ్స్ అన్నీ బాగున్నాయి. అందరూ ఆర్టిస్ట్లు బాగా చేశారు. దర్శకుడు పండుకు, అలాగే నిర్మాత సుబ్బారెడ్డికి ఈ సినిమా మంచి విజయం సాధించి, వారు మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సుక్కు, సినిమాటోగ్రఫీ: నానాజీ. ఎంవి.గోపి, ఎడిటర్: వినోద్ అద్వయ్, డాన్స్: అనీష్, ఫైట్స్: మల్లేష్.



మాన్యం కృష్ణ, అర్చన

కనుల చాటు మేఘమా..

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'.

ఈ చిత్రానికి టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు. శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. 'కళ్యాణ వైభోగమే' చిత్రం తర్వాత నాగశౌర్య, మాళవిక నాయర్ ఈ చిత్రంలో జంటగా నటిస్తున్నారు.

మార్చి 17న ఈ చిత్రం థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో కళ్యాణి మాలిక్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'కనుల చాటు మేఘమా' అంటూ సాగే మొదటి పాటను తాజాగా మేకర్స్ విడుదల చేశారు.

ఈ పాట రచయిత లక్ష్మీ భూపాల్ మాట్లాడుతూ, 'ఒకప్పుడు నాకు నచ్చిన కాంబినేషన్ వంశీ, ఇళయరాజా.. ఇప్పుడు ఈ జనరేషన్‌లో అలాంటి కాంబినేషన్ శ్రీనివాస్ అవసరాల, కల్యాణి మాలిక్.. వాళ్లిద్దరి కలయికతో వచ్చే సినిమాల్లో పాటలకి ప్రత్యేకత ఉంటుంది.. అందమైన మెలోడీ ఉంటుంది.. ఈ సినిమాలో వారి కాంబినేషన్‌లో చాలా చక్కటి మెలోడీ ట్యూన్‌కి పాట రాసే అవకాశం నాకు రావడం నిజంగా అదృష్టం. చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో గుర్తుండిపోయే పాట' అని అన్నారు.

'కళ్యాణ్ ఒక అద్భుతమైన మెలోడీని స్వరపరిచారు. లక్ష్మీ భూపాల మంచి సోల్ ఫుల్ లిరిక్స్ అందించారు. ఇంత మంచి పాటను ఎవరి చేత పాడించాలి అనుకున్నప్పుడు.. ఆభాస్ జోషి గుర్తొచ్చాడు. ఈ పాట చాలా తృప్తిని, చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి పాటలు చాలా అరుదుగా వస్తాయి' అని దర్శకుడు శ్రీనివాస్ అవసరాల తెలిపారు. సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ మాట్లాడుతూ, 'ఇది నాకు అంత్యంత ఇష్టమైన సినిమా. అంత్యంత మంచి సినిమా. కూడా. 'కనుల చాటు' పాట నాకు ఎంతో ఇష్టమైనది' అని తెలిపారు.



మాళవిక నాయర్, నాగశౌర్య

నేనే నా..?

రెజీనా



ఎస్వీ సినిమాస్ తమిళ చలనచిత్ర పరిశ్రమలో ప్రసిద్ధ నిర్మాణ, పంపిణీ సంస్థలలో ఒకటిగా పేరొందింది. అద్భుతమైన ప్రాజెక్ట్‌లను అందిస్తున్న ఎస్వీ సినిమాస్ తెలుగు పరిశ్రమలోకి తొలి అడుగు వేస్తోంది. రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలో కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన చిత్రం 'నేనే నా'.

ఆపిల్ ట్రీ స్టూడియోస్ పై రాజశేఖర్ వర్మ నిర్మించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ థియేట్రికల్, నాన్-థియేట్రికల్ రైట్స్‌ని ఎస్వీ సినిమాస్ దక్కించుకుంది. ఇంతకముందు రాజశేఖర్ 'జాంబీ రెడ్డి' వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని నిర్మించారు. 1920, ప్రస్తుతం - రెండు విభిన్న కాలాల నేపథ్యంలో సెట్ చేయబడిన ఫాంటసీ-అడ్వెంచర్ థ్రిల్లర్ 'నేనే నా'.

రెజీనా కసాండ్రా ఒక పురావస్తు శాస్త్రవేత్త పాత్రను పోషిస్తుంది. ఆమె కొన్ని ప్రత్యేకమైన పురాతన వస్తువులను వెలికితీసే మిషన్ సమయంలో మిస్టీరియస్ సంఘటనలకు దారి తీస్తుంది. వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, అక్షర గౌడ, జయప్రకాష్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ సినిమా ప్రేక్షకులకు సమ్మర్ ట్రీట్ కానుందని చిత్ర యూనిట్ పేర్కొంది.

మూడు తరాల సంఘర్షణ

సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, మంజీరా రెడ్డి, అమీర్తా హాల్డర్ నటీనటులుగా తెరకెక్కుతున్న చిత్రం 'చిక్లెట్స్'. శ్రీనివాసన్ గురు సమర్పణలో యస్ యస్ బి ఫిల్మ్స్ పతాకంపై ముత్తు ఎం ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో రూపొందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన వేడుకకి ముఖ్య అతిథిగా వచ్చిన హీరో రామ్ కార్తీక్ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముత్తు.ఎం మాట్లాడుతూ, '90 జనరేషన్, 2 కె జనరేషన్ పిల్లలకు, పేరెంట్స్‌కు మధ్య జరుగుతున్నటు వంటి సంఘర్షణని ఈ సినిమాలో చెప్పాం. లవ్, ఎంటర్‌టైన్‌మెంట్, పేరెంట్స్ ఎమోషన్ ఇలా అన్ని వర్గాల వారికి నచ్చే విధంగా ఈ సినిమా. ఇలాంటి మంచి సినిమా చేసే అవకాశం కల్పించిన నిర్మాతకు ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని ఆశిస్తున్నాను' అని తెలిపారు. 'పేరెంట్స్, కిడ్స్ మధ్య ఉన్న అన్ని ఎమోషన్స్ కలిపి ఈ సినిమాను అందరూ వెళ్లి చూడచ్చు. ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని నిర్మాత శ్రీనివాసన్ గురు అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ డానియల్ మాట్లాడుతూ, 'ఇది 90 కిడ్స్ కోసం తీసిన సినిమాకు కాదు. 2 కె కిడ్స్ కోసం తీసిన ఈ సినిమాలో మంచి మెసేజ్ ఉంటుంది. చూసిన వారందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది' అని చెప్పారు. నాయికలు మంజీరా రెడ్డి, అమీర్తా హాల్డర్ మాట్లాడుతూ, 'ఇందులో మాకు మంచి పాత్రలు ఇచ్చారు. మనకు పేరెంట్స్ ఎంత సపోర్ట్ చేస్తున్నారో అంతే ఫ్రీడమ్ కూడా ఇస్తున్నారు. అయితే వారిచ్చిన ఫ్రీడమ్‌ను మిస్ యూజ్ చేసుకోకండి అని చెప్పే సినిమా ఇది' అని అన్నారు.

హీరో సాత్విక్ మాట్లాడుతూ,'పిల్లలు ఫ్రీడమ్‌ను ఎలా మిస్ యూజ్ చేసుకుంటున్నారు అనేది బాగా నచ్చి ఈ సినిమా చేశాను. యూత్ అందరికీ నచ్చే మంచి కంటెంట్‌తో వస్తున్న సినిమా ఇది' అని చెప్పారు.



మంజీరా రెడ్డి, సాత్విక్ వర్మ, అమీర్తా హాల్డర్

అనుకున్నది సాధించాలంటే

యువ కథానాయకుడు శ్రీ సింహా నటిస్తున్న తాజా చిత్రం 'భాగ్ సాలే'. గురువారం తన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీమ్ ఒక స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేశారు.

ప్రణీత్ సాయి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ వారి అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మిస్తున్నారు. అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ ఆద్యంతం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణంతర కార్యక్రమాలు జరుపుకుంటూ విడుదలకి సిద్ధంగా ఉంది.



శ్రీసింహా

బూత్ బంగ్లాలో భారీ ఫైట్



పాలిక్, బాహుబలి ప్రభాకర్, రమేష్ రావుల

'బాహుబలి' ప్రభాకర్ ప్రధాన పాత్రలో ఆర్.ఆర్.క్రియేషన్స్, పాలిక్ స్టూడియోస్ బేనర్స్ పై ప్రొడక్షన్ నెం.1గా ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. పాలిక్ (పాలిక్ శ్రీనివాస చారి) దర్శకత్వంలో రమేష్ రావుల నిర్మిస్తున్న చిత్ర షూటింగ్ ప్రస్తుతం బూత్ బంగ్లాలో జరుగుతోంది. ఈ సందర్భంగా ఆన్ లొకేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో 'బాహుబలి' ప్రభాకర్ మాట్లాడుతూ, 'అద్భుతమైన కథతో దర్శకుడు పాలిక్ ఈ చిత్రాన్ని తెకెక్కిస్తున్నారు. నా పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. నా పై ఒక డిఫరెంట్ సాంగ్‌ని కూడా పిక్చరైజ్ చేశారు' అని అన్నారు. 'ఇదొక భిన్న సస్పెన్స్ థ్రిల్లర్. ప్రస్తుతం రవి మాస్టర్ సారథ్యంలో ప్రభాకర్ పై భారీ ఫైట్‌ని బూత్ బంగ్లాలో చిత్రీకరిస్తున్నాం' అని దర్శకుడు పాలిక్ చెప్పారు. నిర్మాత రమేష్ రావుల మాట్లాడుతూ, 'అందర్నీ అలరించే మంచి సినిమా' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రసవ సమయంలో...ప్రతి రెండు నిమిషాలకు

ఓ మహిళ మృతి

డబ్ల్యూహెచ్‌ఓ ఆందోళన



న్యూయార్క్ : గర్భధారణ, ప్రసవ సమస్యలపై గురువారం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. గర్భధారణ, లేదా ప్రసవ సమయంలో ప్రతి రెండు నిమిషాలకు ఓ మహిళ మృతి చెందుతున్నదని తాజా గణాంకాలను సూచించే ఓ నివేదిక పేర్కొంది. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. గర్భధారణ, ప్రసవం అనేవి మహిళలందరికీ ఆశాజనకంగా, సానుకూల అంశంగా ఉండాల్సి ఉండగా.. ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా పదిలక్షలకు పైగా మహిళలకు ఇది ప్రమాదకరంగా మారుతోందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో మరియు అనంతరం ప్రతి స్త్రీ, బాలికలకు సురక్షితమైన ఆరోగ్య సేవలు అందాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. ప్రతి స్త్రీ తన సంతానోత్పత్తి సమయంలో పొందాల్సిన హక్కులను పూర్తిగా అందించాల్సిన ఆవశ్యకతను పునరుద్ఘాటించారు.

ప్రసవానంతరం తీవ్ర రక్తస్రావం, అధిక రక్తపోటు, గర్భధారణ సమయంలో అంటువ్యాధులు, తీవ్రమయ్యే శారీరక సమస్యలు, అసురక్షిత అబార్షన్ కారణంగా వచ్చే సమస్యలు ప్రసూతి మరణాలకు కారణమవుతున్నాయని పేర్కొంది. ఇవన్నీ చాలావరకు నివారించతగినవి, చికిత్స చేయదగినవేనని తెలిపింది. ప్రసూతి మరణాలు పేద, యుద్ధ ప్రభావిత దేశాల్లో అధికంగా ఉంటున్నాయని తెలిపింది.

2000-2015 మధ్య ప్రసూతి మరణాలను తగ్గించడంలో గణనీయమైన పురోగతి కనిపించినప్పటికీ.. 2020 నుంచి ఐదేండ్లలో కొన్ని దేశాల్లో ఆ సంఖ్య అలాగే నిలిచిపోగా, మరికొన్ని దేశాల్లో పెరిగినట్టు ఆ నివేదిక పేర్కొంది. 2016 నుంచి ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ దేశాలు మాత్రమే ప్రసూతి మరణాల రేటుని గణనీయంగా తగ్గించగలిగాయని తెలిపింది. నివేదిక ప్రకారం... ఎనిమిది ఐక్యరాజ్యసమితి ప్రాంతాల్లో యూరప్, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ దేశాలలో ప్రసూతి మరణాల రేటు 17 శాతం పెరిగినట్టు పేర్కొంది. రెండు రీజియన్‌లలో ఎలాంటి పెరుగుదల లేదని తెలిపింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ప్రసూతి మరణాల రేటు 35 శాతం తగ్గగా, దక్షిణాసియలో 16 శాతం తగ్గినట్టు నివేదిక వెల్లడించింది. 2020లో మొత్తం ప్రసూతి మరణాల్లో 70 శాతం ఆఫ్రికాలోని దక్షిణ ప్రాంతాల్లో నమోదైనట్టు పేర్కొంది.

మానవతా సంక్షోభాలను ఎదుర్కొంటున్న తొమ్మిది దేశాల్లో ఈ రేటు ప్రపంచ సగటు కంటే రెట్టింపుగా ఉందని తెలిపింది. సుమారు 2.7 కోట్ల మందికి ఆధునిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో లేవని, సుమారు మూడింట ఒకవంతు మంది స్త్రీలు వైద్యులు సిఫార్సు చేసిన ఎనిమిది ప్రసవాంతర తనిఖీల్లో నాలుగింటిని కూడా కలిగి లేరని, అలాగే అవసరమైన ప్రసవానంతర సంరక్షణను పొందడం లేదని నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి ఆరోగ్య సంరక్షణపై కొంత ప్రభావం చూపి ఉండవచ్చని, అయితే వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు అదనపు కృషి చేయాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.

సురక్షితమైన వైద్యసదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో లక్షలాది కుటుంబాల్లో ప్రసూతి మరణం విషాదాన్ని నింపుతోందని యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరిన్ రస్సెల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒకే సంవత్సరంలో 2,80,000 కంటే ఎక్కువ మరణాలు అనైతికమని ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నటాలియా కనెమ్ పేర్కొన్నారు. ఈ మరణాలను అడ్డుకునేందుకు అవసరమైన సాధనాలు, వైద్యజ్ఞానం, వనరులు ఉన్నాయని... కానీ ఇప్పుడు మనకి కావాల్సింది ప్రభుత్వాల చొరవ అని అన్నారు.

నేను బీఫ్ తింటాను

- మేఘాలయ బీజేపీ చీఫ్



షిల్లాంగ్ : తాను బీఫ్ (ఆవు మాంసం) తింటానని మేఘాలయ బీజేపీ చీఫ్ ఎర్నెస్ట్ మావ్రీ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీఫ్‌పై నిషేధం లేదనీ, ఇతర రాష్ట్రాలు విధించిన ఆంక్షలపై తాను ప్రకటన చేయనని అన్నారు. తమ రాష్ట్రంతో పాటు తాను కూడా బీఫ్‌ను ఆహారంగా తీసుకుంటానని స్పష్టంచేశారు. ఇక్కడి ప్రజల జీవన శైలిలో బీఫ్ కూడా భాగమనీ, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. భారతదేశంలో కూడా అలాంటి నియమం లేదని... కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం ఇటువంటి చట్టాలను ఆమోదించాయని అన్నారు. రాష్ట్రంలో కబేళాలు పరిశుభ్రంగా ఉన్నాయనీ, ఆవులు, పందులను తీసుకువస్తారని.. ప్రజలు వారి ఆహారపు అలవాట్లను అనుసరించి తీసుకుంటారని అన్నారు. ఈ నెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్నెస్ట్ మావ్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. మేఘాలయ ప్రజలు మార్పును కోరుకుంటున్నారనీ, ఇక్కడ కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత ప్రాంతమైన అసోంలో పశువధ, గో మాంసం రవాణా, విక్రయాలపై నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. హిందువులు నివసించే ప్రాంతాల్లో బీఫ్ తినడంపై నిషేధం విధించాలంటూ ఈశాన్య రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

నిరవధిక సమ్మెకు కర్నాటక ప్రభుత్వ

ఉద్యోగుల పిలుపు

బెంగళూరు : కర్నాటకలోని ప్రభుత్వ ఉద్యోగులు మార్చి 1 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లనున్నాయి. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై ఉద్యోగ సంఘాలు విరుచుకుపడుతున్నాయి. వేతనాల పెరుగుదలకు సంబంధించి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరగలేదని.. దీంతో మార్చి 1 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చినట్టు ప్రకటించాయి. 7వ వేతన కమిషన్ స్కేల్‌ను అనుసరించి వేతన సవరణ ఉంటుందని ఉద్యోగ సంఘాలు భావించాయి. అయితే బడ్జెట్ ప్రసంగంలో బొమ్మై ఎలాంటి ప్రకటన చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశాయి. తమ డిమాండ్లను నెరవేరుస్తామని సీఎం హామీ ఇస్తేనే.. సమ్మెను విరమిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఏడు రోజుల్లోగా వేతన పెంపుదలకు సంబంధించి ప్రకటన రాకపోతే.. నిరవధిక సమ్మె తప్ప మరో మార్గం లేదని ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.

తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై

చర్యలు తీసుకోవాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

యూత్ కాంగ్రెస్ నేత తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను గురువారం భట్టి పరామర్శించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛగా ప్రచారం చేసుకునేందుకు హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ పాలన నియంతృత్వంగా ఉందని విమర్శించారు.

క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత

కనక్ రెలే కన్నుమూత



అహ్మదాబాద్ : ప్రముఖ క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే (85) గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె కొన్నిరోజుల క్రితం గుండెపోటుకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా, గురువారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచినట్టు వైద్యులు వెల్లడించారు. కనక్ రెలే మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సినీనటి హేమామలిని, నృత్య కళాకారిణి సుధాచంద్రన్‌లు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు.

గుజరాత్‌కు చెందిన కనక్ 1937లో జూన్ 11వ తేదీన జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆమె.. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌లో విశ్వభారతి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. అలాగే మాంచెస్టర్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం చదివారు. ఇక ముంబయి విశ్వవిద్యాలయంలో నృత్యంలో పీహెచ్‌డీ చేశారు. ఈమె భారతదేశపు అత్యంత సృజనాత్మక శాస్త్రీయ నృత్యకారులలో ఒకరిగా పేరు పొందారు. ఆమె నలంద నృత్య కళా మహావిద్యాలయ వ్యవస్థాపకురాలు. శాస్త్రీయ నృత్యానికి ఆమె చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించింది.

గోరక్ష గూండాల బాధితులకు ఏఐకేఎస్ సాయం

జునైద్, నజీర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం



న్యూఢిల్లీ : గోరక్ష గూండాల చేతిలో దారుణ హత్యకు గురైన జునైద్, నజీర్ కుటుంబ సభ్యులు, బంధువులను ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, సీఐటీయూ నేతలు ఓదార్చారు. రాజస్థాన్ రాష్ట్రం భరత్‌పూర్ జిల్లాలోని ఘాట్మికా గ్రామాన్ని కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్, ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, రాజస్థాన్ కిసాన్ సభ సహాయ కార్యదర్శి సంజయ్ మాధవ్, సీఐటీయూ హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు సత్బీర్ సింగ్ లతో కూడిన బృందం సందర్శించి.. జునైద్, నజీర్ కుటుంబ సభ్యులను పరామర్శించింది.

రెండు కుటుంబాలకు తాత్కాలిక సాయంగా ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. జునైద్ సోదరులు యూసుఫ్, జాఫర్ తమ బాధను కిసాన్ సభ నేతలతో పంచుకున్నారు. జునైద్ గ్రామంలో చిన్న దుకాణం నడుపుతున్నాడు. జాఫర్ కూతురు పెళ్లి ప్రపోజ్ చేసేందుకు జునైద్ తన స్నేహితుడు, డ్రైవర్ నజీర్‌తో కలిసి ఈ నెల 15న హర్యానా వెళ్లాడు. మరుసటి రోజు, హర్యానాలోని భివానీలోని లోహారులో ఇద్దరు మృతదేహాలు కాలిపోయి ఉన్నాయి. వారిని కిడ్నాప్ చేసి, 15 గంటల పాటు కొట్టి, ఆపై నిప్పంటించారు. కుటుంబానికి న్యాయం చేసేందుకు కిసాన్‌సభ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. ఇది మొదటి విడత సాయమని, రెండో విడత మళ్లీ అందిస్తామని అన్నారు. జునైద్ పిల్లలను కూడా నేతలు ఓదార్చారు. నజీర్ ఇంటికి చేరుకున్న నాయకులు అతని సోదరులు మహమూద్, హమీద్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లింలు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గ్రామంలోని మసీదు దగ్గర నిర్వహించిన నిరసన ధర్నాలో నాయకులు పాల్గొన్నారు. కాగా, జంట హత్యల్లో ప్రధాన పాత్ర ఉన్నట్టు భావిస్తున్న భజరంగ్ దళ్ నేత సోనూ మణేశ్వర్‌ను కాపాడేందుకు ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుల జాబితా నుంచి సోనూ పేరును రాజస్థాన్ పోలీసులు తొలగించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్‌లతో సోనూ ఉన్న ఫోటోలు బయటకు వచ్చాయి.

రసాభాసగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక


- శుక్రవారానికి వాయిదా



న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక ముగిసినప్పటికీ.. ఆప్, బీజేపీ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీని ఎన్నుకునేందుకు గురువారం అసెంబ్లీలో కౌన్సిలర్లు సమావేశమైన కొద్దిసేపటికే సభ రసాభాసగా మారింది. అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఎంసీడీ మేయర్‌గా ఎన్నికైన ఆప్ సభ్యురాలు షెల్లీ ఒబెరాయ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తుండగా.. బీజేపీ కౌన్సిలర్లు దాడికి దిగారు. కౌన్సిలర్లు కేకలు వేస్తూ, ఒకరిపై మరొకరు పిడిగుద్దుల వర్షం కురిపించుకున్నారు. రేఖా గుప్తా మైక్ లను ధ్వంసం చేశారు. మరికొందరు నీళ్ల బాటిళ్లు, యాపిల్ పళ్లతో పాటు చివరికి బ్యాలెట్ బాక్సులను కూడా విసిరికొట్టారు. కొందరు ఘర్షణ పడుతుంటే.. ఇంకొందరు వీడియోలు తీశారు. దీంతో కౌన్సిల్ కార్యకలాపాలు బుధవారం సాయంత్రం నుంచి ఎనిమిదిసార్లు వాయిదా పడుతూ.. గురువారం కౌన్సిల్ రద్దయింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాను స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తుంటే.. బీజేపీ కౌన్సిలర్లు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఢిల్లీ మేయర్ ట్వీట్ చేశారు. బీజేపీ సభ్యుల తీరు సిగ్గుచేటని, అది వారి గుండాగిరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు తమను విశ్వసించారని, క్రాస్ ఓటింగ్ కు తాము భయపడటం లేదని అన్నారు. బీజేపీ ఓటమి పాలైందని.. అందుకే వారు భయపడుతుండవచ్చని ఎద్దేవా చేశారు. బీజేపీ కౌన్సిలర్ల ప్రవర్తన దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మండిపడ్డారు.

కేజ్రీవాల్ పీఏను ప్రశ్నించిన ఈడీ

- ఢిల్లీ మద్యం కేసులో...



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) బిభవ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రశ్నించింది. ఇప్పటి వరకు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో దర్యాప్తును ఎదుర్కొంటుండగా.. తాజాగా ఈ సెగ ముఖ్యమంత్రిని తాకింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసును ఈడీ, సీబీఐ వేర్వేరుగా విచారణలు జరుపుతున్నాయి. తాజాగా మరోసారి సిసోడియాకు సమన్లు ఇచ్చింది. వచ్చే ఆదివారం ఆయన అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఇప్పుడు ఈ కేసులో కేజ్రీవాల్ పీఏను ఈడీ ప్రశ్నించింది. బిభవ్ కుమార్‌ను న్యూఢిల్లీలోని ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ముందు ప్రశ్నించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల ప్రకారం దర్యాప్తు అధికారులు అతని వాంగ్మూలాన్ని నమోదు చేశారని అధికారులు తెలిపారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, బిభవ్ కుమార్‌తో సహా కనీసం 36 మంది నిందితులు 170 ఫోన్‌లను ధ్వంసం చేశారని ఛార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. ఈడీ ఇప్పటి వరకు ఈ కేసులో రెండు ఛార్జ్‌షీట్లు, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత వద్ద చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేసిన గోరంట్ల బుచ్చిబాబును సీబీఐ ఇటీవల ఈ కేసులో అరెస్ట్ చేసింది. విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, సమీర్ మహేంద్రు, శరత్ చంద్రా రెడ్డి, బినయ్ బాబులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఐదుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- కృష్ణగిరి సమీపంలో ఘటన



కృష్ణగిరి : తమిళనాడులోని కృష్ణగిరిలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కార్మికులతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఒక ప్రయివేటు లగ్జరీ బస్సు ఢీ కొనడంతో ఐదుగురు కష్టజీవులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణగిరి జిల్లాలోని కావేరిపట్నం సమీపంలోని ఎర్రహల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ధర్మపురి జిల్లాలోని నూలహల్లి తాలూకా శవులూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు ఆంధ్రప్రదేశ్‌లోని డెకోట గ్రామానికి వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్‌పై వెళుతున్నారు. ఈ ట్రాక్టర్‌ను శివకాశీ నుంచి బెంగళూరు వెళుతున్న ఓమ్ని బస్సు ఎర్రహల్లి వద్ద ఢీ కొట్టింది. ఈ సమయంలో ట్రాక్టర్‌పై 12 మంది ఉన్నారు. వీరిలో మూడు నెలల శిశువుతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా వారిని కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. మృతుల్ని మునుసామి (50), మల్లి (65), ముతు (20), వాసంతి (45)గా గుర్తించారు. ఈ ప్రమాదంపై కావేరిపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్ కరుపుసామి (50)ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదస్థలాన్ని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దీపక్ జాకోబ్ సందర్శించారు. అలాగే వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు.

మార్చి 2 నుంచి పీసీ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్ష

నవతెలంగాణ – ప్రత్యేక ప్రతినిధి

కానిస్టేబుల్ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్షలు మార్చి 2వ తేదీ నుంచి మొదలవుతాయని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వీవీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. మార్చి 2 నుంచి 21వ తేదీ వరకు ఈ పరీక్షలు అంబర్‌పేట్‌లోని సీపీఎల్ పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పోస్టులకు జరిగిన పీఎంటీ, పీఈటీ పరీక్షలో నెగ్గిన అభ్యర్థులు తుది పరీక్షకు అర్హులని తెలిపారు. సంబంధిత అభ్యర్థులు తమ అధికారిక వెబ్ సైట్‌లో 25వ తేదీ శనివారం నుంచి 28వతేదీ మంగళవారం వరకు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అందుకు సంబంధించిన సర్టిఫికేట్‌లను కూడా వెంట తీసుకు రావాలనీ, ఒక రోజు ముందే పరీక్ష జరిగే కేంద్రాన్ని చూసుకుని అడ్మిట్ కార్డులో సూచించిన పరీక్ష తేదీన నిర్ణీత సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరోలను పటిష్ట పరుస్తాం : అంజనీకుమార్

నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర పోలీసులు నేరాల అదుపు, విచారణలో మరింత సామర్థ్యాన్ని సాధించడానికి గాను అన్ని జిల్లాల్లో క్రైమ్ రికార్డు బ్యూరో (డీసీఆర్‌బీ)లను పటిష్ట పరుస్తామని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరిగే నేరాలు, ఆ నేరాలకు కారణాలు, జరుగుతున్న తీరు తెన్నులు, నేరాలలో వస్తున్న మార్పులు, నేరస్తుల ఎత్తుగడల గురించి నేర నమోదు విభాగాలు మంచి విశ్లేషణ జరిపి నివేదికలు రూపొందించడం దర్యాప్తు అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతున్నదని అన్నారు. అయితే సాంకేతికంగా వీటికి మరిన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా డీసీఆర్‌బీల పనితీరును మరమరింతగా మెరుగు పరచడానికి కార్యాచరణను రూపొందిస్తున్నామని అంజనీకుమార్ తెలిపారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే

- ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- అధికారంలోకి రావడం ఖాయం
- బూత్ స్వశక్తీకరణ అభియాన్‌వర్క్‌షాప్‌లో బండి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చెప్పారు. ఉప ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందులో భాగంగానే పూర్తి స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంస్థాగతంగా బీజేపీయే బలంగా ఉందన్నారు. గురువారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్‌లో బూత్ స్వశక్తీకరణ అభియాన్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, విజయశాంతి, జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, బంగారు శ్రుతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ కాంగ్రెస్, టీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు సంస్థాగతంగా బూత్ కమిటీలు లేవన్నారు.దేశంలోనూ సంస్థాగతంగా బీజేపీ బలంగా ఉందన్నారు. దేశంలో బీజేపీ హ్యాట్రిక్ ఫలితాన్ని సాధించబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ వైఫల్యాలు, కేంద్ర ప్రభుత్వ విజయాలతోపాటు స్థానిక సమస్యలను ప్రస్తావించడం ద్వారా ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం కలుగుతున్నదని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రగిలించేందుకే మోడీ, బీజేపీనేతలపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే సంస్థాగతంగా పూర్తి స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు.

జులై 13న చంద్రుడిపైకి..

- లూనా-25 షెడ్యూలు ప్రకటించిన రష్యా

మాస్కో : చంద్రుడి మీదకు రష్యా మూన్ ల్యాండర్ లూనా - 25ను పంపనుంది. తాజాగా మ్యూన్ ల్యాండర్‌ను ప్రయోగించే తేదీని రష్యా స్పేస్ ఏజెన్సీ రాస్కాస్‌మస్ ప్రకటించింది. ఈ ఏడాది జూలై 13వ తేదీన లూనా - 25ను లాంచ్ చేయనున్నట్లు రాస్కాస్‌మస్ తెలిపింది. అయితే ఈ ప్రయోగం గతేడాది సెప్టెంబర్‌లోనే జరగాల్సి ఉండగా.. సాంకేతిక కారణాల వల్ల రాస్కాస్‌మస్ వాయిదా వేసింది. కాగా, 1976 తర్వాత మళ్లీ ఈ ఏడాదే చంద్రుడి మీదకు రష్యా లూనార్ ప్రోబ్‌ను పంపిస్తోంది. ఈసారి ఎన్ని అవాంతరాలు వచ్చినా.. లూనా - 25 ప్రయోగాన్ని సమర్థవంతంగా చేపట్టనున్నట్లు రాస్కాస్‌మస్ తెలిపింది. 30 కిలోల సైంటిఫిక్ ఎక్విప్మెంట్‌తో లూనా నింగికి ఎగరున్నది. చంద్రుడిపై అనేక పరీక్షలను ఆ మిషన్ ద్వారా చేపట్టనున్నారు. లూనా - 25 చంద్రుడి దక్షిణ ధ్రువంలో ఉన్న బొగుస్లవిస్కీ క్రేటర్ వద్ద ల్యాండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని రాస్కాస్‌మస్ వెల్లడించింది. చంద్రునిపై ప్రయోగాలు ఒక్క రష్యానే కాదు.. ఇతర దేశాలు అంతరిక్షంలోకి తమ వ్యోమగాముల్ని పంపిస్తున్నాయి. భారత్ ఈ ఏడాది ఆగస్టులో చంద్రయాన్ - 3 ప్రయోగాన్ని చేపట్టనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చైనా కూడా లూనార్ ప్రయోగాలు చేపట్టింది. ఇక అమెరికా 2025లో చంద్రుడిపై తన వ్యోమగాములను దింపేందుకు ప్రయత్నిస్తోంది.

ఈ ఏడాది లోటు వర్షపాతమే

- ఎల్‌నినో పరిస్థితులకు అవకాశాలు
- మే-జూన్‌లో ఏర్పడే ఛాన్స్
- వాతావరణ నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : భారత్‌లో ఈ ఏడాది తక్కువ వర్షపాతాలు నమోదుకానున్నాయా? రైతన్నలకు కష్టకాలాన్ని మిగల్చనున్నదా? అంటే అవుననే సమాధానం వినబడుతున్నది. ఈ ఏడాది ఎన్‌నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నదనీ, ఇది లోటు వర్షపాతానికి దారి తీయొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ఇది ముఖ్యంగా రైతులకు ఆందోళన కలిగించే విషయమని విశ్లేషకులు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులు తక్కువ వర్షపాతాన్ని, లానినో పరిస్థితులు అధిక వర్షాభావ పరిస్థిలను కల్పిస్తాయి. ఈ ఏడాది లానినో పరిస్థితులు దూరమవుతాయని ఈ ఏడాది ప్రారంభంలోనే ఐఎండీ వెల్లడించిన విషయం తెలిసిందే. ఫసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న పరిస్థితులు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం కనిపిస్తున్నది. ఇలా మారుతున్న పరిస్థితుల వలన తేలికపాటి ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు ఈ ఏడాది కనిపిస్తున్నాయని వావరణ నిపుణులు తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు లానినో దిశగా ఉన్నా. ఇప్పుడు పరిస్థితులు మారనున్నాయని చెప్పారు. ఈ ఏడాది మే-జులై లో ఎల్‌నినో వెనక్కి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.

ఈ ఎల్‌నినో 2015-16 నాటి ఎల్‌నినో లాగా బలమైనదా? అన్నదానిపై రాబోయే కాలంలో కొన్ని సూచనలు అందుతాయని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ప్రొఫెసర్ రఘు ముర్తుగుడ్డె తెలిపారు. "ఎల్‌నినో పరిస్థితి వేసవిలో ఏర్పడుతుంది. ఈ ఏడాది మనం లోటు వర్షపాతాన్ని చూసే అవకాశం చాలా ఎక్కువ" అని రఘు చెప్పారు. అయితే, ఎల్‌నినో పరిస్థితులను అంచనాకు అందవనే పేరున్నదని కూడా వాతావరణ నిపుణులు వెల్లడించడం గమనార్హం.

పోరాడి...సాధించుకున్నారు

దంత విద్యార్థులకు ఎప్పటిలాగే హాస్టల్ వసతి

- ప్రిన్సిపాల్ సర్క్యులర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ప్రభుత్వ దంత కళాశాల (ఉస్మానియా) విద్యార్థులకు హాస్టల్ వసతి యథావిధిగా కొనసాగుతుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. ఈ మేరకు గురువారం సర్క్యులర్ జారీ చేశారు. దీంతో ఈ నెల మొదటి తేదీ నుంచి కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన జయప్రదమైంది. 2018 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థినీలు ఈ ఏడాది మూడో సంవత్సరం పూర్తి చేసుకుని ఇంటర్న్‌షిప్ కోసం ఎదురు చూస్తున్నారు. వీరిని హాస్టల్ ఖాళీ చేయాలంటూ ప్రిన్సిపాల్ ఆదేశించిన విషయం విదితమే. గతంలో ఎప్పుడూ లేని విధంగా జారీ అయిన ఆదేశాలతో 42 మంది విద్యార్థినీలు ఆందోళన చెందారు. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ కూడా వారికి మద్దతుగా ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించింది. డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కూడా విన్నవించుకున్నారు.

అయినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విద్యార్థినీలు గురువారం ఉదయం ధర్నాకు ఉపక్రమించారు. తమకు న్యాయం చేసేంత వరకు కదిలేది లేదంటూ కళాశాలలో బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో డీఎంఈ నుంచి మౌఖిక ఆదేశాలంటూ హాస్టల్ వసతిని కొనసాగిస్తామని హామీనిచ్చారు. ఆ మేరకు సర్క్యులర్‌లో స్పష్టం చేశారు.

లైంగిక దాడి కేసులో దోషికి శిక్ష!

- కేసు దర్యాప్తులో ఆర్టీసీ జేడీ కీలకపాత్ర
- ఎండీ వీసీ సజ్జన్నార్ అభినందనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదహారు నెలల చిన్నారిపై లైంగిక దాడి కేసులో కొత్తగూడెం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో కేసులో దోషికి 25 ఏండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించలేని పక్షంలో ఆరు నెలల కఠిన కారాగార శిక్ష అదనంగా ఉం టుందని స్పష్టం చేసింది. అప్పటి భద్రాచలం ఏఎస్పీ, ప్రస్తుత టీఎస్ ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వయంగా ఈ కేసును దర్యాప్తు చేశారు. నిందితుడికి శిక్ష పడేలా కేసులో ఆధారాలను సేకరిం చారు. కోర్టు త్వరితగతిన ట్రయల్ నిర్వహించేలా చొరవచూపారు. 2018 జూన్‌లో భద్రాద్రి-కొత్త గూడెం జిల్లా దుమ్ముగూడెం మండ లానికి చెందిన 22 ఏండ్ల అజ్మీరా సాయికిరణ్ చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ పాప తల్లిదండ్రులు శుభకార్యం కోసం వేరే ఊరు వెళ్లగా, అప్పుడు వారి బంధువు వద్ద ఉన్న పాపను ఆడిసానని చెప్పి తన ఇంటికి తీసుకెళ్లిన సాయికిరణ్ లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటనపై దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ లో కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో నిందితు డికి శిక్ష పడేలా పక డ్బందీగా కేసును దర్యాప్తు చేసిన సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జన్నార్ అభినందించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లో గురువారం ఆయన్ను సన్మా నించారు. బాధిత కుటుంబా నికి త్వరతగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకున్న పాటిల్‌ను ప్రశం సించారు. టీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరే టింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వినోద్ కుమార్, సీపీఎం కృష్ణకాంత్, సీటీఎం జీవన్ ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ (ఐటీ) రాజశేఖర్, సీటీఎం(ఎం అండ్ సీ) విజయ్ కుమార్, చీఫ్ మేనేజర్(ఫైనాన్స్) విజయ పుష్ప, పాల్గొన్నారు.

నేడు ఎంసెట్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ రాతపరీక్షల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేయనున్నారు. అదేరోజు ఎంసెట్ కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న జేఎన్టీయూ హైదరాబాద్‌లో నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఎప్పటి నుంచి ప్రారంభించాలి, తుది గడువు ఎప్పటి వరకు ఉండాలనేది నిర్ణయం తీసుకుని ఆ వివరాలను ప్రకటిస్తారు. ఎంసెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో మే ఏడు నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే.

దుబాయ్ కల్చరల్ ఫెస్ట్‌లో బీసీ రాజ్యాధికార సమితి బృందం : దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దుబాయ్‌లో కొనసాగుతున్న దుబాయ్ కల్చరల్ ఫెస్ట్‌తో పాటు పలు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా బీసీరాజ్యాధికార సమితి బృందం శుక్రవారం బయలు దేరుతున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి ప్రవాస భారతీయులతో రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన అంశాలపై చర్చించనున్నట్టు పేర్కొన్నారు. వారం రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి గల్ఫ్ దేశాలకు వలసపోయిన ప్రజలను, ముఖ్యంగా బీసీలను ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు, ప్రధాన డిమాండ్లను తెలుసుకోనున్నట్టు తెలిపారు.

వర్సిటీలో హోమం రద్దు

- వెనక్కి తగ్గిన ఎస్కేయూ
- ఉద్యోగుల నుంచి వ్యతిరేకత రావడంతో సర్క్యులర్ జారీ

అనంతపురం : శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో నేడు నిర్వహించ తలపెట్టిన శ్రీ ధన్వంతరి మహామృత్యుంజయ శాంతి హోమం రద్దయింది. ఈ మేరకు తాజా సర్క్యులర్ జారీ అయింది. వాస్తవానికి నేడు (24న) యూనివర్సిటీలో హోమం నిర్వహించాలంటు ఈనెల 16న ఒక సర్క్యులర్ జారీ అయింది. వివిధ మతాలకు చెందినవారు విద్యనభ్యసించే ఒక యూనివర్సిటీలో హోమం నిర్వహించడంపై వర్సిటీ ఉద్యోగులతో పాటు అనేక వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చింది. శాస్త్ర, సాంకేతిక విషయాలకు కేంద్రాలుగా ఉన్న యూనివర్సిటీలను.. అశాస్త్రీయ కార్యక్రమాలతో తిరోగమనదిశలోకి తీసుకెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు యూనివర్సిటీ యంత్రాంగం దిగి వచ్చింది. హోమం జరిపించడంపై వెనకడుగు వేసింది. ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తూ రిజిస్ట్రార్ కొత్తగా సర్క్యులర్ జారీ చేశారు.

మధ్యాహ్న భోజనానికి 'ఆధార్ లింక్' నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీఎం పోషణ్ పోర్టల్‌లో తప్పకుండా ఆధార్ కార్డును అప్‌లోడ్ చేయాలంటూ కేంద్రం ఆదేశించటం దారుణమని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలంటూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి.నాగరాజు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటికీ అనేక వేల మంది వేలి ముద్రలు, బయోమెట్రిక్ సమస్యల వల్ల ఆధార్ కార్డును పొందలేకపోతున్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆధార్ లింక్‌ను మధ్యాహ్న భోజనానికి తప్పనిసరి చేస్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఆ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 25రోజుల్లో 50 లక్షల మందికి కంటి పరీక్షలు

- ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేతా మహంతి



నవతెలంగాణ- సుల్తాన్ బజార్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 25 పని దినాల్లో 50 లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు చేశామని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేతా మహంతి తెలిపారు. 50 లక్షల మైలురాయి దాటిన సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి క్లస్టర్ పరిధిలోని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హిందీ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఉచిత కంటి వైద్య శిబిరంలో గురువారం వేడుకలు నిర్వహించారు. కమిషనర్ శ్వేతా మహంతి, హైదరాబాద్ డీఎంహెచ్ఓ వెంకటి, కంటి వెలుగు ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, నాంపల్లి క్లస్టర్ ఎస్పీహెచ్ఓ నాగేంద్రబాబు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం శ్వేతా మహంతి మాట్లాడుతూ.. గత నెలలో ఖమ్మంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సీఎం కేసీఆర్, కేరళ, ఢిల్లీ, పంజాబ్ సీఎంల చేతుల మీదుగా ప్రారంభించినట్టు చెప్పారు. ఇప్పటివరకు 50 లక్షల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను వైద్య శిబిరంలోనే అందించామని తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని ప్రభుత్వ కంటి ఆస్పత్రులకు పంపించి ఏర్పాట్లు చేశామన్నారు. యువత కూడా పెద్దఎత్తున కంటి వెలుగు శిబిరానికి తరలివస్తూ పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతి ఒక్కరూ బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆగాపుర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రిన్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్, డీఈవో నవీన్, ఆప్తమాలజీ యాదగిరి, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో 14.903 కిలోల బంగారం పట్టివేత : రూ.7.89 కోట్లు



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ శంషాబాద్ లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సుడాన్ నుంచి షార్జా మీదుగా జీ9-458 విమా నంలో తెల్లవారుజామున విమానాశ్రయానికి 23 మంది మహిళా ప్రయాణికులు వచ్చారు. అధి కారులు తనిఖీలు చేయగా.. లాగేజీల్లో బంగారం ఉన్నట్టు స్కానింగ్‌లో గుర్తించారు. బ్యాగుల నుంచి బంగారాన్ని బయటకు తీసి తూకం చేశారు. సుమారు రూ.7 కోట్ల 89 లక్షల విలువైన 14 కిలోల 906.3 గ్రాముల బంగారు ఆభరణాలు పట్టుబడ్డాయి. వెంటనే కస్టమ్స్ అధికారులు ఆ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలు బంగారాన్ని తరలిస్తున్నట్టు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరుసగా గ్రామ సింహాల దాడులు

రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో పలువురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-యాచారం/ అడ్డగూదూర్

జనంపై కుక్కల దాడులు వరుసగా కొనసాగుతున్నాయి.. రంగారెడ్డి జిల్లా యాచారం, యాదాద్రిభువనగిరి జిల్లాలో గురువారం కుక్కలు దాడి చేశాయి. యాచారంలో ఓ పిచ్చికుక్క సుమారు 10మందిపై ఏకకాలంలో దాడి చేసింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

పలు గ్రామాలకు చెందిన పలువురు పనుల నిమిత్తం యాచారం మండల కేంద్రానికి వచ్చారు. ఈ క్రమంలో యాచారం ఎల్లమ్మ గుడి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ఎదురొచ్చిన వారందరిపైనా పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. గాయపడిన వారిలో బోడ వెంకటమ్మ (మల్కీజ్ గూడ), కొత్త రాములమ్మ (యాచారం), తాండ్ర శ్యాంసుందర్ (మొండి గౌరెల్లి), గడల నందీశ్వర్ (యాచారం), కొప్పు సాయమ్మ (ఇబ్రహీంపట్నం), బెల్లి కొమరయ్య (గాండ్లగూడ), సుధాకర్ (నంది వనపర్తి), నాగేష్ (బోడుప్పల్), వెంకటమ్మ (మేడిపల్లి) ఉన్నారు. బోడ వెంకటమ్మ కుక్క దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. సాయిలు, అంజయ్య, ప్రతాప్‌ను స్థానికులు మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఎంపీపీ కొప్పు సుకన్య భాష, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ ఉమారాణి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని గాయపడిన వారిని పరామర్శించారు. మండల పరిధిలో రెండు నెలల్లో 48 మంది కుక్క కాటుకు గురయ్యారు.



మహిళపై వీధి కుక్కల దాడి

యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలో మహిళపై వీధి కుక్కలు దాడి చేశాయి. చిత్తలూరి పూలమ్మ ఉదయం బజారుకు వెళ్లి వస్తుండగా పది వీధి కుక్కలు ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పూలమ్మను మండల కేంద్రంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

కుక్కల దాడి ఘటనపై

హైకోర్టు సీరియస్

నవతెలంగాణ -హైదరాబాద్

హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నాలుగేండ్ల బాలుడిపై వీధికుక్కలు దాడి చేసిన ఘటనపై హైకోర్టు సీరియస్ అయ్యింది. జీహెచ్ఎంసీ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించింది. తీసుకున్న చర్యల గురించి చెప్పాలని ఆదేశించింది. బాలుడు ప్రదీప్‌ను కుక్కలు కరిచి చనిపోయిన ఘటన అధికారుల అంతరాత్మలను కదిలించలేదా? అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణకు తీసుకునే చర్యలు వివరించాలంటూ ఆదేశించింది. మృతుడి తల్లి దండ్రులు పరిహారం చెల్లింపులకు అర్హుల ని, ఈ మేరకు తీసుకున్న చర్యలు వివరిం చాలని సూచించింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్ర టరీ, జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్‌లకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 16కు వాయిదా వేస్తూ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. నిజామా బాద్ జిల్లా ఇందల్‌వాయి మండలానికి చెందిన గంగాధర్.. అంబర్‌పేటలోని ఓ కారు సర్వీసింగ్ సెంటర్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. తండ్రితో పాటు ఆదివారం సర్వీసింగ్ సెంటర్‌కు వెళ్లిన నాలుగేండ్ల కుమారుడు ప్రదీప్‌పై వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడు మరణించినట్టు వచ్చిన వార్తలను హైకోర్టు సుమోటోగా విచారించింది.

ఆలేరు ఎమ్మెల్యేపై రిట్ డిస్మిస్

ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీతపై దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అక్రమ మార్గాల్లో డబ్బును సంపాదించారనీ, దీనిపై ఐటీ, ఈసీ చర్యలు తీసుకోవడం లేదంటూ యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గొల్లగూడెంకు చెందిన బొడుదాసు మహేష్ వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన ధర్మాసనం గురువారం కొట్టేసింది. సునీతపై చర్యలు తీసుకునేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలన్న పిటిషనర్ వినతిని తోసిపుచ్చింది. బ్లాక్‌మెయిల్‌లో భాగంగానే కొందరు ఇలాంటి పిటిషన్లు వేస్తుంటారని వ్యాఖ్యానించింది. పిటిషనర్ తన కెరీర్‌పై శ్రద్ధ పెట్టుకోవాలని సూచించింది.

రేపు 'ధార' ఆవిష్కరణ సభ..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యువకవి, రచయిత అనంతోజు మోహనకృష్ణ సాహిత్య వ్యాసాల సంకలనం 'ధార' ఆవిష్కరణ సభను శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంపల్లి రమేశ్ అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, తెరసం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, ప్రముఖ రచయిత్రి జ్వలిత, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ బి.జయరావు, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి, బీవీకే పూర్వ జనరల్ మేనేజర్ సీహెచ్ రాజారావు తదితరులు హాజరవుతారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్ పుస్తకాన్ని పరిచయం చేస్తారు.

బళ్లారి ఎక్స్‌ప్రెస్‌కు బాంబ్ బెదిరింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న బళ్లారి ఎక్స్‌ప్రెస్‌కు బాంబ్ బెదిరింపు కాల్ రావడంతో వెంటనే రైల్వే రక్షక దళ, జీఆర్‌పీ పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీస్ కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి ఈ విషయం చెప్పడంతో డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. తనిఖీలు నిర్వహించిన అనంతరం బాంబు లేదని పోలీసులు నిర్ధారించారు. ఆ తర్వాత రైలు బయలు దేరింది.

ఎమ్మెల్యే స్వార్థపూరిత కుట్రకు బలయ్యాను

- బాధాతప్త హృదయంతో పార్టీని వీడుతున్నా
- జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి
- బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి రాజీనామా

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఎమ్మెల్యే స్వార్థపూరిత కుట్రకు బలయ్యానని, బాధాతప్త హృదయంతోనే తాను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నానని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసి గత నెల 25న మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్ బోగ శ్రావణి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, 37వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన తనకు ప్రజల నుంచి, వివిధ సంఘాల నుంచి ఎంతో మద్దతు, భరోసా లభించిందన్నారు. ఎమ్మెల్సీ కవితక్క ఆహ్వానం మేరకు తాము బీఆర్ఎస్ పార్టీలో చేరామని, కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ కష్టపడి పని చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించానన్నారు. మూడు సంవత్సరాలపాటు జగిత్యాల పట్టణ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని తెలిపారు. పదవుల కన్నా ఆత్మాభిమానమే ముఖ్యమని భావించి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశానే తప్ప పార్టీకి రాజీనామా చేయలేదన్నారు. అయితే, తాను నమ్మిన పార్టీ నుంచి తనకు ఎలాంటి ఓదార్పుగానీ, భరోసాగానీ లభించలేదనే ఆవేదనతో, బాధాతప్త హృదయంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. తాను బీఫామ్ ఇవ్వడం వల్లే మున్సిపల్ చైర్‌పర్సన్ అయ్యిందంటూ ఎమ్మెల్యే మాట్లాడటాన్ని శ్రావణి తప్పుబట్టారు. తాను ప్రజల ఆశీర్వాదంతో మాత్రమే మున్సిపల్ చైర్‌పర్సన్ అయ్యానని తెలిపారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని, కవితక్క మనుషులను కుట్రపూరితంగా పార్టీకి దూరం చేయాలనుకుంటున్న ఎమ్మెల్యే విజయం సాధించారని, అనుకున్నది సాధించినందుకు ఆయనకు శుభాకాంక్షలు అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితక్కపై తనకు అభిమానం ఎప్పటికీ ఉంటుందన్నారు. ఇంతకాలం తనకు సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, కౌన్సిలర్లకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

కలిసికట్టుగా ఉంటేనే అనుకున్న ఫలితాలు

- రివర్‌ఫ్రంట్ పూర్తయితే కరీంనగర్‌కు పర్యాటక శోభ : సీఎంఓ సెక్రటరీ స్మితాసబర్వాల్
- కలెక్టరేట్ సహా కేబుల్ బ్రిడ్జి పనుల పరిశీలన

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతాం. కరీంనగర్ అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారం ప్రభుత్వం నుంచి అందుతుంది. కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణం, కేబుల్ బ్రిడ్జి సహా ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి' అని సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్ కరీంనగర్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె జిల్లాలో పర్యటించారు. కరీంనగర్ మానేరు వాగుపై నిర్మిస్తున్న రివర్‌ఫ్రంట్ పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన కేబుల్ బ్రిడ్జిని సందర్శించి దాన్ని ఆనుకుని సాగుతున్న అప్రోచ్ రోడ్డు పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణాన్ని పరిశీలించారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన మీడియన్ ఎత్తును తగ్గించాలని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని చెప్పారు. రెసిడెన్సి ఏరియాలు, గృహసముదాయాల్లో అందమైన మొక్కలు నాటాలనీ, పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో ప్రధాన కూడళ్లలో టాయిలెట్ల నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. ఐడీఓసీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణాలతో కరీంనగర్ మరింత అందంగా రూపొందనుందని, శానిటేషన్, నగర అభివృద్ధి పనులు నిత్యం జరిగేలా చూడాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తయితే పర్యటక శోభ సంతరించుకుని మహానగరాల నుంచి ప్రజలు కరీంనగర్‌కు దారిపడతారన్నారు.

అన్నాడీఎంకే పళనిస్వామిదే

- సుప్రీంకోర్టు ఆదేశాలు

చెన్నై : అన్నాడిఎంకె నాయకత్వ వివాదంపై సుప్రీంకోర్టు గురువారం నాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్నాడిఎంకె తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి (ఇపిఎస్) కొనసాగుతారంటూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో అన్నాడిఎంకెపై తన అధిపత్యాన్ని నిలుపుకోవడానికి మరో మాజీ సిఎం పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలకు బ్రేక్ పడింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం (ఒపిఎస్) వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. గత ఏడాది జూలై 11న జరిగిన అన్నాడిఎంకె జనరల్ కమిటీ సమావేశంలో పళనిస్వామిని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అయితే ఈ ఎన్నిక చెల్లదంటూ పన్నీర్‌సెల్వం, జనరల్ కమిటీ సభ్యులు వైరముత్తు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు పళనిస్వామి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారంటూ తీర్పు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ పన్నీర్ సెల్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. డిసెంబర్ 2016లో ఎఐఎడిఎంకె అధ్యక్షులు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం అనంతరం ఇపిఎస్, ఒపిఎస్ అధికార పోరు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

విద్యుత్‌శాఖతో 'ఆటోమేటిక్' వెతలు

- స్టార్టర్ల తొలగింపుపై రైతన్నల ఉద్యమ బాట
- సమాచారం లేకుండానే కరెంట్ తీస్తున్న అధికారులు
- 20వేల తొలగింపు.. ఒక్కటీ ఉండనీయమని హెచ్చరికలు
- సీఎండీ ప్రకటనతో రైతుల్లో మరింత ఆందోళన
- ఉమ్మడి జిల్లాలో 2 లక్షల వ్యవసాయ కనెక్షన్లు
- వాటిలో 30శాతం వరకు ఆటోమేటిక్ స్టార్టర్లే..!



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వచ్చిపోయే కరెంట్‌తో వేగలేక రైతులు కొన్నేళ్ల కిందట నుంచి ఆటోమేటిక్ స్టార్టర్లను ఉపయోగిస్తున్నారు. మూడు, నాలుగు నెలల కిందట వరకు వ్యవసాయానికి పగలు కరెంట్ సరఫరా కొంత మెరుగ్గా ఉన్నా.. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని స్థితిలో రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా ఒకటి, రెండు ఎకరాలున్న సన్న, చిన్నకారు రైతులు ఓ వైపు ఈ భూమి సేద్యం చేస్తూ.. మరోవైపు కూలి పనులకు వెళ్తున్నారు. పైగా చేలు కూడా దూరాభారం కావడంతో ఆటోమేటిక్ స్టార్టర్లను నమ్ముకున్నారు. ఇప్పుడీ స్టార్టర్లను తొలగిస్తుండటంతో చిన్నరైతులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 2 లక్షల వరకూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా వాటిలో 30 శాతానికి పైగా ఆటోమేటిక్ స్టార్టర్లే ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 20వేల వరకూ తొలగించారు. మిగిలిన ఆటో స్టార్టర్లన్నీ తొలగిస్తామని సీఎండీ గోపాలరావు ప్రకటించడంతో రైతుల్లో మరింత ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ఎన్నెస్పీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు వరి సేద్యం ఎక్కువగా చేస్తుండటంతో ఆటోస్టార్టర్లను అధికంగా ఉపయోగిస్తున్నారు. విద్యుత్ అధికారులు ఆటో స్టార్టర్లను తీసుకెళ్లడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

పొద్దస్తమానం పొలం దగ్గరే ఉండలేము...

కరెంట్ కోసం ఎదురుచూస్తూ పొద్దస్తమానం పొలం దగ్గరే ఉండలేం. ఒకటి, రెండు ఎకరాలుంటే దానిలో పంట వేసుకుని, మరోచోట మూడు ఎకరాలు కౌలుకు చేస్తున్నా. వచ్చిపోయే కరెంట్‌తో అక్కడికిక్కడికి తిరిగి మోటార్లు ఆన్‌చేయాలంటే అయ్యే పనేనా..? అందుకే ఆటోమేటిక్ స్టార్టర్లు వాడుతున్నాం. కానీ చెప్పాపెట్టకుండా అధికారులు వాటిని పీక్కెళ్లారు. పోకుండా కరెంట్ ఇవ్వడం వాళ్లతో కాదు కాబట్టి.. మా స్టార్టర్లు మాకు తెచ్చి ఇవ్వాలి.

పానుగోతు చీన్యానాయక్, కౌలు రైతు, బొజ్జతండా, కూసుమంచి

తొలగింపుపై స్పెషల్ డ్రైవ్..

ఆటోస్టార్టర్ల తొలగింపుపై విద్యుత్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. ఈనెల 12వ తేదీ నుంచి విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటుందనే పేరుతో ఈ డ్రైవ్‌ను ముమ్మరం చేశారు. డివిజన్ స్థాయి అధికారులను దీనికోసం ప్రత్యేకంగా కేటాయించారు. ఇప్పటికే పాలేరు, బోనకల్, సత్తుపల్లి, వైరా.. అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, భద్రాచలం నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో ఆటోస్టార్టర్లను తొలగించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 8,932 ఆటో స్టార్టర్లను తొలగించారు. టౌన్ డివిజన్ పరిధిలో 1,981, ఖమ్మం రూరల్ డివిజన్‌లో 2,850, సత్తుపల్లిలో 1,772, వైరా డివిజన్‌లో 2,329 స్టార్టర్లను ఇప్పటికే తొలగించారు. ఖమ్మం జిల్లాలో 1.10 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా ఎన్ని ఆటోమేటిక్ స్టార్టర్లు ఉన్నాయనే సమాచారం విద్యుత్‌శాఖ అధికారుల దగ్గర స్పష్టంగా లేదు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లన్నీ తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు.

విచ్చలవిడి బ్రేక్‌డౌన్‌లతో సతమతం

విద్యుత్ సక్రమంగా ఇచ్చినా బ్రేక్‌డౌన్‌లతో రైతులు సతమతం అవుతున్నారు. గత నెలలో ఖమ్మంలో జరిగిన టీఎస్ఎన్పీడీసీఎల్ ఈఆర్‌సీ సమావేశంలో వారంలో ఒకరోజు అదీ నిర్దేశిత సమయంలో మాత్రమే ఎల్‌సీలు ఇవ్వాలని విద్యుత్ వినియోగదారుల సంఘం సభ్యులు సూచించారు. బ్రేక్‌డౌన్‌ల పేరుతో రోజుకు నాలుగైదు సార్లు కరెంట్ వచ్చిపోతుండటంతో పనులన్నీ వదులుకుని రైతులు చేల వద్ద పడిగాపులు కాయడం కష్టతరంగా ఉంది. ఈ నేపథ్యంలోనే రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను ఆశ్రయిస్తున్నట్టు చెబుతున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా వ్యవసాయానికి 24 గంటలు కాకపోయినా పగలు 12 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనేది రైతుల డిమాండ్‌గా ఉంది.

కెపాసిటర్లు వాడాలంటున్న విద్యుత్‌శాఖ

విద్యుత్‌శాఖ అధికారుల మాట మరోలా ఉంది. ఆటోస్టార్టర్లు ఉపయోగిస్తే మోటార్లన్నీ ఒకేసారి ఆన్‌కావడంతో ఐదు సెకన్లపాటు ఐదు రెట్ల అదనపు విద్యుత్‌ను తీసుకోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతు న్నాయని చెబుతున్నారు. 25 కేవీ (కిలోవాట్స్) సామర్థ్యం కలిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో నాలుగైదు వ్యవసాయ మోటార్లను ఏర్పాటు చేస్తారు. 63 కేవీ అయితే ఐదుకు పైగా మోటార్లు ఉంటాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న మోటార్లలో 99శాతం 5 హెచ్‌పీవే. 12వ తేదీ నుంచి నిరంతరాయంగా సరఫరా ఇస్తున్నాం కాబట్టి రైతులు ఆటోస్టార్టర్లను వదిలి రూ.300 నుంచి రూ.450 వరకు విలువ చేసే కెపాసిటర్లు వాడితే ఇటు మోటార్లు అటు ట్రాన్స్‌ఫార్మర్లు సేఫ్‌గా ఉంటాయని సూచిస్తున్నారు.

రైతులు అర్థం చేసుకుని సహకరించాలి

ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల విద్యుత్ దుబారా అవుతుంది. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. దీనివల్ల రైతులకే నష్టం కాబట్టి అర్థం చేసుకుని సహకరించాలి. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వారే అర్థం చేసుకుని ఆటోస్టార్టర్లను తీసివేసి కెపాసిటర్లు ఉపయోగించాలి.

- సురేందర్, ఎస్ఈ, విద్యుత్‌శాఖ, ఖమ్మం

ట్రిప్ లేకుండా కరెంట్ ఇవ్వాలి

ట్రిప్ లేకుండా కరెంట్ ఇస్తే రైతులకు ఆటోమేటిక్ స్టార్టర్లతో పని ఉండదు. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయదు. ఆటోస్టార్టర్లు వచ్చినప్పటి నుంచే విద్యుదాఘాతంతో రైతులు మృతిచెందడం తగ్గింది. రాత్రిళ్లు ప్రశాంతంగా ఇండ్ల వద్ద నిద్రపోగలుగుతున్నారు. కానీ అధికారుల వాదన సవ్యంగా లేదు.

- బొంతు రాంబాబు, తెలంగాణ రైతుసంఘం, ఖమ్మం జిల్లా కార్యదర్శి